




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

సోమవారం 12.02.2024 | సంపుటి : 10 సంచిక : 213 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు.. ఐఏఎస్ అధికారి

## మెడకు ఉచ్చు

### విచారించే యోచనలో ఏసీబీ

హైదరాబాద్(జనంసాక్షి): హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ అక్రమాస్తుల వ్యవహారంపై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) లోతుగా దర్యాప్తు చేస్తోంది. కస్టడీ విచారణ సమయంలో ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి పేరును శివబాలకృష్ణ చెప్పడంతో..అతణ్నీ విచారించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. న్యాయ సలహాతో నోటీసులు జారీ చేసి విచారించడానికి సిద్ధమవుతోంది.ఐఏఎస్

మిగతా 2లో..



# సాగునీటిబడి

## ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

### హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు



- నీటి పారుదలశాఖలో గత ప్రభుత్వం లోపాలు, అభివృద్ధిపై వివరణ
- కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించే విషయంలో వివాదంపైనా చర్చ
- ఇరిగేషన్ శాఖపై శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో సమావేశం

హైదరాబాద్(జనంసాక్షి): గత ప్రభుత్వం నీటి పారుదల శాఖపై జరిగిన లోపాలు, అభివృద్ధిపై ప్రజాభవన్‌లో ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖపై సమగ్రంగా చర్చిస్తున్నారు. దీనిపై సోమవారం అసెంబ్లీలో శ్వేతపత్రం పెట్టనున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో నీటి పారుదల శాఖలో జరిగిన లోపాలు, చేసిన పనులపై మంత్రి వివరించారు హైదరాబాద్: ప్రజాభవన్‌లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. సోమవారం అసెంబ్లీలో నీటిపారుదలశాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్న తరుణంలో ప్రజాభవన్‌లో ప్రజాప్రతి నిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నీటిపారుదల తీరుతెన్నులపై జరిగే చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం, మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశం చేశారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంపైనా ప్రధానంగా చర్చించారు.

## ఊపందుకోనున్న టి-ఫైబర్

### బడ్జెట్‌లో ఐటీశాఖకు నిధుల కేటాయింపుతో మొదలు కానున్న పనులు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ వ్యాప్తంగా ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలకు వేగవంతమైన ఇంటర్‌నెట్ ఇవ్వాలన్న లక్ష్యంతో తొమ్మిదేళ్ల క్రితం టి-ఫైబర్ అట్టహాసంగా ప్రారంభమైంది.అయితే అది మూలనపడటంతో ఇన్ని సంవత్సరాలుగా దానికి మోక్షం లభించలేదు. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టిని సారించింది.

మిగతా 2లో..

## తెలంగాణలో భారీగా ఎంపీడీవోల బదిలీ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో ఎన్నికల బదిలీలు కొనసాగుతున్నా యి. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 395 మంది ఎంపీడీవోలు బదిలీ అయ్యారు. సొంత జిల్లాలో పని చేస్తున్న వారితోపాటు మూడేళ్లకుపైగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని డిసెంబరులో ఎన్నికల సంఘం (ఈసీ) అన్ని రాష్ట్రాలను ఆదేశించింది.ఈ నేపథ్యంలో ఈసీ మార్గదర్శకాల మేరకు వివిధ శాఖలు బదిలీలు చేపట్టాయి. రెవెన్యూ శాఖలో 132 మంది తహసీల్దార్లను, 32 మంది డిప్యూటీ కలెక్టర్లను శనివారం బదిలీ చేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో ఇతర ప్రభుత్వ శాఖల్లోనూ భారీ బదిలీలు జరగనున్నట్లు తెలుస్తోంది.



తెల్లకార్డుదారులకు మాత్రమే

## ఫ్రీ కరెంట్!

### అమలుకు కాంగ్రెస్ సర్కార్ ముమ్మర కసరత్తు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలులోకి రాగా.. ఇప్పుడు ప్రతి నెలా 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా సరఫరా చేస్తామన్న గ్యారంటీ హామీ అమలుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే ఉచిత కరెంట్‌కు వారు మాత్రమే అర్హులని పేర్కొంది! ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ లిమిట్ రూ. 10 లక్షలకు పెంపు అనే రెండు గ్యారంటీలు అమలులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు ప్రతి నెలా 200 యూనిట్ల గృహావసర కరెంటు ఉచితంగా సరఫరా చేస్తామన్న గ్యారంటీ హామీ అమలుకు కసరత్తు ముమ్మరం చేసింది. అందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించే పనిలో పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ కరెంట్ అమలుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. వారికి మాత్రమే ఉచిత కరెంట్ అంటూ కొన్ని షరతులు పెట్టింది.రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసిన రేవంత్ సర్కార్.. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఫ్రీ కరెంట్ రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ అందేలా చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటగా రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డులున్న వారికి 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని

మిగతా 2లో..



## 20 నుంచి భాజపా బస్సు యాత్రలు

### 14 రోజులు.. 17 నియోజకవర్గాల్లో పర్యటన

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో అన్ని ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 10 25 కి.మీ మేర ఐదు బస్సు యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ నెల 20 నుంచి మార్చి 4 వరకు కొనసాగుతాయన్నారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో 'కుమురం భీం'.. కరీంనగర్, మెదక్, జహీరాబాద్, చేవెళ్లలో 'శాతవాహన'.. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్‌లో 'కాకతీయ'.. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండలో 'కృష్ణమ్మ'.. భువనగిరి, మల్కాజిగిరి, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో 'భాగ్యనగర' పేరిట యాత్రలు చేస్తామన్నారు.పదేళ్లలో ప్రధాని మోదీ సర్కారు

మిగతా 2లో..

## బొంతు కాంగ్రెస్ తీర్థం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ • మల్కాజ్ గిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్న మాజీ మేయర్

హైదరాబాద్(జనంసాక్షి):బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. బీఆర్ఎస్ ను వీడి త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి జీహెచ్ఎంసీ మేయర్ గా పని చేశారు బొంతు రామ్మోహన్.అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుసగా నేతలంతా పార్టీని వీడుతున్న పరిస్థితి ఉంది. ఇప్పటికే హైదరాబాద్ చుట్టుపక్కల చాలా మంది బీఆర్ఎస్ కు సంబంధించిన ఎమ్మెల్యేలు గెలిచిన పరిస్థితి ఉంది. అయితే, గెలిచిన వారంతా అధికార కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న పరిస్థితి

మిగతా 2లో..



## ఇమ్రాన్ 'అభ్యర్థుల'దే పైచేయి

### పాక్‌లో ఎట్టకేలకు ముగిసిన ఓట్ల లెక్కింపు..!



ఇస్లామాబాద్(జనంసాక్షి): పాకిస్థాన్‌లో ఎట్టకేలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాల ను ఎన్నికల సంఘం ప్రకటిం చింది.జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ 'పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ బలపర్చిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్

మిగతా 2లో..

## మళ్లీ అధికారం మాదే

### మధ్యప్రదేశ్‌లో పర్యటనలో ప్రధాని మోదీ

ఝబువా(జనంసాక్షి):వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 370కి పైగా స్థానాలను గెలుచుకొంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు.గత ఎన్నికలతో పోలిస్తే ఒక్కో బూత్‌లో 370 ఓట్లు అదనంగా పోలయ్యేలా చూడాలని, 370 స్థానాలకు పైగా భాజపా గెలిచేలా ఆశీర్వదించాలని కార్యకర్తలను, ఓటర్లను కోరారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లో పర్యటించిన ప్రధాని.. 7,550 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఝబువా జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసమే తాను ఇక్కడికి రాలేదని.. ప్రజా సేవకుడిగా మాత్రమే వచ్చానని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెట్టింపు వేగంతో పని చేస్తోందని కితాబు ఇచ్చారు."లోక్‌సభ ఎన్నికల్లో

మిగతా 2లో..



## రైతుల ఆందోళనకు పిలుపు



### దేశరాజధానిలో హైఅలర్ట్..!

న్యూఢిల్లీ(జనంసాక్షి):తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో హరియాణా, దిల్లీలో పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి.ఈ నెల 13న దాదాపు 200 రైతు సంఘాలు 'దిల్లీ చలో' కార్యక్రమాన్ని చేపట్టనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప రాష్ట్రంలోని ప్రధాన రోడ్లపై ప్రయాణించవద్దని హరియాణా పోలీసులు సూచించారు. అంబాల, సోనిపట్, పంచకుల్‌లో సెక్షన్ 144ను విధించారు. పోలీసు శాఖ సూచనలు అనుసరించి.. ప్రజలు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని కోరారు. 50 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను సిద్ధంగా ఉంచారు.ఇక దేశ రాజధాని దిల్లీ సరిహద్దుల వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. పంజాబ్, హరియాణా నుంచి రైతులు నగరంలోకి ప్రవేశించకుండా ప్రధాన మార్గాల్లో క్రేన్లు, కంటైనర్లను సిద్ధం చేశారు. ఒక వేళ రైతులు నగరంలోకి రావాలని యత్నిస్తే.. వీటిని వాడి సరిహద్దులను మూసివేస్తామని తెలిపారు.కనీస మద్దతు ధర సహా పలు ఇతర సమస్యలను పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా వంటివి కూడా ఈ ఆందోళనలో పాల్గొన నున్నాయి. రైతు నాయకుడు జగ్‌జిత్‌సింగ్ దాలెవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఓ వైపు చర్చలకు ఎి లుస్తూనే.. హరియాణాలో తమని భయభ్రాంతులకు గు రి చేస్తోందని ఆరోపించారు. "సరిహద్దులు మూసే శా రు. 144 వ సెక్షన్ విధించారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. అని మండిపడ్డారు

## మేమంటే భాజపాకు భయం

### అందుకే మాపార్టీని దెబ్బతీయాలని చూస్తోంది

### దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



తర్న్ తరన్(జనంసాక్షి): దేశంలో ఆమ్ఆద్మీ పార్టీ కు మాత్రమే భాజపా భయపడుతోందని.. అందువల్లే తమ పార్టీని అప్రతిష్ట పాల్జేసి అణచివేయాలని ప్రయత్నిస్తోందని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.పంజాబ్ ప్రభుత్వం ఓ ప్రైవేటు కంపెనీ నుంచి థర్మల్ పవర్ ప్లాంట్‌ను కొనుగోలు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆప్ పాలనలో ఉన్న పంజాబ్‌కు కేంద్రం దాదాపు రూ.8వేల కోట్ల నిధుల్ని నిలిపివేసిందని ఆరోపించారు.'ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీ అంటేనే భాజపా భయపడుతోంది. ఆప్ దానికి నిద్రపట్టనివ్వడం లేదు. గత పదేళ్లలో దిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ఆప్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. గుజరాత్, గోవాల్లో ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్నాం. ఎక్కడ

మిగతా 10లో..

## భద్రతామండలిలో స్థానానికి భారత్‌కు మద్ధతిస్తాం

### మరోసారి సానుకూలత వ్యక్తంచేసిన రష్యా

మాస్కో(జనంసాక్షి): ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్లపై రష్యా మరోసారి సానుకూలత వ్యక్తం చేసింది. యూఎన్ఎస్‌సీలో స్థానం పొందేందుకు న్యూదిల్లీకి అన్ని అర్హతలూ ఉన్నాయని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. దశాబ్దాలుగా ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాల గురించి ఆయన మాట్లాడారు."ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం పేద దేశాల (గ్లోబల్ సౌత్) అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రపంచంలోని అత్యధిక వర్గాలకు దానిలో ప్రాతినిధ్యాన్ని పెంచే సామర్థ్యం మా మిత్రదేశానికి ఉందని రష్యా బలంగా నమ్ముతోంది. న్యూదిల్లీకి ప్రస్తుతం శాశ్వత సభ్యత్వం లేదు.

మిగతా 10లో..



## ఈసీ నిర్ణయం ఆశ్చర్యకరం: పవార్



**పుణె(జనంసాక్షి):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును అజిత్ పవార్ వర్గానికే కేటాయిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర మాజీ మంత్రి శరద్ పవార్ స్పందించారు.ఎన్సీపీని స్థాపించిన వారి చేతుల్లోంచి లాక్కొని వేరే వ్యక్తులకు ఈసీ కట్టబెట్టిన తీరు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఆదివారం పుణెలో ఓ కార్యక్రమంలో శరద్ పవార్ మాట్లాడుతూ.. ఏ పార్టీకైనా కార్యక్రమం, భావజాలమే ముఖ్యమన్నారు. గుర్తు కేవలం కొంత కాలం వరకు మాత్రమే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ అంశంపై తాము సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఈసీ వ్యవహారశైలిని ప్రజలు సమర్థించబోరన్న విశ్వాసం తనకు ఉందన్నారు. ఎన్సీపీని స్థాపించి, నిర్మించిన వారి చేతుల్లోంచి లాక్కొని వేరే వాళ్లకు ఇవ్వడం గతంలో ఎన్నడూ జరగలేదని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో ఇటీవల అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించిన ఈసీ.. శరద్ పవార్ వర్గానికి 'నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ– శరద్‌చంద్ర పవార్' పేరును ఖరారు చేసిన విషయం తెలిసిందే.

## రక్షణ బడ్జెట్ పెంచకపోతే..
## నేనే రష్యాను ఉసిగొల్పుతా: ట్రంప్



**న్యూయార్క్(జనంసాక్షి):**నాటో సభ్య దేశాలు నిబంధనల ప్రకారం రక్షణ బడ్జెట్లను పెంచుకోకపోతే తానే వాటిపైకి రష్యాను ఉసిగొల్పుతానని రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ బరిలో ఉన్న ట్రంప్ అన్నారు.ఆయన దక్షిణ కరోలినా ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో జరిగిన నాటో సమావేశం సందర్భంగా తాను సభ్య దేశాధినేతలకు ఈ విషయాన్ని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు."గతంలో జరిగిన నాటో సమావేశంలో పెద్ద దేశాధినేత అప్పట్లో మాట్లాడుతూ.. కూటమి నిబంధనల మేరకు మేం రక్షణపై ఖర్చు చేయలేదనుకోండి.. మా పై రష్యా దాడి చేస్తే అమెరికా కాపాడదా? అని ప్రశ్నించారు. అమెరికా వారిని రక్షించదని నేను నిర్మొహమాటంగా చెప్పాను. మాస్కో ఏం కావాలనుకుంటే అది చేయాలని ప్రోత్సహిస్తా" అని వెల్లడించినట్లు ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు.ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం ప్రతినిధి ఆండ్రూ బెట్స్ స్పందిస్తూ.. "హంతక పాలకులను మా మిత్రదేశాలపై ఉసిగొల్పుతాననడం భయంకరమైన విషయం. ఇలాంటివి అమెరికా, ప్రపంచ శాంతి భద్రతలను ప్రమాదంలో పడేస్తాయి' అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికాలోని రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించాయి.2014లో క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత నాటో సభ్య దేశాలు అప్రమత్తమయ్యాయి. కోల్డ్‌వార్ తర్వాత భారీగా తగ్గించిన రక్షణ ఖర్చును మళ్లీ పెంచాలని నిర్ణయించాయి. 2024 నాటికి ఆయా దేశాల జీడీపీలో ఇది కనీసం 2శాతం ఉండేలా చూసుకోవాలనుకున్నాయి. ప్రస్తుతం నాటోలో ఉన్న 31 దేశాల్లో కేవలం ఏడు మాత్రమే ఈ నిబంధనను పూర్తి చేశాయి. మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించడంతో కొన్ని నాటో దేశాల మీద ఆర్థిక ఒత్తిడి పెరిగిపోయింది.

## మళ్లీ అధికారం మాదే

ప్రజల మూడ్ ఎలా ఉండబోతోందో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ద్వారా మీరు ఇప్పటికే చెప్పేశారు. అందుకే ఈసారి విపక్షాలకు చెందిన పెద్ద నేతలు కూడా మళ్లీ మోదీ ప్రభుత్వమే వస్తుందని.. ఎన్డీయేకు 400 సీట్లు దాటుతాయని అంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్.. 2024లో తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. ఆ పార్టీకి ఎన్నికల సమయం వస్తేనే గ్రామాలు, పేదలు, రైతులు గుర్తుకొస్తారు. సికిల్‌సెల్ అనీమియాకు వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు చేపట్టింది ఆదివాసీ ప్రజల ఆరోగ్యం కోసమే. కాంగ్రెస్ నినాదం దోచుకోవడం, విభజించడమే. గుజరాత్‌లో గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు లేకపోవడంతో విద్యాభ్యాసం కోసం పిల్లలు కిలో మీటర్ల మేర నడవడం చూశాను. నేను సీఎం అయ్యాక ఆయా ప్రాంతాల్లో స్కూళ్లను తెరిపించాను. ఇప్పుడు గిరిజన పిల్లల కోసం దేశ వ్యాప్తంగా ఏకలవ్య పాఠశాలలు ప్రారంభిస్తున్నాం. కాంగ్రెస్ ఇన్నేళ్లలో కేవలం 100 ఏకలవ్య స్కూళ్లను పెడితే.. భాజపా ప్రభుత్వం వచ్చిన గత పదేళ్లలో భారీ సంఖ్యలో స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నాం" అని మోదీ తెలిపారు.

## 20 నుంచి భాజపా బస్సు యాత్రలు

సాధించిన విజయాలు, ప్రతిపక్షాల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. తెలంగాణలో 17 సీట్లు కచ్చితంగా గెలుస్తామని.. హైదరాబాద్‌లో ఎంఐఎంను మట్టికరిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల, నియోజకవర్గాల వారీగా రోడ్‌షోలు ఉంటాయని చెప్పారు. అన్ని యాత్రలు భాగ్యనగరంలో కలిసే విధంగా ప్రణాళిక చేశామని తెలిపారు. యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను నేతలతో కలిసి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు.తెలంగాణలో కాంగ్రెస్, భాజపాకు మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు సుస్థిరత, అస్థిరతకు మధ్య జరగనున్నాయన్నారు. జాతీయ స్థాయిలో ఇప్పటివరకూ ఒక్క ఎంపీ సీటూ ప్రకటించలేదని.. ఎన్నికల కమిటీ ఇంకా సమావేశం కాలేదన్నారు. మేడిగడ్డ సందర్శనపై స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే తాము బ్యారేజీని సందర్శించామని తెలిపారు. ఇప్పుడు మళ్లీ వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కృష్ణా జలాలపై ఏపీ, తెలంగాణ కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మేడారానికి పోటెత్తిన భక్తులు

**తాడ్వాయి(జనంసాక్షి):**ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క–సారలమ్మ వనదేవతలను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.నిన్న సాయంత్రం నుంచే భారీగా చేరుకున్న భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలాచరించి తలనీలాలు సమర్పించారు. అమ్మవారికి ఎత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జంపన్నవాగు నుంచి సమ్మక్క–సారలమ్మ గద్దెల వరకు రహదారి భక్తులతో కిటకిటలాడింది.



## ఊపందుకోనున్న టి-ఫైబర్




33 జిల్లాల్లోని 589 మండలాలు, 12,751 గ్రామ పంచాయతీలు, 10,128 రెవెన్యూ గ్రామాల పరిధిలో 83.58 లక్షల మందికి ఇంటర్‌నెట్ అందనుంది. తొమ్మిదేళ్లు కావస్తున్నా సగం కూడా పూర్తికాని ఈ ప్రాజెక్టుకు నిధుల్లేక పనులు నిలిచిపోయాయి. సామాన్యులకూ ఐటీ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాజా బడ్జెట్ లో దీనికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీని ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో వినియోగించనున్నారు. అందుకు ఐటీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బడ్జెట్ లో ఐటీ శాఖకు ప్రభుత్వం రూ.774 కోట్లు కేటాయించింది. గతేడాది బడ్జెట్ లో కేవలం రూ. 362 కోట్లు కేటాయించారు.ఈ ప్రాజెక్ట్ ప్రారంభించే సమయంలో మొత్తం రూ.4వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ పథకానికి భారత్ నెట్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయనుంది. తెలంగాణ మాజీ ఐటీ మంత్రి కేటీ రామారావు 2017లో రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద దీన్ని ప్రారంభిం చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎక్కువ మంది ప్రజలకు టెలిమెడిసిన్, విద్య అవకాశాలను అందిస్తారు. ఆరోగ్యం, విద్యను మెరుగుపరుస్తారు. టీఫైబర్ ద్వారా గృహాలకు 4–100 ఎంబీపీఎస్, సంస్థలకు ఆన్– డిమాండ్ 20–100 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ సరఫరా అవుతుంది.

## తెల్లకార్డుదారులకు మాత్రమే ఫ్రీ కరెంట్!

అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రస్తుతం తెల్లరేషన్ కార్డులు ఉన్నవారికి మాత్రమే ఈ స్కీమ్?ను వర్తింపజేస్తామని పేర్కొన్నారు. అర్హులైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. అప్పుడు వాళ్లు కూడా గృహ జ్యోతి పథకానికి అప్లై చేసుకోవచ్చని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ ఈ స్కీమ్ అందుతుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందొద్దని సూచించారు.అదే విధంగా ఉచిత విద్యుత్తు పొందాలనుకునే వారికి ఎలాంటి బకాయిలు ఉండకూడదు. ఒక కుటుంబంలో ఒక్క కనెక్షన్‌కు మాత్రమే ఈ పథకం అమలవుతుంది. అలాగే 2022–23 ఆర్థిక సంవత్సరంలో వినియోగం ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తారు. మీరు 2022–23లో 2,376 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ ఉపయోగించి ఉండరాదనే కొన్ని కండీషన్స్ అయితే ప్రచారంలో ఉన్నాయి.ఇదిలా ఉంటే.. అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కొన్ని నిధులనూ కేటాయించడం జరిగింది. మొత్తం బడ్జెట్ 2,75,891 కోట్లు కాగా.. అందులో ఆరు గ్యారంటీల అమలుకు పెద్ద పీట వేస్తూ రూ. 53,196 కోట్ల నిధులు కేటాయించింది. దీంట్లో ప్రత్యేకంగా గృహజ్యోతి పథకం అమలు కోసం 2,418 కోట్లు కేటాయించడం జరిగింది.

## మైనారిటీలకు అధిక నిధుల కేటాయింపుపై హర్షం

**సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :**బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించినందుకు ఇందిరా చౌక్ వద్ద నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరుకుంటుందని విద్య, వైద్యంతో పాటు గ్రామీణ పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారని మైనారిటీల సంక్షేమానికి గతంలో కంటే అధిక నిధులు కేటాయించారని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని బడ్జెట్ కేటాయింపులను బట్టి తెలుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, ఎండి చాంద్, అబ్దుల్ రెహమాన్, లయక్, ఖమ్రొద్దిన్, దన్నసింగ్, షబానా మహమ్మద్, జీడి రమేష్, సిరాజొద్దిన్, బషీర్, బొబ్బిలి విక్టర్, ఫజల్, ఫిరోజ్, ముక్క భాస్కర్, నదీమ్, మెరాజ్, సోహెల్, కుర్ర పోచయ్య, నెల్లి నరేష్, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, రజితా రెడ్డి, తిరుమల, అస్తపురం రమేష్, మాసుం ఖాన్, జమేల్ తదితరులు పాల్గొన్నారు.




## అమెరికాలో హెలికాప్టర్ ప్రమాదం
### బ్యాంక్ సీఈవో సహా ఆరుగురి మృతి..!

**జనంసాక్షి:**అమెరికాలోని కాలిఫోర్నియా–నెవడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంక్ సీఈవో సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 'యాక్సెస్ బ్యాంక్' సీఈవో హెర్బర్ట్ విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్ బ్రెనార్డినో కౌంటీ వద్ద శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. దాదాపు 3,000 అడుగుల ఎత్తు నుంచి అది కుప్పకూలడంతో.. అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ–15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వారు ప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేశారు. ప్రమాదంపై ఎఫ్ఏఏ దర్యాప్తు చేపట్టింది.మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్‌జీఎక్స్ గ్రూపు మాజీ ఛైర్మన్ అబింబోలా, ఇద్దరు పైలట్లు కూడా ఉన్నారు. 'ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇది పెద్దషాక్' అని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హెర్బర్ట్ విగ్వే గతంలో గ్యారెంటీ ట్రస్ట్ బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. నైజీరియా 'యాక్సెస్ బ్యాంక్' ఆఫ్రికాలోని పలు దేశాల్లో సేవలు అందిస్తోంది.ఇటీవలే అమెరికాలోని శాన్ డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్ కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటు చేసుకుంది.



## ఇమ్రాన్ 'అభ్యర్థుల'దే పైచేయి

**పాక్‌లో ఎట్టకేలకు ముగిసిన ఓట్ల లెక్కింపు..!**

షరీఫ్‌కు చెందిన 'పీఎంఎల్–ఎన్' పార్టీ 75 సీట్లు దక్కించుకుంది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన 'పీపీపీ'కి 54 సీట్లు లభించగా, 'ఎంక్యూఎం–పీ' పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలుచుకున్నాయి.ఇక్కడి జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 సీట్లు ఉన్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగతా 70 స్థానాలను మైనారిటీలకు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే గురువారం ఎన్నికలు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఓట్ల లెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. అవకతవకల ఫిర్యాదుల నేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని 'ఎన్ఏ–88' సీటు ఫలితాలను నిలిపేసింది. పంజాబ్, సింధ్, ఖైబర్–పఖ్తుంక్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలూ వెల్లడయ్యాయి. బలూచిస్థాన్‌లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు పెండింగ్‌లో ఉన్నాయి.ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే.. 265 స్థానాల్లో పార్టీ 133 సీట్లు గెలవాలి. ఈ క్రమంలోనే 'పీపీపీ'తో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు 'పీఎంఎల్–ఎన్' ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందుకు కలిసి రావాలని 'పీటీఐ' మినహా మిగిలిన పక్షాలకు పీఎంఎల్–ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్‌కు అప్పగించారు. నవాజ్‌కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్ మునీర్ కూడా రంగంలోకి దిగారు. దేశంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు..

అధికారి ఆదేశాల మేరకు అనుమతులు జారీ చేసి రూ.కోట్లను శివబాలకృష్ణ గడించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. పలు స్థిరాస్తి సంస్థలకు అనుమతులు మంజూరు చేసినందుకు లభించిన సొమ్ములో ఆయన వాటాను తానే స్వయంగా తీసుకెళ్లి అప్పగించినట్లు నేరాంగీకార వాంగ్మూలంలో బహిర్గతం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే వారి మధ్య వాట్సప్ సంభాషణలు జరిగాయని, అక్రమార్జనను ఆస్తులుగా మార్చుకునేందుకు బినామీలతోనూ సంభాషించినట్లు చెబుతున్నారు.భూములు కొని రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో బినామీలు అక్కడే ఉన్నట్లు నిరూపించాల్సిన అవసరం ఏసీబీ ముందుంది. అలాగే ఐఏఎస్ అధికారికి వాటాల సొమ్మును శివబాలకృష్ణ స్వయంగా ముట్టజెప్పిన సమయంలోనూ ఇద్దరూ ఒకే చోట ఉన్నట్లు తేల్చాల్సి ఉంది. సెల్‌ఫోన్ల డేటాను వడపోసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు కేసును ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రభుత్వ అనుమతులను అధికారులు తీసుకోనున్నారు. స్వాధీనం చేసుకున్న చరవాణులు, ల్యాప్‌టాప్‌లను విశ్లేషిస్తున్న అధికారులు.. 161 నోటీసులు ఇచ్చి వివరాలు సేకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది

## తెలంగాణ అధికార చిహ్నంలో మార్పులు సరికాదు

**భారాస మాజీ ఎంపీ వినోద్‌కుమార్**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అధికార చిహ్నంలో మార్పులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై భారాస మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాకతీయ రాజులు.. ఓరుగల్లు కేంద్రంగా తెలుగు రాష్ట్రాల్ని అద్భుతంగా పాలించారన్నారు. హైదరాబాద్ అంటే చార్మినార్ అని చెప్పారు. కాకతీయ తోరణం, చార్మినార్‌కు మించిన ప్రత్యామ్నాయం వేరే ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. అలాంటి చిహ్నాన్ని మారుస్తాననడం సరికాదన్నారు.రేవంత్‌ను ఆంధ్రా వ్యక్తులు ప్రభావితం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా అందరి మాటలు వింటూనే.. విస్తృతమైన ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. గొలుసు కట్టు చెరువులు కాకతీయుల దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసి, సామాన్యుల అభివృద్ధి కోసం పనిచేసిన రాజుల చరిత్రను తెలంగాణ ప్రజలకు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. కేబినెట్ సమావేశంలో అధికార చిహ్నం మార్పు గురించి ప్రస్తావన వచ్చినప్పుడు.. వరంగల్‌కు చెందిన మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో పాటు మిగతా మంత్రులందరూ నిరాకరించాలని విన్నవించారు.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

**హమాస్ అగ్రనేత కుమారుడి మృతి?**



**గాజా(జనంసాక్షి):** ఇజ్రాయెల్ తాజా వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హాజెం హనియే (22) మృతి చెందినట్లు సమాచారం. శనివారం జరిగిన వైమానిక దాడుల్లో అతడు చనిపోయాడని స్థానిక మీడియాతో పాటు ఇజ్రాయెల్ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి.ప్రస్తుతం అతడు కాలేజీ విద్యనభ్యసిస్తున్నట్లు సమాచారం. దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు తీవ్రం చేసిన తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.రఫాలో శనివారం ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో కనీసం 44 మంది పాలస్తీనావాసులు చనిపోయారు. ఈ నగరంలో 14 లక్షల మంది జీవిస్తున్నారని అంచనా. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని నెతన్యాహు ఆదేశించిన కాసేపటికే దాడులు ప్రారంభమ య్యాయి. త్వరలో భూతల దాడులకూ సన్నద్ధమవుతు న్నారని సమాచారం. గాజాలో దాడులు ప్రారంభమైన తర్వాత లక్షలాది మంది రఫాకు నిరాశ్రయులుగా వెళ్లి తలదాచుకుంటున్నారు. తాజాగా అక్కడ కూడా దాడులు ప్రారంభం కావటంతో సామాన్య పౌరులు కలవరపా టుకు గురవుతున్నారు. రఫాపై దాడులను పలు దేశాలు తప్పుబట్టాయి. పౌరుల విషయంలో ఒక నిర్ణయానికి రాకుండా రఫాను ఆక్రమించు కోవాలనుకోవడం సరికాదని అమెరికా వాదిస్తోంది. గాజా జనాభాలో సగం మంది అక్కడే తలదాచుకుంటున్నారని మంత్రి డేవిడ్ కామెరూన్ అన్నారు. సామాన్య పౌరులు మరణించే ప్రమాదం ఉందని నెదర్లాండ్స్ ఆందోళన వ్యక్తం చేసింది.

## బొంతు కాంగ్రెస్ తీర్థం

ఉంది. ఇప్పటికే హైదరాబాద్ నగర శివారుకి చెందిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ లో చేరిన పరిస్థితి ఉంది.రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన జెడ్పీ ఛైర్ పర్సన్ గా ఉన్న ఆయన భార్య సునీతా మహేందర్ రెడ్డి కూడా ఇప్పటికే సీఎం రేవంత్ ను కలిశారు. చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కు సంబంధించి హామీ లభించడం వల్ల వారంతా కాంగ్రెస్ లో చేరుతున్నారు అనే ఊహాగానాలు వినిపడుతున్నాయి. మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరబోతు న్నారు. తనతో పాటు కొందరు ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ లోకి తీసుకెళ్లేందుకు మహేందర్ రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.రంగారెడ్డి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలు ఎక్కువమంది ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. వారంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నా రు. గ్రేటర్ లో బలమైన నేతలు కాంగ్రెస్ పార్టీకి క్యూ కడుతున్న పరిస్థితి ఉంది. తాజాగా హైదరాబాద్ మేయర్ గా పని చేసిన బొంతు రామ్మోహన్.. సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలవడం రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఆయన కూడా బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన భార్యకూడా కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన తర్వాత జీహె చ్ఎంసీ తొలి మేయర్ గా పని చేసిన వ్యక్తిగా బొంతు రామ్మోహన్ గుర్తింపు పొందారు. అదే విధంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ గా పనిచేసిన బాబా ఫసియుద్దీన్ ఇప్పటికే కాంగ్రెస్ లో చేరారు.బొంతు రామ్మోహన్ మల్కాజ్ గిరి ఎంపీ టికెట్ ను ఆశిస్తున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ఆయన ఉప్పల్ బీఆర్ఎస్ టికెట్ ను ఆశించి భంగపడ్డారు. తాజాగా కారు దిగి హస్తం గూటికి చేరాలని చూస్తున్నారు. బొంతు రామ్మోహన్ మల్కాజ్ గిరి లోక్ సభ టికెట్ ఆశిస్తున్నా.. కాంగ్రెస్ ఇప్పటివరకు ఎలాంటి హామీ ఇవ్వలేదని తెలుస్తోంది.

## యాదాద్రి కొండపైకి ఆటోలు..

**రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి**

**యాదగిరిగుట్ట(జనంసాక్షి):**దాదాపు రెండేళ్ల తర్వాత యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండపైకి ఆటోలను అనుమతించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు.కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి జిల్లా కలెక్టర్, డీసీపీ, ఆలయ ఈవోను ఆటో ఎక్కించుకొని ఎమ్మెల్యే స్వయంగా నడిపారు. గత పాలకులు రెండేళ్లుగా ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేశారని బీర్ల మండిపడ్డారు. ఇప్పుడేమో వారి గురించి దొంగ ఏడుపు ఏడుస్తున్నారని విమర్శించారు. యాదాద్రి అభివృద్ధిలో భారీ అవినీతి జరిగిందని, ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపించాలని కోరుతామన్నారు. రెండేళ్ల తర్వాత కొండపైకి ఆటోలను అనుమతించడంతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు.

# నేతల వద్ద మొగలి వాసన

- గెలిచిన వారితోనే మజిలీ
- చెక్ పడేదెన్నడు .. ?
- సామాన్యుడికి ఓ న్యాయం.. కాంట్రాక్టర్‌కు మరో న్యాయమా?
- అవకాశాల కోసం వచ్చే వారికి పెద్దపీట ఏలా?
- గత అనుభవాలు నెమరేసుకోరా?



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :** 'మొగలి' పువ్వు మధురమైన వాసనను వెదజల్లుతుంది. ఆ వాసనకు పాములు వస్తాయి. ఆ చెట్టును ఇండ్లకు దూరంగా పెంచాలి. మొగలి పువ్వు ప్రస్తావన పురాణాల్లోనూ ఉంది. ఎంత సుగంధం వాసన వ్యాప్తి చేసిన మొగలి పువ్వును పూజల్లో వాడరు. విష్ణుమూర్తికీ బ్రహ్మదేవుడికీ పెట్టిన పరీక్షలో– మొగలిపువ్వు బ్రహ్మదేవుడి తరపున అబద్ధపు సాక్ష్యం చెప్పడంతో, ఆగ్రహించిన శివుడు పూజకు పనికిరావని శపించాడట. ఆ పువ్వు క్షమించమని వేడుకోవడంతో శివరాత్రిరోజున మాత్రం పూజించవచ్చని సెలవిచ్చాడట.

తెలంగాణ ప్రభుత్వంలో కొందరు బిఆర్ఎస్ నాయకులతో అంటకాగిన కాంట్రాక్టర్లు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ కార్యక్రమాలు చక్క పెట్టుకోవడం కోసం పావులు కదుపుతున్నారు. గెలిచిన ప్రతి చోట తమ పనులు ఆపుకోకుండా తిష్టవేసి కూర్చుంటున్నారు. తమ బిల్లులు ఆపకుండా వాటి కోసం అనేక కుయుక్తులు పన్నుతున్నారు. మాజీ మంత్రి రాం రెడ్డి వెంకట్ రెడ్డి అకాల మరణంతో పార్థీవ దేహానికి దండం పెట్టి అంత్యక్రియలు పూర్తి కాకముందే నాడు బిఆర్ఎస్ లో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు వద్దకు ఆ కాంట్రాక్టర్ చేరుకున్నాడు. 2018 ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు ఓటమి పాలైన మరుక్షణమే గెలిచి మంత్రి అయిన పువ్వాడ అజయ్ కుమార్ వద్దకు చేరుకున్నాడు. అతని ద్వారా అనేక కాంట్రాక్ట్ పనులు చేసాడు. ట్యాంక్ బండ్ లో నాసిరకం పనులు చేసి ప్రారంభమైన రెండవ రోజునే బండ్ కుంగడంతో అది రాష్ట్ర వ్యాప్త చర్చగా మారింది. ప్రతి పక్షాలు నాటి ప్రభుత్వం పై దుమ్మెత్తి పోసాయి. మాజీ మంత్రి పువ్వాడ పై అక్కడి నుంచే విపక్షాలు దాడి చేయడం మొదలు పెట్టాయి. సదరు కాంట్రాక్టరు నాటి నుంచి ఇతర నాయకులకు అందుబాటులో లేకుండా పోయాడు. కొందరు ఫోన్ కాల్ చేసినా ఎత్తి సమాధానం ఇచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి. నాసిరకం పనులు చేసాడని సదరు కాంట్రాక్టర్ పై ఆరోపణలున్నాయి. ఎక్కడ అధికారం ఉంటే ఆ నేతలను ప్రసన్నం చేసుకుంటూ గుట్టు చప్పుడు కాకుండా తన పనులు తాను కానిచ్చేయడంలో నిపుణుడనే పేరుంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు అనుకూలంగా కొన్ని ఆత్మీయ సమ్మేళనాలకు పరోక్షంగా సహకరించాడని సమాచారం. మరి కొన్నింటిలో ప్రత్యక్షంగానే జోక్యం చేసుకుని ఆత్మీయ సమావేశాలు నిర్వహించాడు. ఆ కార్యక్రమాలకు వచ్చే వారికి బిఆర్ఎస్ గెలుపు ఆవశ్యకతను విడమర్చి చెప్పడాని సమాచారం. కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారం చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిని స్వయానా ముఖ్యమంత్రి దరి చేరనివ్వడం లేదు. ఎన్నికల్లో ఎవరికి పని చేసిన వారు అక్కడే ఉండాలని చెప్పడంతో కాంగ్రెస్ నాయకుల్లో , కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చింది. పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారంతా అదొక గౌరవంగా భావించారు. బిఆర్ఎస్ కు , కాంగ్రెస్ కు ఉన్న తేడాను గ్రహించారు. ఇప్పుడు కొత్తగా ఒక మంత్రి వద్ద మొగలి వాసన వస్తున్నట్లు సమాచారం. మంత్రి ఛాంబర్ లో కదలకుండా అక్కడే కూర్చోని పైరవీలు , కాంట్రక్ట్ పనులు , రావాల్సిన బిల్లుల విషయంలో జోకుడు మంత్రం జపిస్తున్నాడని సమాచారం. అమాత్యుడిని పర్సనల్ గా కలిసి విషయం చెబుదామంటే ఛాంబర్ లో నుంచి లేవకుండా తానే సర్వమైనట్లు బాహ్య జనానికి సందేశం ఇస్తున్నాడు. దాంతో బిఆర్ఎస్ కు సానుభూతి పరులుగా ఉన్న వారిని కాంగ్రెస్ పార్టీ వైపు రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్న తరుణంలో మొగలి వాసన రావడంతో జనాల్లో కాంగ్రెస్ శ్రేణుల్లో అసహనం వ్యక్తం అవుతుంది. సాధారణ కార్యకర్తలు , నాయకులను మాత్రమే అడ్డుకుంటారా ..? కాంట్రాక్టర్లకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తారా అంటూ జనం గుస గుస లాడుకుంటున్నారు. పదవులను , అధికారాన్ని చూసి బారులు తీరే కాంట్రాక్టర్లను, ఇసుక , మట్టి మాఫియాలను దూరం పెడితేనే కాంగ్రెస్ పార్టీకి ఎదురు ఉండదు. కష్ట కాలంలో పని చేసే కార్యకర్తల్లో మరింత జోష్ నింపిన వారవుతారు. పాత చింతకాయ పచ్చడిలాగా మారితే గత ప్రభుత్వానికి , నాయకులకు పట్టిన దుస్థితి పట్టడం ఖాయమని గత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. గత ప్రభుత్వం కాకుంటే .. ప్రస్తుత ప్రభుత్వం.. ప్రస్తుత ప్రభుత్వం కాకుంటే .. భవిష్యత్తులో రాబోవు ప్రభుత్వం నాకేంటి సిగ్గు అనే అవకాశవాదులకు చెక్ పడేది ఎన్నడు అంటూ జనం ప్రశ్నిస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో సీపీఐ(ఎం) పోటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో రెండు స్థానాలలో పోటీ చేయాలని, స్థానిక జిల్లా కమిటీలతో చర్చించిన అనంతరం త్వరలో సీట్లను ఖరారు చేయాలని నిర్ణయించినట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర సెక్రటేరియట్, రాష్ట్రకమిటీ సమావేశాలు 9,10 తేదీలలో హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో జరిగాయి. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, విజయరాఘవన్ హాజరయ్యారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం రాజకీయ పరిస్థితి, లోక్‌సభ ఎన్నికలు, తదితర అంశాలను సమావేశం చర్చించింది. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిభ్రవరి 16న జరిగే దేశవ్యాపిత సమ్మె, గ్రామీణబంద్‌కు మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇండ్లు, ఇండ్ల స్థలాల పోరాటం కొనసాగుతున్నదని తమ్మినేని తెలిపారు. ఈ పోరాటానికి పూర్తి మద్దతునిస్తూ, గుడిసెవాసులకు అండగా వుండాలని సమావేశం నిర్ణయించింది. ఈ పోరాటంలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేనిపేదలకు వెంటనే కేటాయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కనీస వేతనాల సమస్య మీద కేంద్రీకరించాలని నిర్ణయించిందని తెలిపారు.

## కార్మికరత్న రియాజ్ అహ్మద్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



గోదావరిఖని కి చెందిన సింగరేణి కార్మిక నేత, హెచ్ఎమ్మెస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ను బహుజన సాహిత్య అకాడమీ తిరుపతి లో జరిగిన సభల్లో కార్మిక రత్న ఇంటర్ నేషనల్ అవార్డు తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఆదివారం ఈ కార్యక్రమం తిరుపతి లో జరిగింది. బొగ్గు గని కార్మికుల వేతన కమిటీ సభ్యునిగా కూడ రియాజ్ ఉన్నారు. మూడున్నర దశాబ్దాలుగా సింగరేణి కార్మికుల లో వారికి సేవలు అందిస్తున్నారు. రియాజ్ కు కార్మిక రత్న అవార్డు ఇవ్వడం పట్ల కార్మికులు, కార్మిక నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## అటవీ శాఖ, ఎల్కపల్లి గ్రామస్తుల మధ్య ఉద్రిక్తత



**పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :** మండలంలోని ఎల్కపల్లి శివారులో ఆదివారం అటవీ శాఖ, గ్రామస్తుల మధ్య ఉద్రిక్తత నేలకొంది ఫారెస్ట్ అధికారులు భవన నిర్మాణపనులు కొనసాగిస్తుండగా ఎల్కపల్లి గ్రామస్తులు ఈ స్థలములో స్మశాన స్థలానికి ఉపయోగిస్తున్నామని ఈ ప్రదేశం రెవిన్యూ స్థలమని అడ్డుకున్నారు. ఫారెస్ట్ ఇంచార్జి రేంజ్ అధికారి సుధాకర్ ను వివరణ కోరగా ఫారెస్ట్ భూమి అని తెలిపారు.రెవిన్యూ అధికారులు మాత్రం ఏమి పట్టనట్లుగా వ్యవరిస్తున్నారు. అంతేకాకుండా యువకులు క్రీడా ప్రాంగణానికి స్థలం కేటాయించాలని వేడుకుంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేది ఎవరని ప్రజలు అనుకుంటున్నారు.ఈ వివాదంలో పోలిసులు జోక్యం చేసుకొని సర్వే ద్వారా సమస్య ను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- పిపిటీ ప్రజెంటేషన్, మీడియా గ్యాలరీ, కాపర్ డ్యాం పరిశీలన..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన దృష్ట్యా చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుందని, వీరి పర్యటన సజావుగా జరిగేలా సంబంధించిన అధికారులు పూర్తి ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని ఆదేశించారు. అనంతరం ఎల్అండ్ టీ గెస్ట్ హౌస్ లో శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ డి.జి తో చర్చించిన కలెక్టర్ సీఎం పర్యటన నేపథ్యంలో తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లు గురించి తెలుసుకున్నారు. అనంతరం సభా ప్రాంగణంలో పిపిటి ప్రజెంటేషన్, మీడియా గ్యాలరీ, మేడిగడ్డ కాపర్ డ్యాం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎల్ అండ్ టి సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యారేజీలో అక్రమాలు ఎత్తిచూపేందుకేనా?

- నేడు మేడిగడ్డకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల బృందం
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు, ప్రజాప్రతినిధులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలో పిల్లర్లు కుంగిన ఘటన కొత్త మలుపులు తిరుగుతుంది. ఇప్పటికే ప్రజా ప్రతినిధుల పరిశీలనలు, అధికారుల విచారణలు చేపట్టగా, తాజాగా ఈ నెల 13న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల బృందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించేందుకు వస్తుండడం ఒక సంచలనాత్మకమనే చెప్పాలి. అయితే బ్యారేజీలో నెలకొన్న అక్రమాలను ఎత్తిచూపేందుకే ఈ పర్యటన సాగుతుందా అనేది స్పష్టమవుతుంది. ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రంలోని సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు మేడిగడ్డకు రానుండడం పట్ల ఈ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. సీఎంతో పాటు, మంత్రులు, ఎమ్మెల్యేల బృందం ఒకేసారి రానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతలపథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి మొదట్లో ఎంత స్పీడ్ తో పేరు వచ్చిందో, ఇప్పుడు అదే స్పీడ్ తో డ్యామేజీ అవుతుంది. బ్యారేజీపై విజిలెన్స్ నివేదిక ఇచ్చినప్పటినుండి ఇద్దరు నీటిపారుదల శాఖ ఈఎన్సీలపై ఇటీవలె వేటుపడింది. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ అందరూ మేడిగడ్డను చూసేందుకు రాష్ట్ర శాసనసభ్యులందరినీ ప్రభుత్వ ఖర్చుతో మంగళవారం తీసుకు వెళుతుందని ప్రకటించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం అందించాలని తెలిపారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ 'గురి'..

కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ ప్రభుత్వం 'గురి' పెట్టింది. మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడంతో పాటు నిర్మాణ లోపాలు, అనేక రకాల సమస్యలను విజిలెన్స్ నివేదిక బయటపెట్టింది. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి అంచనా వ్యయం కంటే, అంచనా పెంచి వేలకోట్ల రూపాయలు ఖర్చుచేసినా, నేడు ఫలితం లేకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శలు సంధిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నాటినుండే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలదాడికి దిగడం విధితమే. కాగా అప్పట్లో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి జాతీయ రాజకీయాల్లోకి ఈ అంశాన్ని లేవనెత్తారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాడు రేవంత్ రెడ్డి మేడిగడ్డ సందర్శనకు రాగా, నేడు ముఖ్యమంత్రి హెూదాలో మరోసారి మేడిగడ్డకు వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 29న కాళేశ్వరం ప్రాజెక్టులపై మేడిగడ్డలో పవర్ ప్రజెంటేషన్ చేసి నిర్మాణ డొల్లతనాన్ని ప్రజలలోకి తీసుకెళ్లారు. ఆ తర్వాత పలు చర్యలు చేపట్టి బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే ప్రచారాన్ని ప్రజలలోకి విజయవంతంగా తీసుకెళ్తున్నారు. నాడు అసెంబ్లీ ఎన్నికలతో పాటు నేడు పార్లమెంటు ఎన్నికలలో ఈ అంశం కాంగ్రెస్ కు కలిసొచ్చే అంశంగా మారింది.

### మేడిగడ్డలో ముమ్మరంగా ఏర్పాట్లు..

మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు సీఎం రేవంత్ రెడ్డితో సహా రాష్ట్రంలోని శాసనసభ్యుల బృందం 13న వస్తుండడంతో ఈ ప్రాంత అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇది సంచలనాత్మక పర్యటనగా మారనున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఆదివారం షురూ చేశారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో పాటు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఎల్ అండ్ టి అధికారులు, జిల్లా అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులు సరిపడవు

- పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదలకు కృషి చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్య రంగానికి కేటాయించిన నిధులు విద్యార్థి లోకాన్ని సంతృప్తి పరచలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ తెలిపారు. ఇంకా విద్యాశాఖ కి నిధులు పెంచి ఆ నిధులు పూర్తిగా విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగించాలని నిన్న బడ్జెట్‌లో కేవలం 7% నిధులతో 21వేల కోట్లు మాత్రమే విద్యాశాఖ కేటాయించారని, ఒక్క ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలే 5500 కోట్లు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. వాటిని విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదే విధంగా యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలకు 500 కోట్లు కేటాయించారని, ఒక్క శాతవాహన యూనివర్సిటీకే 100కోట్ల నిధులు కావాలని గురుకుల భవనాలకు సొంత భవనాలతో పాటు సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీల పెంపుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలని విద్యార్థుల సంక్షేమానికి ప్రస్తుత నిధులు సరిపోవని ఇంకా నిధులు పెంచాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం





**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని పర్వతాపూర్ లో ఆర్యవైశ్య సంఘం– పర్వతా పూర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ – ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవానికి భంగం కలగవద్దని హెూమ గుండం లో దూకి అంతర్ధనమై వైశ్యుల కుల దేవత గా వాసవి కన్యకాపరమేశ్వరి గా దర్శనం ఇచ్చింది.. ప్రాణ త్యాగం చేసిన సరే ఆత్మగౌరవం నిలబెట్టాలని వైశ్యుల అందరికీ తెలియచేసింది అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ మానేపల్లి లక్ష్మీనారాయణ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి చిరంజీవులు, కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహ ఆవిష్కరణ

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కొణిజేటి రోశయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని నివాళులు అర్పించారు. హైదరాబాదులోని ముషీరాబాద్ లో వాసవి ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత నేత డాక్టర్.శ్రీ కొణిజేటి రోశయ్య గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ టీజీ వెంకటేష్ గారు, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఐవీఎఫ్ చైర్మన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ గంజి రాజమౌళి గుప్తతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్,ఐవిఎఫ్ జనరల్ సెక్రెటరీ, పబ్బ చంద్రశేఖర్ ట్రెసరర్ కోడిపాక నారాయణ, మరియు వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పుల్లూరి మధు, మరియు గట్టు మహేష్ మరియు కాచం కృష్ణమూర్తి మరియు రమేష్ గెల్లి అడిషనల్ జనరల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్, ట్రస్ట్ ట్రెజరర్ గెల్లి ప్రభాకర్, జాయింట్ ట్రెజరర్ ముత్యాల సత్తయ్య మరియు ట్రస్ట్ సభ్యులు ఆర్య వైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఛలో నల్గొండ' సభను విజయవంతం చేద్దాం



- లండన్ లో పోస్టర్ ఆవిష్కరించిన ఎన్నారై బీఆర్ఎస్ యూకే దూసరి అశోక్ గౌడ్

**లండన్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** కృష్ణా నదీ ప్రాజెక్టులు, నదీ జలాల హక్కుల పరిరక్షణకై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13న నిర్వహించనున్న 'ఛలో నల్లగొండ' భారీ బహిరంగ సభ కు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చెయ్యాలని పిలుపునిస్తూ లండన్ లోని ఎన్నారై బీ. ఆర్. యస్ యూకే కేంద్ర కార్యాలయంలో 'ఛలో నల్లగొండ' భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు అశోక్ గౌడ్ దూసరి , నవీన్ రెడ్డి , సిక్కా చంద్రశేఖర్ గౌడ్, సురేష్ బుడగం, రవి రేతినేని సతీష్ రెడ్డి గొట్టెముక్కల మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ రథసారథి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వనరులు సురక్షితంగా ఉన్నాయని, కానీ రెండు నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ పరిస్థితి నాటి సమైక్య పాలనను గుర్తు తెస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికైనా మన తెలంగాణ రాష్ట్రానికి కెసిఆరే శ్రీరామ రక్ష అని వారి నాయకత్వాన్ని కోల్పోవడం ప్రజల దురదృష్టమని తెలిపారు. తెలంగాణ హక్కులను కాలరాస్తే బీఆర్ఎస్ పార్టీ అడుగడుగునా పోరాటాం చేస్తూ ప్రజలకు అండగా నిలబడుతుందని తెలిపారు. ఫిబ్రవరి 13న నల్గొండలో జరగబోయే సభకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి తెలంగాణ వనరులు కాపాడుకుందామని పిలు నిచ్చారు. గెలుపు ఓటములకు సంబంధం లేకుండా మేమంతా కెసిఆర్ వెంటే ఉండే ఉద్యమ సైనికులమని అన్ని వేళలా వారి వెంటే ఉంటామని, వారు చేపట్టిన ప్రతీ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొంటామని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
12 ఫిబ్రవరి 2024

# ‘సమాచార హక్కు ఏది నీ దిక్కు’

సమాచార హక్కు చట్టం ప్రజల చేతి లో వజ్రాయుధం లాంటిది. పాలన లో పారదర్శకత పెంచి,అవినీతి ని నిర్మూలనకు బీజం వేసి,జవాబుదారీ తనం పెంచే ఈ చట్టం అమలు లోకి వచ్చిసుమారు ఇరవయి సంవత్సరాలు అవుతూ వున్న అధికారులకు, ప్రజలకు అవగాహన లేదు .భారత ప్రభుత్వం అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలనే తాపత్రయం తో అప్పటి యు.పి.యే ప్రభుత్వం గొప్ప చట్టమయిన సమాచార హక్కు చట్టం ని అమలులోకి వచ్చింది.ఈ చట్టం ప్రకారం ప్రతీ ప్రభుత్వ కార్యాలయ%శీ% లో సమాచార హక్కు చట్టం ప్రజా సమాచార అధికారి,సహాయ ప్రజా సమాచార అధికారి అందుబాటులో వుంటారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో తప్పక సమాచార బోర్డ్ లు వుండాలి.ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజుల లోపు సమాచారం ఇవ్వాలిసి వున్నా ఏదో ఒక వంక తో ధరఖాస్తుదారులకు తిప్పి పంపడం,లేదా సమాచారం లేదని చెప్పడం,సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుం వసూలు చేయడం జరుగుతుంది.కొన్ని కార్యాలయలలో రెండు,మూడు నెలలు కూడా గడిచిన సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినవస్తూ వున్నాయి.మొదటి అప్పీలు కి వెళ్లినా స్పందన లేదు.చివరకు రాష్ట్ర సమాచార కమిషన్ కి రెండవ అప్పీల్ చేసినా ఆ కమిషన్ నుండి పిలుపు రావడానికి సుమారు నాలుగు నుండి ఆరు నెలల సమయం పడుతూ ఉంది.ఇప్పటికి లక్ష లాది రెండవ అప్పీల్లు పెండింగులో వున్నాయని తెలుస్తూ వుంది. గత ప్రభుత్వం లో రాష్ట్ర సమాచార కమీషన్ ఒక్క జిల్లాలో కూడా పర్యటించిన దాఖలాలు లేవు.జిల్లా పాలన అధికారులు తమ జిల్లా అధికారుల ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాల లో కూడా సమాచార హక్కు చట్టం అమలు తీరు మీద చర్చించిన ఆనవాళ్లు కూడా లేవు.అధికారులకు ఈ చట్టం గూర్చి పూర్తి అవగాహన లేదు.కొన్ని జిల్లాలలో సమాచార హక్కు చట్టం కార్యకర్త లమీద దాడులు చే యడము,భయ భ్రాం తుల కు గురిచేయడం జరుగుతూ వుంది.దేశ వ్యాప్తంగా సహ చట్టం ఉద్యమకారుల మీద దాడులు జరుగుతూ వున్నాయి.అనేక మందిని పొట్టన పెట్టు కున్న ఉదంతాలూ వున్నాయి.సమాచారం కోసం ధరకాస్తూ చేస్తే అధికారులు సమాచారం ఇవ్వకుండా ధరఖాస్తుదారులు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ వున్నారని అసత్య ఆరోపణలు చేసి కేసులు పెట్టిన సందర్భాలు గలవు.రాష్ట్ర కమీషన్ లో తక్షణమే ప్రధాన సమాచార కమిషనర్ మరియు కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల ముందు సహ చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి..మహా రాష్ట్ర,కర్ణాటక తో పాటు అన్ని రాష్ట్రాలలో ఈ చట్టం పకట్బంధీగా అమలు అవుతూంది.ఇకనయిన కొత్త ప్రభుత్వం,రాష్ట్ర కమీషన్ పోస్టులను భర్తీ చేసి మన రాష్ట్రం లో సమాచార హక్కు చట్టం ని పారదర్శకంగా అమలు చెయ్యాలి అని మా మనవి. అధికారులకు, ప్రజలకు చట్టం మీద శిక్షణ ఇవ్వాలి. సమాచార హక్కు చట్టం ఉద్యమకారులను కమిషనర్లు గా నియామకం చెయ్యాలి.



**- కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9848445134.**

# పదవులు పర్మినెంట్ కాదు!



రాజకీయాల్లో ప్రజల దయ వల్ల లభించే, అధికారం,పదవులు పర్మనెంట్ కాదు!ప్రజలు, వారి ప్రేమ అనేది పదవులు ఉన్నా, లేకున్నా మంచి నాయకులకు పర్మనెంట్ గా ఉంటాయి. తెలంగాణ లో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ( పిడికెడు మంది తప్ప ) సీఎం సహా అందరూ అధికారం పర్మనెంట్ అనుకున్నారు. అదే ఇక్కడ వచ్చిన సమస్య, ఇప్పుడు విపక్షం లో ఉండాల్సి వచ్చేసరికి అహంకారం అడ్డు వస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, సీఎం గా రేవంత్ రెడ్డి ఉండడం ను వారు జీర్ణించుకోలేని పరిస్థితి ఉంది. తెలంగాణ ఉద్యమంలో కనీస కంట్రిబ్యూషన్ లేని వారు ఎమ్మెల్యే లు, ఎంపీలు, మంత్రులు అయిన పరిస్థితిని చూసాము. అభివృద్ధి, సంక్షేమం సంగతి పక్కన బెట్టి జనం బిఆర్ఎస్ ను అధికారం దక్కకుండా ఓడించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న కొందరు ప్రజా ప్రతినిధుల వ్యవహారం,గత ప్రభుత్వం లోని వ్యవహారం లానే కనిపిస్తున్నది.తోటి మనుషుల పట్ల గత బిఆర్ఎస్ నేతల మాదిరే గౌరవం లేకుండా వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు అప్పుడే మూట గట్టుకుంటున్నారు. కొందరు పొలిటికల్ లోఫర్, బ్రోకర్ లను వెంటేసుకుని తిరుగుతున్నారు. బాతా ఖాని కొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారం లో ఉన్నపుడు వెంట ఉండి, అధికారం లేని నాడు చాలా సులువుగా అధికారం ఉన్నోడి వెంట వెళ్లి, పక్కన సీటు సంపాదించుకుంటున్నారని నిజంగా నేతల గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు తాము ఎలా గెలిచాము, అని కూడ తెలిసి, తెలియనట్లు నటిస్తూ, పార్టీ, పార్టీ క్యాడర్, పార్టీ పట్ల ప్రజల నమ్మకం తో గెలిచిన విషయాన్ని మర్చి పోయి, గెలుపు తమ వ్యక్తి గతం గా పేర్కొంటుండడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తున్నది. నిజానికి బిఆర్ఎస్ ప్రతినిధుల అహం,వారి ప్రవర్తన కు విసిగి వేసారిపోయిన ఓటర్లు కాంగ్రెస్ ( ఏదో కొద్ది మంది ని మినహాయిస్తే ) అభ్యర్థులకు ఓట్లు వేశారు. గెలిపించారు తప్ప, ఇదేమి వారి వ్యక్తిగతమైన విజయం కాదు! వారిని తాము గెలిపించామని,తమ వ్యూహం వల్లే గెలిచారని భావిస్తూ నేతల చుట్టూ వారిని చీటికి మాటికీ తమకు పదవులు ఇప్పించాలని, సీఎం కు లేఖలు రాయాలని, చెబుతున్న వారిని చూస్తే జాలి కలుగుతున్నది. ఇదంతా ఒక కోణం అయితే, గతం లో మాదిరి నేతల బిల్డపులు భరించే పరిస్థితి ప్రస్తుతం తెలంగాణ లోని నేల మీద ఏమాత్రం లేదు! జర జనంకు గౌరవం ఇవ్వండి! రాజకీయ దళారులను దూరం పెట్టి, ప్రజలతో మమేకం కండి! మరోసారి చెబుతున్నాను, నెత్తిమీద ఎక్కించుకున్నదే తన ఆత్మభిమానం కు గాయం అయినపుడు నేలకేసి కొడుతాడు!ఇది తెలంగాణ ఏర్పడిన పది ఏండ్ల లోనే తేలిన విషయం! జర సంబల్కె ఛలో! హడావిడిగా జనాన్ని కలువడం, ఆగం ఆగం గా వచ్చుడు, వెళ్ళిపోవుడు వద్దు! సామాన్య జనం కు కొంత సమయం కేటాయించండి! సీఎం మొదలు, మంత్రులు, ఎమ్మెల్యే లు అందరికీ ప్రత్యేక విజ్ఞప్తి!పదవులు ప్రజల బిక్ష!( ఎవరికి వర్తిస్తే వారికి )దానిని రిటర్న్ గిఫ్ట్ గా ఓటు వేసిన వాళ్లకు గౌరవం ఇవ్వండి! కొంత సమయం,ఇవ్వండి! అభివృద్ధి, సంక్షేమం కన్నా ముఖ్యమైన మానవ సంబంధం విలువలను కాపాడండి!ఇవే పర్మనెంట్ గా ఉంటాయి! పదవులు పర్మనెంట్ కావు!రాజకీయాలు, సమీకరణలు, పొత్తులు, జిత్తులు, చేరికలు, రాజీనామాలు, విమర్శలు, ప్రతివిమర్శలు, షరా మాములే కదా!ఇవ్వన్నీటికి అతీతమైన పలు విషయాలు ఇక్కడ ఈ రోజు నా వ్యాసం లో పేర్కొనడం జరిగింది!

**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223



# సాహిత్య విమర్శకు కొత్త బాట తదేక

విదేశీ ప్రభావంతో వచన వాఙ్మయం లో వెలసిన మరో సాహిత్య ప్రక్రియ వ్యాసం. ఫ్రెంచి భాషలో 16వ శతాబ్దంలో ఉన్న రచయిత మాంటెన్ మహాశయుడు తన వచన రచనకు పెట్టిన(ఎస్సే) పేరును ఆంగ్ల రచయిత ఫ్రాన్సిస్ బేకన్ స్వీకరించి ఆంగ్ల సాహిత్యంలో ఈ ప్రక్రియ ను ప్రవేశపెట్టాడు. ఇది 18వ శతాబ్దం ఉత్తరార్థంలో తక్కిన ఆధునిక ప్రక్రియలన్నింటిలో కన్నా ముందుగా తెలుగులో రూపుదిద్దుకుంది.

తెలుగులో వ్యాసరచనకు వ్యాప్తి కలిగించినవి పత్రికలే. 1865 లో ప్రారంభమైన “తత్వబోధని” పత్రికలో మొదటిగా తెలుగు వ్యాసం ప్రచురించబడింది. వ్యాసాలు అనగానే పానుగంటి లక్ష్మీనరసింహారావు” సాక్షి వ్యాసాలు” గుర్తుకొస్తాయి ఈ వ్యాసాలు సారస్వత లోకాన్ని చైతన్యవంతం చేశాయి.





వ్యాసాలతో నిత్యం సహవాసం చేసే డాక్టర్. మహమ్మద్ హసేన గారు “తదేక ‘ వ్యాసాల పేరుతో అక్షర సేనను నడిపించాడు. అక్షర శిబిరాన్ని నిర్వహించాడు. వారి వ్యాసాలు సామాజిక చైతన్యంతో నిండిన జననాట్యాలు గాలితనాన్ని గ్లామరైజ్ చేస్తున్న ఈ వ్యవస్థలో వ్యాసాలను తన శ్వాస కోశాలు గా మల్చుకున్న వారు మహమ్మద్ హసేన గారు. వారి పదాలను పలికిస్తే చైతన్య పాదాలతో అవి కదం తొక్కుతాయి. వారి అక్షరాలను తాకితే ఏదో తెలియని తీపి ఆర్ద్రత తో తొణికిసలాడుతాయి. వారి వాక్యాలు చదువుతుంటే

నిజాలకు నిలువెత్తు సాక్ష్యాలుగా నిలబడతాయి. వారి వ్యాసాలు వాయునాదాలు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి అక్షరం సత్యశోధన నుంచి పుట్టుకొచ్చిన చైతన్యపు రథాలు. కవిత్వంలో గాని, కథలో గాని రచయితలకు రచనలలో పరిధి విస్తారంగా ఉండదు. కానీ వ్యాసాలకు అది కాస్త ఎక్కువే. పాటిబండ్ల. రజిని గారి కథా కవిత్వాన్ని చూస్తే అర్థమవుతుంది.

“బంగారు పుట్టలోని చీమ
ఎవరిని ముందుగా కుట్టిందో గుర్తుండదు.
ఏడో చేప ఎందుకు ఎండ లేదో
తార్కికంగా యోచించే ఓపిక అస్సలు ఉండదు
లో వోల్టేజ్ ఫ్యాన్ గాలి
వాయుగుండం అవుతుందని
ఏ వాతావరణ కేంద్రం హెచ్చరించదు. “

అని మాత్రమే చెప్పగలం. కవిత్వంలో అంత విస్తారంగా చెప్పలేం. కానీ మహ్మద్ హసేన గారు నిజాలను, ఇజాలను పుస్తకంలో నిక్షిప్తం చేసిన తీరు చూస్తుంటే వ్యాసాలు అత్యంత వివరణాత్మకంగా, శక్తివంతంగా ఉంటాయి. “నాయనయాదిలో” అనే వ్యాసంలో వీరి శైలి విశిష్టతను చూస్తే వారి భావరసస్ఫూర్తిని బహిర్గత పరుస్తుంది. కవితలు,సామెతలు, లోకోక్తులు కుమ్మరించినట్టు కనిపిస్తుంది నాన్న అంటే గుండెలో నిండి ఉండే “ఆర్ద్రత” అని అక్షర రూపం ఇచ్చిన తీరు చూస్తే తెలుస్తుంది. అతి దీర్ఘంగా ఉండదు, అమృతపాయంగా ఉంటుంది. సమగ్రంగా ఉండి సహజస్ఫూర్తిని కలిగిస్తుంది. ప్రత్యేక శీర్షికలతో పదునుగా ఉంటుంది. విషయోద్దేశం నిక్కచ్చికి నిలయంగా ఉంటుంది.

ప్రపంచమంటే నాలుగు గోడలు కాదని విశాల ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది శ్రీలంక రచయిత్రి ఆయా హెచ్ వన్ని యారచ్చి నాన్నను ఉద్దేశించి ఇలా చెబుతుంది “ఒక తండ్రి కన్నీళ్లు భయాలు బయటకు కనిపించవు ప్రేమను బయటకు ప్రకటించడు కానీ అతను ఇచ్చే రక్షణ, మనోధైర్యమే మన జీవితాన్ని తీర్చిదిద్దుతాయి”. అమెరికాలో మమ్మీ ట్రెస్ కంటే డాడీ ట్రెస్ ఎక్కువ పెరుగుతుందని పరిశోధనలు శోధించిన విషయమే. నేడు నాన్నలు ఎంత సున్నిత మనస్కులు గా మారారంటే గర్భసంచి ఉంటే మేమే పిల్లలను కనే వాళ్ళం అనేంతగా.డాక్టర్ మహమ్మద్ హసేన గారు నాన్నను ఉద్దేశించి రాసిన వ్యాసం కఠిన హృదయాలను సైతం కన్నీరు పెట్టిస్తుంది. నాకు మాత్రం వర్షపు చుక్క కంటే మా నాన్న కన్నీటి చుక్కలకే విలువ ఎక్కువ. మిరప చేనులో నవ్వుతున్న ప్రతి పువ్వు మా నాన్న నిత్యం మా కోసం పరితపించే పొద్దు తిరుగుడు పువ్వు మా నాన్న. మా కడుపు నిండాలంటే ఆయన కండరం కరగాలి. మేము నిలబడాలంటే ఆయన వెన్నుముక అరగాలి. అలారం కూతకు సైరన్ మోతకు నలిగిపోయే చెమట చుక్క మా నాన్న. ఇప్పుడొక ఒక కొత్త పలక దొరికితే బాగుండు అనే వ్యాసంలో హసేన గారు ఏనుగు నరసింహారెడ్డి గారి “కొత్త పలక” అనే కవితా సంపుటి సమీక్షించారు.

ఇందులో 52 కవితలు గలవు. అందులో బాల్యపు చెరుకు రసం లాంటి తీపి గుర్తులు నెమరు వేసుకుంటాడు ఈ వ్యాసం లో భాష నిర్దిష్టంగా సులభంగా ఉండి మెదడుకు అందించే తీరును చూస్తే నేర్పరితనంతో నిండి ఉంటుంది. పుటలు తిరిగేస్తే బాల్యపు పలకరింపులతో పసందుగా ఉంటుంది. సమగ్రంగా ఉండి చక్కిలి గిలిగింతలు పెడుతుంది. విలక్షణ శైలి తో విహరిస్తుంది. యతి ప్రాసలతో ప్రాణం పోసినట్టుగా ఉంటుంది.

“చూచి రాతలు, ఎత్తి రాతలు
ఎన్ని నేర్పింది పలక!
రాసి రాసి
బండి “ఱ” మీద నుండి దూకితే గాని
కరడాల కాపి కి అర్హత వచ్చేది
ఇప్పుడు ఒక పలక దొరికితే బాగుండు
చెరిపిరాయాల్సిన జీవిత పాఠాలు
చాలా గుర్తొస్తున్నాయి.”

అనే కవితను ఉటంకిస్తూ హసేన గారు వ్యాసం కు అశ్వ వేగానందిస్తాడు . డాక్టర్ సి.నారాయణరెడ్డి గారు అన్నట్టు పసితనమే ఋషితనం అంటాడు. “కాకి పలక పలగాలి నా పలక ఆరాలి” అనే బాల్యపు జ్ఞాపకాల జాడలను గురించి హసేన గారు హాయిని గొలిపే ఎన్నో ముచ్చట్లు మన ముందు ఉంచుతారు. కార్పొరేట్ చదువుల గురించి బాల్యంని బంది చేసిన అనారోగ్య పోటీ గురించి సూటిగా ప్రశ్నిస్తాడు. ఇసుకతో ఆడుకోవాల్సిన బాల్యం ఇటుక గోడల మధ్య బంది అయింది చేతిలో చెయ్యి వేసి కలపాల్సిన బాల్యం ఇప్పుడు ఫిజికల్ డిస్టెన్స్ పిలుపు అణచివేసింది. తరం మారింది గూగుల్ ఓ గురువయ్యింది. బాల్యానికి ఓ దారి చూపండి ప్రతిరోజు పండుగలా పండు వెన్నెల్ని పంచండి. బాల్యం అంటే సమాధి కాదు బంగారు భవిష్యత్తుకు పునాది అని వివరణాత్మకంగా వ్రాశారు ఆ వ్యాసంలో.

గుంటూరు శేషేంద్ర శర్మ రచనలు విశ్లేషణ అనే వ్యాసంలో మహమ్మద్ హసేన గారు సృజించిన తీరు వారి సృజనాత్మకతను తెలియజేస్తుంది. పెద్ద వాక్యాలను సంస్కృత సమాసాలను ప్రయోగించకుండానే పాఠకులకు విసుగు కలిగించకుండ జాగ్రత్త పడతారు. వీరి విలక్షణ శైలి తో కనువిందు చేస్తారు. ఉపమానాలతో ఉర్రూతలు ఊగిస్తాడు. మనకు తెలియని ఎన్నో విషయాలు చెప్పి విస్మయపరుస్తాడు. 2004 సంవత్సరంలో గుంటూరు శేషేంద్ర శర్మ గారి “నా దేశం నా ప్రజలు” అనే కావ్యము నోబెల్ సాహిత్య బహుమతికి నామినేట్ కావటం గురించి చెప్పి ఆశ్చర్యపరుస్తారు. సమాచారాన్ని, జ్ఞానంగా రూపుదిద్దుటంలో వారి అభివ్యక్తి తీరు చూస్తే హసేన గారు అసామాన్య వ్యక్తిలా కనపడతారు.

“ఓ నా ప్రజలారా!
రండి మీకో కొత్త పద్యం ఇస్తా
ఈ పద్యం మీకో కొత్త ప్రాణం ఇస్తుంది.”

అంటూ శేషేంద్ర శర్మ గారి కవిత్వాన్ని కోట్ చేస్తారు.

“నేనంతా కలిపితే
పిడికెడు మట్టే కావచ్చు
కానీ కలమెత్తితే
ఒక దేశం జెండాకున్న పొగరు ఉంటుంది నాకు “

అని గుంటూరు శేషేంద్ర శర్మ గారి అక్షర ఆణిముత్యాలు సందర్భోచితంగా అందిస్తారు.

“నేను చెమట బిందువుని
కండల కొండల్లో ఉదయించే లోక బంధువుని
గుండెలతో నాకు దోస్తీ
నేనుండేది బాధల బస్తీ “

లాంటి కవితా వచనములు తీసుకొని వ్యక్తి ఎటువైపు నిలబడాలి, పేదల పక్షం ఎందుకు వహించాలి అని సమయానుకూలంగా చెప్పేతీరు హసేన గారి విశ్లేషణ శక్తిని విశదపరుస్తుంది. “గుంటూరు శేషేంద్ర శర్మ రచనలు విశ్లేషణ” అనే వ్యాసంలో ముగింపు ఎలా ఇవ్వాలో హసేన గారు అలాగే ఇచ్చి అందర్నీ ఆశ్చర్యపరుస్తారు. శ్రీశ్రీ, శేషేంద్ర ను ఉద్దేశించి “ శేషన్ శేషన్ నీ పోయెమ్స్ చూసెన్ నీది మంచి పద్యమా లేక ఫ్రెంచ్ మధ్యమా” అనే విషయం తో ఇచ్చే ముగింపు ముచ్చట గొలుపుతుంది.

తదేక పుస్తకానికి ముఖచిత్రాన్ని అతి రూపంగా రూపుదిద్దింది కూరెళ్ళ. శ్రీనివాస్ గారు. డీ.టి.పి. అక్షరాలను కూర్చుంది జి.యస్ ప్రవీణ్ గారు ముందు మాటతో ముత్యాలు పరిచినది ఆచార్య దార్ల.వెంకటేశ్వరరావు గారు. మహమ్మద్ హసేనా గారి వ్యాసాల పుస్తకం ప్రతి ఒక్కరి మస్తిష్క మదిలో ఉండవలసిన పుస్తకం. అదేవిధంగా నవల తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారు ఓ మంచి సమాచారంతో కూడిన పుస్తకాన్ని ముద్రించి సాహిత్య పరిశోధకులకు, కవులకు, రచయితలకు అందుబాటులోకి తేవడం మంచి పరిణామం.

**(ఈ నెల 13న బుక్ పెయిర్ లో ఈ పుస్తకం ప్రముఖుల ద్వారా ఆవిష్కరింపబడుతున్న సందర్భంగా)**

**సాదే సురేష్**
**9441692519**

# తెలంగాణ బతుకు చిత్రం ఆవిష్కరణ ‘లొట్టపీసు పూలు’





తెలంగాణ నేలలోని ప్రతి అణువణువులోనూ ఓ స్ఫూర్తి, పోరాట పటిమ, మేధస్సు మిళితమై అసంఖ్యాక శక్తి యుక్తులు దాగి ఉన్నాయి. ఇవన్నీ ఒకవైపు అయితే సాహిత్యానిది ఒక ప్రత్యేక స్థానం. నేటి సాహిత్య ప్రపంచంలో ఎందరో కవులు, రచయితలు తమ రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని కథలు చదువుతున్నప్పుడు పాఠకుడు తనకు తెలియకుండానే కథలోని పాత్రలో లీనమై గొప్ప అనుభూతిని పొందుతాడు. కొన్ని కథలు చదువుతున్నపుడు రచయిత మన పక్కనే కూర్చుని కథ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. పాఠకులకు చదవాలని అనురక్తి కలిగించే కథలు ఉత్తమమైనవి. అలాంటి ఆసక్తికరమైన కథల్లో “శీలం భద్రయ్య” రాసిన “లొట్టపీసు పూలు” ప్రత్యేకంగా ప్రస్తావించదగ్గది.

ఆయన వెలువరించిన కథ కథను పరిశీలించగా అందులో ఒక్కో కథను నడిపించిన తీరు వర్ణనాతీతం అనిపిస్తుంది. ఒక్కో కథ చదువుతున్నప్పుడు శీలం భద్రయ్య స్వయంగా కథ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. పాఠకులను మంత్రముగ్ధులను చేసే ఛలోక్తులు కథలలో రాయడమంటే అది శీలం భద్రయ్యకే సాధ్యం అనే భావం ఏర్పడుతుంది.

ఈ కథల్లో తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను పాఠకుల హృదయాలను హత్తుకునే విధంగా వివరించారు. అట్టడుగు వర్గాలు, సామాన్యుల భాషను, కథా వస్తువులుగా ఎంచుకుని తెలంగాణ భాష ఖ్యాతిని విస్తృతం చేసే కృషి చేసారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలు, ప్రజల తిరుగుబాట్లు ఈ కథల్లో స్పష్టంగా కనిపిస్తాయి. తెలంగాణ అస్తిత్వాన్ని, సహజత్వాన్ని ఈ కథల్లో చిత్రించిన తీరు అభినందనీయం. కొన్ని కథలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలాన్ని మన కళ్ళ ముందు ఆవిష్కరిస్తాయి. ఆనాటి ప్రజల జీవన స్థితిగతులను రచయిత హృద్యంగా వివరించారు.

ఈ పుస్తకంలోని పదిహేను కథలు అచ్చమైన తెలంగాణ భాష మాండలికంలో సామాన్య పాఠకులకు కథలపై ఆసక్తి కలిగించే విధంగా వ్రాయబడ్డాయి.

“ఇసపురుగు” కథను పరిశీలిస్తే ఆనాటి అణగారిన వర్గాల జీవన విధానాన్ని విశ్లేషిస్తూ, దొంగతనం నేరం మీద జైలు కి వెళ్లిన భర్తను విడిపించడానికి అప్పు కొరకు నారాయణ పటేల్ దొర దగ్గరికి వెళ్తే దొర అనే అహంకారంతో నిమ్నజాతి మహిళపై అకృత్యానికి పాల్పడిన సందర్భంలో నర్సమ్మ పెద్దయ్య చెప్పిన సలహాను పాటించి చాకచక్యంగా తప్పించుకున్న తీరును అద్భుతంగా విశ్లేషించిన తీరును గమనించవచ్చు. ఎందరో ఆడబిడ్డలను బలిమి చేసి, వాళ్ళ చావుకి కారణమైన దొర మరణంతో గ్రామ ప్రజలు సంతోషించిన తీరు పాఠకులకు కథల పట్ల ప్రత్యేక ఆకర్షణగా అనిపిస్తుంది.

“కేంపు చెరువు” కథను పరిశీలిస్తే తెలంగాణ పల్లెల్లో పంట చేతికొచ్చిన తరువాత కోతపెట్టుకొవడమనేది ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయంగా విశ్లేషిస్తూ, ఆడవాళ్ళు వడ్లు దంచే సమయంలో పాడుకునే పాట ఇప్పటి తరం వారికి తెలియజేయడం మరియు ఆ పాటను కథ రూపంలోకి తీసుకు రావడం శీలం భద్రయ్య పడిన తపన చెప్పకనే చెబుతుంది. మరో ప్రత్యేకత ఏమిటంటే.. రజాకార్ల కాలం నాటి భయంకర సంఘటనలు కళ్లముందు చూసినట్టుగా కథను రాయడం,అంతేకాకుండా రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల భూములు జలాశయం (రిజర్వాయర్) నిర్మాణానికి తక్కువకు విక్రయించేందుకు గ్రామ ప్రజల నుంచి సంతకాలు తీసుకుని ఊరు వదిలి వెళ్లాలని దొర హుకుం జారీ చేయడం, ఆ తర్వాత ఊరి జనం చేసేదేమీలేక ఊరు విడిచి వెళ్తున్న విషయం తెలుసుకున్న శివుడు కోపోద్రిక్తుడై ఊరి జనానికి అసలు విషయం చెప్పి ఆయుధాలతో దొర పై యుద్ధానికి తెరలేపి దొర గడి పై దండయాత్ర చేసి దొరనే ఊరినుండి వెళ్లగొట్టిన తీరును ఎంతో ఓర్పుతో కథకు జీవం పోశారు శీలం భద్రయ్య. మూసీనది చరిత్రను ఈతరం వారికి తెలియజేసే క్రమంలో తన కథలను ప్రత్యేకమైన శైలితో, చమత్కారమైన సూక్తులతో కొత్త రూపును ఇచ్చారు రచయిత.

“బంచెర్రాయి” కథలో రజాకార్లు కాసోళ్లగూడెం సమీపాన బంచెర్రాయి దగ్గర ఎలాంటి అకృత్యాలకు, దారుణాలకు పాల్పడ్డారో విపులంగా వివరించారు. రాజారెడ్డి బిడ్డ పెళ్లి సంబరాలలో రజాకార్లు గ్రామం మీద దాడి చేసి ఉద్యమకారులను, వారి కుటుంబ సభ్యులను, బంచెర్రాయి దగ్గర కొత్తగా పెళ్ళైన రాజారెడ్డి బిడ్డ లచ్చువమ్మను రాజిరెడ్డి కళ్ళ ఎదుటే రజాకారులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి అమాయకుల ప్రాణాలు తీసి బంచెర్రాయి వల్లకాడుగా మార్చిన తీరును పాఠకుల హృదయాలు కలుక్కుమనేలా శీలం భద్రయ్య ఎంతో చక్కగా రాశారు. అర్ధరాత్రి కాసోళ్లగూడెంపై రజాకార్లు దాడి చేస్తున్నారని రాజిరెడ్డికి సమాచారం అందించడంతో రాజిరెడ్డి కండ్లు నిప్పులు కక్కినై. దుఃఖం కట్టలు తెంచుకుని ఊరి ప్రజలకు ధైర్యంతో పాటు కాక పుట్టించి జనం తిరుగుబాటుతో రాజిరెడ్డి కన్న బిడ్డను చంపిన చోటే రజాకార్లను చంపి పాతిపెట్టిన ఘటనను అద్భుతంగా వివరించారు. రజాకార్లపై పోరాటం చేసి, వారిని తరిమికొట్టిన కాసోళ్లగూడెం పేరుని పాఠకులకు గుర్తుండేలా చేశారు. బంచెర్రాయి కథలో భద్రయ్య రాసిన కొన్ని చమత్కారమైన మాటలు ఈ కథకు కొత్త రూపాన్నిచ్చాయి. “పావురంగా సాదుకున్న బిడ్డ లచ్చువమ్మ అసువులు బాసినై. రాజిరెడ్డి నవ్వులూ బాసినై” అని రాశారు. పాఠకుడు ఈ కథ చదువుతున్నంత సేపు ఆ సంఘటన తమ కళ్లముందు జరుగుతున్నట్లు భావించేలా రాయడం రచయిత పరిణతికి అద్దం పడుతుంది.

“కర్తవ్యం” కథలో, అప్పటి రోజుల్లో ఆదివారం రోజు పిల్లలు ఆటలాడుకునే తీరుని వివరిస్తూ, రాముడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలిసి ఎంకమ్మ ఎక్కెక్కి ఏడుస్తూ ఎట్లైనా తల్లిదండ్రులు లేని పిల్లగాడిని బతికించుకోవాలని నాయనమ్మ పడ్డ కష్టాన్ని పొందుపరిచిన విధం పాఠకుల గుండెలు బరువెక్కించక మానదు. అంతేకాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు హాస్పిటల్ ఖర్చులకు రాఘవయ్య సార్ చేసిన సహాయం తో బతికి, పై చదువులు చదివి, పెద్ద ఆఫీసర్ అవ్వడం, ఆ తరువాత రాముడు రాఘవయ్య సార్ ను కలవడానికి వచ్చినప్పుడు ఆ రోజే సార్ చనిపోవడం సార్ చేసిన త్యాగాలను తలుచుకుంటూ, సార్ రాసిన డైరీ తిరగేస్తుంటే రాముడికి ఆయన నడిచిన త్యాగపు గుర్తుల అడుగుజాడలు గోచరమవుతాయి. రాఘవయ్య కర్తవ్యాన్ని రాముడే కాదు మనమందరం సెల్యూట్ చేయాల్సిందే అనే విధంగా ఈ కథలో గురుశిష్యుల అనుబంధాన్ని చాలా బాగా విశ్లేషించారు.

“లొట్టపీసు పూలు” కథలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే “బతుకమ్మ పండుగ” ను తెలంగాణ ఆడపడుచులు పల్లెలలో సంబరంగా జరుపుకునే విధానాన్ని, వారి బంధాలు, అనుబంధాలను ప్రతిబింబించేలా చాలా బాగా విశ్లేషించారు. ఈ కథలో ఊరి పెద్దమనిషి ఎల్లయ్య పంతులు తడుకలు అల్లే శివుడు భార్య అడివమ్మ ఇద్దరిమధ్య పంచాయితిని పరిష్కరించి పండుగ పూట ఊరి చెరువులో శవమై తేలిండు. ఎల్లయ్య పంతులిని శివుడు చంపాడని ఊరి ప్రజలు ఎలా అనుమానించారో శీలం భద్రయ్య చాలా చమత్కారంగా వ్రాసారు “నరంలేని నాలుక ఎటైనా మల్తది” అని ఆసక్తికరమైన చమత్కారాలు ఉన్నాయి. బతుకమ్మ పేర్చడానికి పనికి రాని లొట్టపీసు పూలు ఎల్లయ్య పంతుల్ని ఎవ్వరు చంపినారో పట్టించాయి. అన్యం పుణ్యం ఎరుగని శివుడిని కాపాడినాయి. బతుకుదెరువు కోసం లొట్టపీసు చెట్లతో తడికలు అల్లుకునే శివుడు లొట్టపీసు చెట్లే గండం నుంచి గట్టెక్కిచ్చాయని దండంపెట్టుకుండు.

“వేగుచుక్క” కథలో తండ్రి దేశభక్తిని చూసి కొడుకు సైనికుడు అవ్వడం. మేజర్ కిరణ్ చేసిన సాహసాలను వివరిస్తూ శత్రువులను ఓడించిన తీరుని ఎంతో విపులంగా వివరించారు. తెలంగాణ బిడ్డ తెగువ తెలివి ముందు శత్రువులు నిలవలేకపోయారని ఈ కథలో మేజర్ కిరణ్ ధీరత్వం మరియు కిరణ్ తండ్రి వెంకట్రామిరెడ్డి పటేల్ చేసిన సేవలను అక్షర బద్ధం చేయగలిగారు.

ఒక కథ పాఠకుడిని మెప్పించాలంటే రచయిత ఎంచుకున్న వస్తువు, ఆ కథ ఎత్తుగడ, రచన శైలి, అసాధారణమైన ముగింపు, చమత్కారమైన పద విన్యాసం ఉంటేనే పాఠకుడు ఆ కథను చివరిదాకా చదివి ఆనందించడంతో పాటు మధురానుభూతి చెందుతాడు. శీలం భద్రయ్య రాసిన 15 కథలలో ప్రతి కథా దేనికది ప్రత్యేకమే. ప్రతి కథలో కూడా పాఠకుడిని ఆకర్షించే నవరసాలు చొప్పించడం శీలం భద్రయ్య రచనా నైపుణ్యానికి కలికితు రాయిగా నిలుస్తాయి. ఈ అద్భుతమైన కథలను చదివిన తరువాత పాఠకుడు సైతం కలం చేతబట్టి తన హృదయంతరాలాల్లో గూడుకట్టుకున్న భావాలకు జీవం పోయాలనే ప్రేరణ కలిగించేలా సాగింది శీలం భద్రయ్య “లొట్టపీసు పూలు”. వాస్తవిక ఘటనలను కథా వస్తువుగా ఎంచుకుని తన లోని భావాలను కథ లోని పాత్రల ద్వారా పాఠకుల గుండెల్లో గుచ్చుకునేలా చెప్పించిన తీరును అభినందించడానికి మాటలు సరిపోవు అనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. సమాజాభివృద్ధికి ఉపయోగపడే మరిన్ని కథలు శీలం భద్రయ్య కలం నుండి జాలువారాలని ఒక పాఠకుడిగా నా ప్రగాఢ ఆకాంక్ష.



**కోట దామోదర్**
**93914804**

# వినియోగదారులతో..వినయంగా మెలగాలి



- కష్టపడితేనే ఉన్నతంగా ఎదుగుతారు
- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

జవహర్ నగర్, ఫిబ్రవరి 11,జనంసాక్షి:

వినియోగదారులతో వినయంగా మెలిగితేనే వ్యాపారంలో ముందడుగు వేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జవహర్నగర్ కార్పొరేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై ప్రారంభించి మాట్లాడుతూ కష్టపడే తత్వం ఉంటేనే ఏ రంగంలోనైనా రాణిస్తామని, ప్రతి ఒక్కరూ కష్టాన్నే పెట్టుబడిగా మలుచుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. అనంతరం వస్త్ర దుకాణాన్ని ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏకే మురుగేష్, మునిగల సతీష్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, నాయకులు మహేశ్, చందర్, బండకింది ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారులు పిన్నోజు సుధాకరాచారి, భాస్కర్, మహేష్, నర్సింహా, ఎల్లస్వామి, నర్సింహాయాదవ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విఫలం

**టిపిసిసి ప్రతినిధి జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

ఎల్బీనగర్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి)

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.118 జీవో విషయంలో ఎల్బీనగర్ స్థానిక ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలుస్తా అనడం విడ్డురంగా ఉందని అన్నారు..కేవలం మునుగోడు ఉప ఎన్నిక కొరకు మాత్రమే ఆగమేఘాల మీద తీసుకువచ్చిన 118 జీవో తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసగించిందన్నారు.118 జీవో పేరుతో 12 వేళ కుటుంబాలను అబాసు పాలు చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు.ఇప్పుడు ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తా అనటం పట్ల 118 జీవో మోస పూరిత జీవో అని ఒప్పుకున్నట్లే కదా అని సుధీర్ రెడ్డిని ప్రశ్నించారు.బేషరతుగా



ఎల్బీనగర్ ప్రజలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సమస్యను పరిష్కరిస్తామన్నారు.118 జీవో పైన పూర్తి పట్టు ఉందని దానిని పూర్తిగా అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్లెం సుజాత రెడ్డి, భవాని సరస్వతి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, పృథ్వీ రాజ్, రాష్ట్ర కెకెసి జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, విఠల్ రెడ్డి ఆలూరి పుల్లయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ శ్రీ లక్ష్మీ నగర్ సమస్యల పరిష్కారానికి ముందుంటా

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి శ్రీలక్ష్మి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు కాలనీ సమగ్రాభివృద్ధికై చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు ఆదివారం శ్రీలక్ష్మి నగర్ కాలనీలో 30 లక్షల రూపాయల సిడిపి నిధుల అంచనా వ్యయంతో నిర్మించిన మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలును స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులను అడిగి ఆరా తీశారు. శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా కమ్యూనిటీ హాల్ అందుబాటులో లేకపోవడం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తాయని ఎమ్మెల్యే అన్నారు. స్థానికులంతా పలు అభివృద్ధి పనులకు, కాలనీ అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ వినియోగించుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా త్వరలోనే డ్రైనేజీ నిర్మాణం, మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు నిధులు కేటాయించడంతోపాటు ఆదివారం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, దీనికి సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి వారు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ నగర్ కాలనీ వాసులు బాలు చౌదరి, శ్రీధర్, రామిరెడ్డి, నరేష్, సాంబయ్యా, నరేంద్ర, శ్రీనివాస్, రత్నాకిషోర్, నాయుడు, రాణి, జయలక్ష్మి, రాజేశ్వరి, కల్యాణి, మాధవి, భారతి, సత్యనారాయణ, హరి, మణయ్యా, లక్ష్మి నారాయణ, అమలేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ విభజన బోనస్ ప్రకటించిన క్యాప్రీ గ్లోబల్ క్యాపిటల్ లిమిటెడ్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :

ఎంఎస్ఎంఈ, అఫర్డబుల్ హౌసింగ్, కన్స్ట్రక్షన్ ఫైనాన్స్ సెగ్మెంట్లలో ఉనికి ఉన్న డైవర్సిఫైడ్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ(ఎన్బీఎఫ్సీ) క్యాప్రీ గ్లోబల్ క్యాపిటల్ లిమిటెడ్(సీజీసీఎల్) డైరెక్టర్ల బోర్డు స్టాక్ విభజన, 1:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలిపిందని సీజీసీఎల్ ప్రతినిధులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పబ్లిక్ ఇష్యూ, ప్రైవేట్ ప్లేస్ మెంట్ ద్వారా నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు విడతల వారీగా రూ.500 కోట్ల వరకు జారీ చేసేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. జనవరి 27న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో రూ.2 విలువ కలిగిన ఒక ఈక్విటీ షేరును రూ.1 విలువ కలిగిన రెండు ఈక్విటీ షేర్లుగా విభజించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. కంపెనీ బోర్డు 1:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలిపింది, అంటే రూ.1 విలువ కలిగిన ప్రతి పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేరుకు రూ.1 విలువ కలిగిన ఒక కొత్త ఫుల్లీ పెయిడ్-అప్ బోనస్ ఈక్విటీ షేరు. 2024 ఫిబ్రవరి 22, గురువారం జరగబోయే కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి స్టాక్ విభజన, బోనస్ కోసం కంపెనీ రికార్డు తేదీని 2024 మార్చి 5 గా నిర్ణయించిందన్నారు.



# బియాట సరోజన-గట్టయ్యకు సన్మానం..

గోదావరిఖని, ఫిబ్రవరి 11, (జనంసాక్షి):

కల్వచర్ల గ్రామ నివాసి బియాట సరోజన-గట్టయ్య 20 సంవత్సరాల క్రితం ఉద్యోగరీత్యా సౌదీఅరేబియాకీ వెళ్లడం జరిగింది. స్వగ్రామంపై ఉన్నా మమకారంతో కల్వచర్ల పోచమ్మ దేవాలయంలో గ్రానెట్, దేవాలయంలోపల, దేవాలయం చుట్టు గ్రానెట్ నిర్మాణం కొరకు రూ.4 లక్షలపై చిలుకు వెచ్చించి నిర్మాణం చేయడం జరిగింది. డిసెంబర్లో సౌదీఅరేబియాలో పదవీవిరమణ పొంది స్వగ్రామం వచ్చిన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గంట పద్మా-వెంకటరమణారెడ్డి పోచమ్మ దేవాలయం ఆవరణలో ఘన సన్మానం చేశారు. వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ వార్డ్ సభ్యులు మంథని రవీందర్, యాట భూమేష్, ముల్కల శారదా ఓదెలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికై కాంగ్రెస్ పని చేస్తుంది




**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు శంకర్, యాదయ్య, నారాయణ, వెంకటయ్య, నాయకులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇక బిఆర్ఎస్ పార్టీ ఉండదని, బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవ్వడం ఖాయమని ఆయన అన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్ల మహబూబ్ నగర్ ప్రజలు ఎన్నో విధాలుగా నష్టపోయామని, విద్య మరియు వైద్యం పూర్తిగా సంక్షోభంలో పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న ఒక్క ఉపాద్యాయ పోస్టు కూడా నింపలేదని, గురుకులాల పేరున విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసారని ఆయన మండిపడ్డారు. మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రం విద్య వైద్యమే కాదు, అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పట్టణాన్ని అందరం కలిసి అద్భుతంగా అభివృద్ధి చేసుకుందామన్నరు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నాయకులు కమీషన్లకు కక్కుర్తి పడి, లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టితే, మేడిపండు చూడ అన్న చందంగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ నాయకుడిదేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నలుగురి ఉద్యోగాలు ఊడగొట్టినందుకు, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు వస్తున్నాయని ఆయన చెప్పారు. అతీతంగా మహబూబ్ నగర్ ను తీర్చిదిద్దే బాధిత తమదేనన్నారు. ఎందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాత కొత్త అనే తేడా లేకుండా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని జిఎంఆర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జిల్లా వాసి కావడం మన జిల్లా అదృష్టమని రాష్ట్రం తో పాటు మన జిల్లాను ఎక్కువ అభివృద్ధి చేసుకునే అవకాశం మనకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్ పి వెంకటేష్, మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, చంద్రకుమార్ గౌడ్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ అలి, అవేస్, జహీర్, నాగరాజు, సుధాకర్ రెడ్డి, శంకర్, వెంకటేష్ గౌడ్, నారాయణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లకై 46 కోట్లు మంజూరు

దౌల్తాబాద్ ఫిబ్రవరి 11(జనం సాక్షి):

తెలంగాణ ముఖ్యమంత్రిగా కొడంగల్ నియోజకవర్గం నుండి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికైన తర్వాత కొడంగల్ నియోజకవర్గం రూపురేఖలు మారబోతున్నాయి నియోజకవర్గంలో ప్రతి మండలం అభివృద్ధి బాటలో సాగబోతుంది. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ నుండి బండివాడ రాయలగుట్ట రోడ్డు వరకు, 3.200 కిలోమీటర్లు తిమ్మారెడ్డి పల్లె నుండి నాగసర్ వయా తిరుమలాపూర్ ,వరకు 5.150 కిలోమీటర్లు, నందారం నుండి ఇందాపూర్ వయా కుదురుమళ్ళ ,సంగయ్య పల్లి వరకు 6. 100 కిలోమీటర్లు, ఇండాపూర్ నుండి ఇర్లపల్లి వయా ఊరకుంట కూర కుంట తండా వరకు 5.650 కిలోమీటర్లు, చంద్రకల్ పిడబ్ల్యూ రోడ్డు నుండి కుప్పగిరి వరకు 3.400 కిలోమీటర్లు, అంతవార్ వయా బిచ్చాల్ వరకు 5.40 కిలోమీటర్లు మొత్తం దౌలతాబాద్ మండలానికి 46 కోట్ల నిధులు మంజూరయ్యాయి అన్నారు.దౌల్తాబాద్ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధిగా తీర్చిదిద్దే లక్ష్యమే కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి, దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరావు, జంగం వీరన్న, కురుమని వెంకటప్ప, ఎంపిటిసి దస్తపు మంజుల, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రధాన రహదారిలో కారు బీభత్సం

శంషాబాద్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి)

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆగి ఉన్న కారును శంషాబాద్ ఎయిర్పోర్ట్ ప్రధాన రహదారిలో వెనకాల నుండి ఢీకొన్న మరోకారు. ప్రమాదంలో రెండు కార్లు పల్టీ కొడుతూ కల్వర్టులోకి దూసుకెళ్లి నుజ్జు నుజ్జయ్యాయి. ప్రమాద సమయంలో రెండు కార్లలో నలుగులు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. నలుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది, ముగ్గరికి స్వల్ప గాయాలు. ప్రమాదం ఎయిర్ పోర్ట్ ప్రదాన దారిలో జరగడంతో ఉల్లిక్కిపడ్డ ఎయిర్పోర్ట్ ఆధికారులు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# క్రీడా మైదానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానాన్ని డివైఎస్ఓ శ్రీనివాస్ తో కలిసి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. చిన్నారులు ఆడుకునే ఆట స్థలాన్ని, అనంతరం శిధిలావస్థలో ఉన్న బాలికల హాస్టల్ భవనాన్ని, నూతనంగా నిర్మిస్తున్న వాలీబాల్ అకాడమీ హాస్టల్ భవనాన్ని మరియు ఇండోర్ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ బ్నగర్లో ఇన్ని సమస్యలు ఉన్న గత పాలకులకు కనిపించలేదని, అభివృద్ధి అంటే ఇదేనా అని ఆయన అన్నారు. అభివృద్ధి అంటేపై పన మెరుగులుద్దడం కాదని, అభివృద్ధి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మేము చేసి చూపిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీటి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు తయారుచేసి తమకు ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పార్టీ నాయకులు సిరాజ్ ఖాద్రి, ఆజ్మత్ అలి, సుధాకర్ రెడ్డి, ఫయీమ్, ఇండోర్ స్టేడియం నిర్వాహకులు పర్వేజ్, ఆజ్మత్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీలపై కపట ప్రేమ ఎందుకు కవిత

- ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో మా పోరాటాన్ని మేము చేసుకుంటాం
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు

**రాజ్ కుమార్ కందుకూరి**



తాండూరు ఫిబ్రవరి 11(జనం సాక్షి)

9యేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిపాలించారు. అప్పుడు బీసీలు గుర్తుకు రానిది 9 సంవత్సరాల తర్వాత కవితకు బీసీల మీద ఇంత ప్రేమాభిమానాలు రావడం ఆశ్చర్యకరమని జాతీయ బీసీ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుడు అసెంబ్లీలో ప్రతిష్టించేందుకు గుర్తుకురాని పూలే విగ్రహం. ఇప్పుడు ఎందుకు గుర్తు చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో మీ ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధికి ప్రత్యేక బీసీ బడ్జెట్ ఎందుకు కేటాయించలేదు అని బీసీలు అంటే అప్పుడు చులకన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు బీసీల పైన కపట ప్రేమ చూపడం చూస్తుంటే నమ్మించి నాగలోకాన్ని చూపించినట్టు ఉందని అన్నారు. రాష్ట్రాన్ని 9 సంవత్సరాలు పరిపాలించిన మీ హయాంలో ఎన్నడూ గుర్తుకురాని బీసీలపై కపట ప్రేమను ఇప్పుడెందుకు ప్రదర్శిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వాగ్దానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేని కారణంగా బీసీల వైపు మగ్గుచూపుతున్నారని ఎవరు కూడా ఇలాంటి ఉచిత సలహాలు సూచనలు చేసే వారి పక్షాన నిలబడాలనుకోవడం లేదని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులలో సామాజిక వర్గాల గలాన్ని వినిపించే ధర్నా చౌక్ ను సైతం ఆనాడు బారి కేట్లను ఏర్పాటు చేసి ప్రజల హక్కులకు భంగం కలిగించింది ఎవరో రాష్ట్ర రాష్ట్రలకు తెలియదా అని సూటిగా ప్రశ్నించారు ఆనాడు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సమస్యలు తెలుపుకు నేందుకు ధర్నా చౌక్ ను లేకుండా చేయడమే కాక ధర్నా చౌక్ ని ఎత్తివేయడం జరిగింది. అదే ధర్నా చౌక్ లో 12వ తేదీన కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బీసీల ధర్నా చేయడం విడ్డూరకరం, బీసీలకు చట్టసభలో రాజాధికారం కొరకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో మా పోరాటాన్ని మేము చేస్తామని బీసీలకు అన్యాయం జరుగుతే సహించేది లేదని బీసీలకు అన్యాయం చేసే వారిని ఎవరిని కూడా రాజకీయాల్లో కూడా మా సపోర్టు ఇవ్వబోమని నేడు జరిగే ధర్నాని బహిష్కరిస్తున్నామని తెలిపారు.



# నేత్రాలు సేకరించిన సదాశయ ఫౌండేషన్..

**ఎల్లయ్య కుటుంబానికి ఎల్వీప్రసాద్ ఐ-బ్యాంక్ అభినందన పత్రం..**

గోదావరిఖని, ఫిబ్రవరి 11, (జనం సాక్షి):

మరణించినా.. ఆయన చూపు సజీవంగానే ఈలోకాన్ని చూస్తూనే ఉన్నాయి.ఎల్లయ్య నేత్రాలతో మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు.ఎల్లయ్య కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు.గోదావరిఖని హనుమాన్నగర్కు చెందిన కొయ్యల ఎల్లయ్య (85) అనే సింగరేణి మాజీ కార్మికుడు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. సింగరేణి సంస్థలో కోల్ ల్యాబ్ టెక్నీషియన్గా పని చేస్తున్న ఎల్లయ్య కుమాడు మల్లేష్, సమాజ హితం కోసం దుఃఖంలో కూడా తన తండ్రి నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులను ఒప్పించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లయ్య నేత్రాలను, ఎల్వి ప్రసాద్ ఐ-బ్యాంక్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సేకరించి హైదరాబాద్ కు తరలించారు.అకాల మరణంపొందిన నేత్రదాత ఎల్లయ్యకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గోదావరిఖని సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శి అన్నపూర్ణ, బోళ్ల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు రాజమౌళి, ప్రతినిధులు నూక రమేష్, చంద్రమౌళి, కే.ఎస్.వాసు, రాములు, కవిత, శశికళ, శారదా, జ్యోతి, భీష్మాచారి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి సానా రామకృష్ణరెడ్డి, శంకర్ తదితరులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకులు, కోడళ్లు మల్లేష్-స్వప్న, రమేష్-కృష్ణవేణి, కూతురు, అల్లుడు సుభద్ర-రాంచందర్, మనమళ్లు, మనమరాళ్లు తరుణ్ కృష్ణ, హర్షవర్ధన్, శివకుమార్, శివాణికృష్ణ, బిందుశ్రీ, తేజను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి ఎల్వి ప్రసాద్ ఐ-బ్యాంక్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు.

# నేడు జిల్లా స్థాయి సైన్స్ పోటీలు

గోదావరిఖని, ఫిబ్రవరి 11, (జనం సాక్షి):

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ అధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు పెద్దపల్లి జిల్లా స్థాయి సైన్స్ పోటీలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యా అధికారి మాధవి తెలిపారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాటలు, కవిత్వం, పెయింటింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

# మంచి సమాజాన్ని నిర్మిద్దాం

◆ ప్రజా ప్రతినిధులు పాలకుల్లా కాకుండా సేవకుల్లా పని చేయాలి
◆ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
అందరం కలిసి మంచి సమాజాన్ని నిర్మాణం చేసుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని 35వ వార్డు న్యూ మోతినగర్‌లో ఐ ఎన్‌టియుసి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో బిసి, ఎస్సీ, ఎస్టీ పోరాట సమితిల నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదవి అంటే రాచరికం కాదని, కుర్చీ అంటే సింహాసనం కాదని, ప్రజా ప్రతినిధులు పాలకుల్లా కాకుండ సేవకుల్లా పని చేస్తేనే ప్రజల ఆదరిస్తారని, ఈ విషయాన్ని ప్రతి ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ అదే భవనతో కలిగి ఉన్నారని మేము పాలకూలం కాదు సేవకులమని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘంటపదంగా చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికల వరకే పార్టీలు పరిమితం కావాలని, ఎన్నికల అనంతరం అభివృద్ధే ధ్యేయంగా ప్రజలందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి అద్భుతమైన అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. అధిక నిధులు ఈ వార్డుకు కేటాయించి, అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాలనీలోని సిసి రోడ్లు, బోరు బావులను వెంటనే ఏర్పాటు చేస్తా మని ఆయన చెప్పారు. కాలనీలలో సిసి కెమెరాలు సైతం ఏర్పాటు చేస్తామన్నరు. మహబూబ్ నగర్ ఎంత అభివృద్ధి చెందినా, మోతినగర్ ప్రజల ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తేనే నాకు ఆనందమన్నరు. పదవులు, అధికారం అనేవి శాశ్వతం కాదని, ప్రజాసేవ చేసేందుకు పదవులు అధికారం అవసరం లేదని, ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందడమే నిజమైన పదవి, అధికారం అని, ప్రజల హృదయాల్లో ఉన్నంత కాలం ప్రజలు ఏ నాయకుడి నైనా ఉన్నత స్థాయిలో నిలబెట్ట గలరని ఆయన అన్నారు. ఇప్పుడు మహబూబ్ నగర్ ఎంతో ప్రశాంతంగా ఉందని, మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే విషయాన్ని చెట్టును చూసి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని ఆయన అన్నారు. సమస్యలు అందరికీ వస్తుంటాయని, ఆ సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు ఎప్పుడైనా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వచ్చి మీ సమస్యలు చెప్పుకోవచ్చని ఆయన చెప్పారు. కమ్యూనిటీ హాలు త్వరలో కట్టిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అసెంబ్లీ పూర్తి కాగానే మార్నింగ్ వాక్‌లో మీ అందరిని కలిసి, మి సమస్యల్ని విని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కరి అనిత, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఐఎన్‌టియుసి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్, పాలమూరు కృష్ణ, శకుంతల, వెంకటలక్ష్మి, అంజమ్మ, రాములు, మంజుల, శ్రీనివాసులు, సాయిలు పాల్గొన్నారు.



## పేట జిలాకు రాష్ట్ర అథ్లెటిక్స్‌లో 6 మెడల్స్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ లో నారాయణపేట జిల్లా అథ్లెట్లు 6 మెడల్స్ సాధించారు. అండర్ 8 ఏళ్ల బాలికల విభాగంలో ఎం.పార్వతి స్టాండింగ్ బ్రాడ్ జంప్లో బ్రోంజ్ మెడల్, అండర్ 10ఏళ్ల విభాగంలో వంద మీటర్ల పోటీలో పి.పార్వతి బ్రంజ్ మెడల్, అండర్ 12 ఏళ్ల బాలికల విభాగంలో రాజేశ్వరి 600 మీటర్ల పోటీలో సిల్వర్ మెడల్,అలాగే విష్ణు లాంగ్ జంప్‌లో బ్రొంజ మెడల్, అశ్విని వంద మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్, శివలింగప్పకు వంద మీటర్ల బ్రొంజ్ మేడల్ దక్కాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా పేరు నిలబెట్టిన క్రీడాకారులను అసోసియేషన్ కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, కోచ్‌లు జగదీష్, పిఈటిలు అభినందించారు.

## భారతరత్న కర్పూరి ఠాకూర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఈటెల రాజేందర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత, నాయి బ్రాహ్మణ కులానికి చెందిన కర్పూరి ఠాగూర్ ఫోటోతో బీసీ సమాజ్ ముద్రించిన క్యాలెండర్‌ను మాజీ మంత్రి, బిజెపి జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్ ఆదివారం షామీర్ పేటలోని ఆయన స్వగృహం ఆవిష్కరించరు. ఈ సందర్భంగా ఈటల రాజేంద్ర మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ భారతదేశంలో బీసీలకు, ఎంబీసీలకు, మహిళలకు, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడంలో ముఖ్య భూమిక పోషించాడని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేసిన ముంగేరి లాల్ కమిషన్ నివేదికను అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని పార్టీలో వ్యతిరేకతను కూడా మూట గట్టుకున్నాడనీ, అగ్రవర్ణ కులాల ముఖ్యులు అందరూ కలిసి ముఖ్యమంత్రి పదవి నుంచి దించేసి రిజర్వేషన్లు అమలు కాకుండా తమ ప్రయత్నాలు చేశారన్నారు. ఆనాడు అతను తీసుకున్న నిర్ణయం ఈనాడు మనం రాజకీయ ఫలాలు అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ సమాజ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పి. సతీష్ సాగర్, జాతీయ ఎంబీసీ నాయకుడు వెంకటేష్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఏం. శ్రీనివాస్ సాగర్, బీసీ జర్నలిస్టుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

◆ విద్యారంగానికి నిధులు పెంచాలి
◆ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ డిమాండ్



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఫిబ్రవరి 11(జనంసాక్షి):**
బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో విద్యకు 7.75 శాతాన్ని నిధులు సరికాదని, ఈ నిధులు సరిపోవని అన్నారు. వాస్తవానికి విద్యకు 30శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 7.75 శాతాన్ని కేటాయించడం సమంజసం కాదని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, నేడు 7.75% కేటాయించడం సరికాదన్నారు. కాబట్టి కనీసం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం 15% ఇస్తామని చెప్పిన మాటనైనా నిలబెట్టుకోవడానికి పునరాలోచన చేసి సవరించి 15% ఇవ్వాలని కోరారు. గత బిఆర్ఎస్ పాలన వల్ల రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని బడ్జెట్లో యూనివర్సిటీలకు మౌలిక సదుపా యాల కోసం కేటాయించిన 500 కోట్లు ఏమాత్రం సరిపోవని అన్నారు. కాబట్టి ప్రతి యూనివర్సిటీకి 300 కోట్ల నుంచి 1000కోట్ల నిధులు కేటాయించి ఉన్నత విద్య పెంపుకు కృషి చేయాలని, కొత్తగా గురుకుల భవ నాలు నిర్మాణం కాకుండా అద్దె భవనాల్లో కొనసా గుతున్న సంక్షేమ హాస్టల్‌లకు నూతనంగా నిర్మా ణానికి కృషి చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. విద్యార్థులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై కృషిచేసి విద్యారంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకై వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.



## రచ్చకెక్కిన రైస్ మిల్లు లెక్కల వ్యవహారం

### ఓ యజమనిపై మరో యజమానుల దాడి

**చేర్యాల ఫిబ్రవరి 11 (జనం సాక్షి):**
రైస్ మిల్లు పార్టనర్ల లెక్కల వ్యవహారం రచ్చకెక్కింది. ఓ భాగస్వామి మిల్లుకు సంబంధించి లెక్కలు అడిగితే మరో వర్గం వారు ఇంట్లోకి చొరబడి దాడి చేసిన సంఘటన ఇటీవల చేర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నేతి నవత మరో ఎనిమిది మంది కలిసి పార్టనర్‌గా కలిసి దూల్మిట్ట గ్రామంలో రెండు సంవత్సరాలుగా శ్రీ పరమేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అనే రైస్ మిల్లును నడుపుచున్నారు. నేతి నవత భర్త హైదరాబాదులో ఉండడంతో మిల్లుకు సంబంధించిన లావాదేవీలు నేతి నవత వారి మామ నేతి నారాయణను చూసుకోమని చెప్పగా మరో పార్ట్ నర్ బెజగం కొండయ్య ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇలా ఎన్నిసార్లు అడిగినా ఆ విషయం దాట వేస్తున్నారు. మరో పార్ట్ నర్ దుబ్బుడు సుధాకర్ జనవరి 30న చేయి చేసుకున్నట్లు తెలిపారు. లెక్కలు అడిగిన విషయం మనసులో పెట్టుకొని ఈనెల 8న ఎలసాని సుధాకర్, ఎలసాని భాస్కర్, మరియాల ప్రవీణ్, మరియాల సత్తయ్య, ఎలసాని సుధాకర్ కుటుంబ సభ్యులు మరికొందరు నేతి నారాయణ ఇంట్లోకి చొరబడి చిన్న చిన్న మారునాయుధాలతో అక్రమంగా ప్రవేశించి నారాయణ ను కొట్టుకుంటూ రోడ్డు మీదకు లాక్కొని వచ్చి అర్ధ నగ్నంగా పట్టణంలో తిప్పుతూ దాడికి పాల్పడ్డారు. అడ్డుపడిన వారి భార్య నేతి చంద్రకళను కోడలు భవానిని నెట్టివేసి చంపుతామని బెదిరించి నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై చేర్యాల పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా నిందితులు పరారైనట్లు సమాచారం. పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. త్వరలో మిగతా నిందితులను అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## రైస్ మిల్లులపై కేస్ బుక్ చేసిన విజిలెన్స్

### వనపర్తి జిల్లా నుండి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన ధాన్యం అప్పగింత వేగవంతం చేసిన రైస్ మిల్లర్లు
### అవకతవకలపై కేసు బుక్ అయిన అయిదు రైస్ మిల్లులను రెండు రోజులుగా తనిఖీ చేస్తున్న రాష్ట్ర విజిలెన్స్ అధికారులు



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి11 (జనంసాక్షి)**
ప్రభుత్వం నుండి వరి తీసుకొని ధాన్యం చేసి ఇవ్వాల్సిన వనపర్తి జిల్లాలోని కొన్ని రైస్ మిల్లులు అలసత్వమో లేక దుర్వినియోగమో కానీ 2021 నుండి ఇవ్వాల్సిన బియ్యాన్ని సైతం ఇవ్వలేకపోయారు. గత నెలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సి.యం.ఆర్. ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి సారించడంతో అనేక లొసుగులు బయట పడ్డాయి. ఫలితంగా జిల్లా పౌర సరఫరాల అధికారి బదిలీ అయ్యారు. అదే సమయంలో రైస్ మిల్ అసోసియేషన్, రైస్ మిల్లర్లతో పలుమార్లు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ గడువులోగా ఎఫ్‌సిఐకి ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫలితంగా రైస్ మిల్లర్ల నుండి గత నెలలో ఒక్కసారిగా బియ్యం అప్పగించే ప్రక్రియ ఊపందుకుంది. డిసెంబర్ 31, 2023 నాటికి ఎఫ్‌సిఐకు ఇవ్వాల్సిన బియ్యం 3570 ఎసికెలు ఉండగా జనవరి మాసము 940 ఎసికెలు అందించడం జరిగింది. ఇంకాస్త ప్రయత్నం చేస్తే ఫిబ్రవరి, 29 నాటికి ఎఫ్‌సిఐ ఇవ్వాల్సిన మొత్తం బియ్యాన్ని ఇచ్చేయవచ్చు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని అయిదు రైస్ మిల్లులలో చీఫ్ విజిలెన్స్ అధికారి కల్నల్ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం తనిఖీలు.. కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామ పరిధిలోని ఇషాన్ ట్రేడర్, పాన్ గల్ మండలం మహమ్మదాపూర్ లో మీనాక్షి ఫుడ్ ప్రొడక్షన్, వనపర్తి పట్టణంలో కేదరనాథ్ రైస్ మిల్, పాన్గల్ మండల పరిధిలోని ఇషాన్ ఆగ్రో, పరమేశ్వర రైస్ మిల్లుల పై గత నెలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు కేసులు బుక్ చేశారు. కేంద్ర ఆహార సంస్థకు బియ్యం చేసి ఇవ్వడానికి ఇచ్చిన వరి బస్తాలు సకాలంలో ఇవ్వకపోవడమే కాకుండా అధికారులు పరిశీలించగా ఇచ్చిన వరి బస్తాలకు నిల్వ ఉన్న బస్తాల మధ్య తేడా ఉన్నట్లు గుర్తించారు. సుమారు 2,25,179 వరి ధాన్యం బస్తాల లోటు ఉన్నట్లు గుర్తించి కేసులు బుక్ చేశారు. ఇందుకు ఒప్పుకోనీ రైస్ మిల్ యజమాని పరమేశ్వర రెడ్డి అడ్వకేట్ కౌన్సిల్ ను ఆశ్రయించి ఆర్డర్ తెచ్చుకున్నట్లూ తెలిసింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ప్రధాన విజిలెన్స్ అధికారి ప్రకాశ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని పంపించి ఫిబ్రవరి 10 నుండి రైస్ మిల్లుల తనిఖీలు ప్రారంభించారు. ధాన్యం బస్తాల నిల్వలు లెక్కిస్తున్నారు. తనిఖీల అనంతరం తుది నివేదిక రావాల్సి ఉందని సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనాథ్ తెలిపారు.



## ఆదర్శ గాయకుడు ఘంటసాల

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత గాయకుడు ఘంటసాల అని ప్రతి కళాకారుడు అయనను ఆదర్శంగా తీసుకోవాలని కళాకారుల్లో పేద గొప్ప బేధం లేదని కళాకారులంత ఒక్కటే అని చాటిచెప్పిన మహా నీయుడు ఘంటసాల అని గాయకులు సంగ నర్సింహులు చిత్రకారులు అక్కల లక్ష్మన్ అన్నారు. ఆదివారం బాలకేంద్రంలో ఘంటసాల వీరాబిమాని సంగనర్సింహులు ఆధ్వర్యంలో ఘంటసాల 50వ వర్ధంతిసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి ఆయనఆత్మ శాంతికి 2నింషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి బాలు ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వసంత్ కార్యదర్శి రామకృష్ణ కల్యాణి నాగరాజు, నవనీత, రఘు బాలు తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి ,రావుల

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**
బిఅరెస్ నాయకులు ఫజల్ గౌరీదేవిపల్లీ.నారాయణ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమములో మాజి మంత్రి నిరంజన్ రెడ్డి ,రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని ఆశీర్వాధించారు. కొడేరు.రఘు కుమార్తె వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వాధించారు. వజ్ర మోటార్స్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. బిఅరెస్. సీనియర్ నాయకులు వాజ్రాల సాయిబాబా కుమారుడు దీక్షిత్ ఆహ్వానం మేరకు ఎలక్ట్రిక్ స్కూటర్ షో రూం ప్రారంభించారు. కాలుష్య నివారణ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు దోహద పడతాయని ప్రోత్సహించాలని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,కౌన్సిలర్ సమధ్,సయ్యద్.జిమీల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,వినోద్,వంశీ,శివ ఉన్నారు.

## బ్యాంకు మిత్ర మోసాలకు చెక్ పెట్టండి

గవినోళ్ళ బలరాం రెడ్డి



**మక్తల్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**
గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంచాలనే మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేయగా అసలు లక్ష్యాన్ని అటుంచి మోసాలకు బ్యాంకు మిత్రాలు తెరలేస్తూన్నాయని గవినోళ్ళ బలరాం రెడ్డి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో ఉపాధిహామీ మొదలు ప్రభుత్వాలు అందించే అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు తమ ఖాతాలలో జమచేయబడిన డబ్బులను తీసుకోడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. సదరు వ్యక్తి వేలిముద్రలతో తన ఖాతాను తెరిచి జమ అయిన డబ్బులలో కొంతమొత్తన్నే చెప్పి వేలి ముద్ర సరిగా పడలేదని మళ్లీ ఒకసారి బయోమెట్రిక్ పెట్టాలని ఇగో ఇవే నీ డబ్బులని ఖాతాలో ఉన్న మొత్తం డబ్బులను డ్రా చేసి ఎంతో కొంత మొత్తాన్ని ఆ సదరు ఖాతాదారుడికి ముట్టిచ్చి, మెషీన్ ద్వారా ఖాతాలో జమైన డబ్బులను బయటకు వినబడేలా ఏర్పాటు చేసిన శబ్దాన్ని కూడా ఆపేసి చేతులు దులుపుకుంటున్నారు. బ్యాంకు మిత్రాలు ఇలా ఎక్కువగా మోసపోతున్నవాళ్ళలో ఉపాధిహామీ కూలీలే అధికంగా బ్యాంకు మిత్రాలను అశ్రయిస్తున్నవాళ్ళలో ఎక్కువగా మంది ముసలి, ఆరోగ్యం సహకరించని వారు, ఏలాంటి చదువుకోని రాత్రనక పగలనక కష్టం చేసుకుని జీవితాన్ని లాక్కొచ్చే అమాయక జనాలే అధికం అన్నారు. దీనికి తోడు మేమేమీ తక్కువకాదని పెన్షన్ డబ్బులను ఒకనెల అందుబాటులో లేక తదుపరి నెల తీసుకొడానికివెళ్తే బీపీఎం లు కూడా ఒక నెల డబ్బులను మాత్రమే చేతికిచ్చి, ఒక నెల డబ్బులను కాజెయ్యడమే కాక ఆపై వచ్చె పదహారు రూపాయలను కూడ ఇవ్వడం లేదని పెన్షనర్లు చెబుతున్నారని అన్నారు. సాధ్యమైనంత తొందరగా ఇటువంటి మోసాలకు తెరదించెలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.



## దినదయాల్ ఆశయాలు కొనసాగిద్దాం:బిజెపి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
దేశానికి దిశా నిర్దేశం చూపిన జనసంఘ్ నేత దినదయాల్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు. ఆదివారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు దీన్ దయాలు ఉపాధ్యాయ ఏకాత్మ మానవతా వాదాన్ని ఉటంకిస్తూ అంత్యోదయలో ఉన్న ప్రతి పేదోనికి జాతి ఫలాలు అందాలని దృఢ సంకల్పంతో తన జీవితాన్ని దేశం కోసం అర్పించన మహనీయుడు అన్నారు. సామాన్యుడిగా కనిపించే ఆయన ఆశయలను నేడు ప్రధాని మోడీ ముందుకు తిసుకేస్తుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి రాము బీజేవైఎం జిల్లా నాయకుడు శ్రీనివాస్, నాయకులు మోహన్, మోగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలి

### జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ

**మల్దకల్ ఫిబ్రవరి 11(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆదివారం 40 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్ నుంచి శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు సిసిరోడ్డు నిర్మాణ పనులకు గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని దేవాలయానికి భక్తుల రద్దు ఎక్కువ ఉన్న కారణంగా పనులను త్వరగా పూర్తిచేసి నాణ్యతలో ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిర్మాణం చేపట్టి ప్రజల మన్నులు పొందాలని గుతేదారునికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిరుమల్, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి రాముడు, మల్దకల్, తిమ్మప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్ అంబారెడ్డి చెరువును ఆక్రమించిన కావేరి స్టీల్ పరిశ్రమ

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి. 11 జనం సాక్షి**
కబ్జా కోరల్లో ఖాజాపూర్ అంబారెడ్డి చెరువు ఖాజాపూర్ గ్రామంలో కావేరీ స్టీల్ పరిశ్రమకు ఆనుకొని ఉన్న అంబారెడ్డి చెరువు కబ్జాక్ గురైందని ఖాజాపూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమలో వెలిసిన కాలుష్యం అంతా చెరువులో వదలడంతో చేపలు చనిపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. చుట్టుపక్కల ఉన్న పొలాలు వరి, మొక్కజొన్న, పత్తి పరిశ్రమంలో వెదజల్లే కాలుష్యంతో నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు పరిశ్రమ వల్ల జరిగే నష్టాన్ని పూడ్చి మమ్మల్ని కాపాడాలని ప్రభుత్వాన్ని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు

# ఇక 'ఇందిరమ్మ' పేరిట ఇండ్లు..

- నియోజకవర్గానికి 3500 గృహాలు..
- ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం..
- తొందరలోనే విధివిధానాలు..
- క్షేత్రస్థాయిలో పరిశీలన తరువాత లబ్దిదారుల ఎంపిక..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
పేద కుటుంబాలకు ఇక 'ఇందిరమ్మ' పేరిట ఇండ్లు మంజూరుకానున్నాయి. తెలంగాణలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని ఎన్నికల ముందు పార్టీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. తొలుత సొంత జాగా ఉన్న వారికి ఇళ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. ఇంటి స్థలాల పంపిణీ కోసం భూమిని సేకరించేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో తొలుత ఇండ్ల నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయం అందించాలనే సంకల్పంతో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి వచ్చే ఆర్థిక సంవత్సరంలో 4,16,500 ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో ఇళ్ల నిర్మాణం కోసం రూ.7,740 కోట్లు కేటాయించింది.

**- బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా రూ.2 లక్షలు ఎక్కువే..**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు ఎక్కువ కేటాయించింది.
గత ప్రభుత్వం గృహలక్ష్మి పేరిట ఇంటి నిర్మాణ పథకాన్ని చేపట్టింది. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఇవ్వాలని నిర్ణయించి, 2023-24 బడ్జెట్‌లో నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి వీలుగా నిధులు కేటాయించింది. కానీ ఆ పథకం కార్యరూపం దాల్చలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ప్రకటించిన మేరకు ఒక్కో లబ్ధిదారుడికి రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో అందుకు తగినట్లు నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**- త్వరలో విధి విధానాలు..**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన విధివిధానాలను అధికారులు రూపొందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. గతంలో రూపొందించిన మార్గదర్శకాల్లో కొన్నింటిని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అవి సరిగా లేకుంటే నూతన విధివిధానాలు రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికపై ప్రభుత్వం కూడా త్వరలోనే ఒక విధానమైన నిర్ణయాన్ని ప్రకటిస్తే, దానికనుగుణంగా అధికారులు ముందుకు సాగనున్నారు. ఆరు గ్యారంటీల అమలుకు సర్కారు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లాలో వేలాది దరఖాస్తులు అందాయి. వాటి వడపోత ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అర్హుల జాబితాను సిద్ధం చేసి, ఏయే సామాజికవర్గాలకు ఎన్నెన్ని ఇళ్లు, ఏ ప్రాతిపదికన కేటాయించాలో ప్రభుత్వం ప్రకటించిన తరువాత అమలు చేసే దిశగా ముందుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.

**- ఇంటి స్థలాల పంపిణీ ఇప్పట్లో లేనట్లే..**
సొంత జాగా లేని నిరుపేదలు వేలల్లో ఉన్నారు. అయితే వారికి ఇంటిస్థలాల పంపిణీ ఇప్పట్లో ఉండేలా లేదు. ఇలాంటి బాధితులకు తొలుత ఇంటి స్థలాలు ఇచ్చి, ఆ తరువాత అందులో వారు ఇల్లు నిర్మించుకునేందుకు నిధులు ఇచ్చేలా కార్యరూపం దాల్చాల్సి ఉంది. పేదలకు పంపిణీ చేసేందుకోసం భారీగా భూమిని సేకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ కోసం సమయం పట్టే అవకాశం ఉందని భావించి ఆపివేశారు. మున్ముందు ఈ ప్రక్రియను కూడా మొదలు పెట్టే అవకాశాలున్నాయి.

**- భూపాలపల్లి జిల్లాకు 5వేల ఇండ్లు..?**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మొత్తం ఐదువేల పైబడి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, రేగొండ, గోరి కొత్తపల్లి, గణపురం, భూపాలపల్లి, శాయంపేట మండలాలు ఉండగా, ఈ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్లు రానున్నాయి. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం, మల్హార్, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నాయి. అయితే ఆ నియోజకవర్గ నుండి ఈ ప్రాంత మండలాలకు సుమారు 1500 ఇండ్లు కేటాయించినా, భూపాలపల్లి నియోజకవర్గానికి వచ్చే వాటితో కలిపి సుమారు అటు ఇటుగా 5000 ఇందిరమ్మ ఇళ్లు జిల్లాకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### మంత్రి సీతక్క

**మంగపేట ఫిబ్రవరి11 (జనంసాక్షి):**
మండలంలోని అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు లక్కీ వెంకన్న తండ్రి లక్కీ పిచ్చయ్య సంవత్సరికం కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం స్థానిక గ్రామస్తులు అకినేపల్లి మల్లారం,ఎస్టీ కాలనీ గ్రామాలలో ఉన్న పలు సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ములుగు జిల్లాకి చిట్ట చివరి గ్రామమైన అకినేపల్లి మల్లారాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, సీనియర్ నాయకులు వల్లపల్లి శివప్రసాద్,లక్కీ వెంకన్న, ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది లక్కీ అనిల్ రాజు సతీష్ తొండపు సంజీవరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క.

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 11(జనంసాక్షి):**
మండలం లోని బూటారం ఎలిషెట్టిపల్లి గ్రామాల మధ్య వాగు పై 4 కోట్ల 5 లక్షల రూపాయల నిధులతో హై లెవల్ వంతెన (బ్రిడ్జి) నిర్మాణానికి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల వల్ల జంపన్నవాగు పొంగడంతో ఎలిషెట్టిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం సరిగా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 4 కోట్ల 5 లక్షల రూపాయలతో నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి వేణు గోపాల్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టిజి సెట్ ప్రశాంతం

**ఆదిలాబాద్ రీజియన్ లోని మూడు (ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల) జిల్లాల్లో 8844 మందికి గాను 8422 మంది హాజరు**

**95.23శాతం హాజరు నమోదు**

**మంచిర్యాల జిల్లాలో పరిక్షాకేంద్రాలను సందర్శించిన గురుకుల అసిస్టెంట్ సెక్రెటరీ జిబి వెంకటేశం**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 11, (జనంసాక్షి) :**
తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బిసి సంక్షేమ, ప్రభుత్వ గురుకులాల్లో 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి అడ్మిషన్స్ కై ఆదివారం నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదిలాబాద్ రీజియన్ లోని మూడు(ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల) జిల్లాల్లో 8844 మందికి గాను 8422 మంది హాజరవగా 422మంది గైర్హాజరయ్యారని ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 2727 మందికి గాను 2628 మంది, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2782 మందికి గాను 2637 మంది, మంచిర్యాల జిల్లాలో 3335 మందికి గాను 31547 మంది హాజరయ్యారు.బెల్లంపల్లి లో పరీక్షా కేంద్రాలను సందర్శించిన ప్రత్యేక పరిశీలకుడు గురుకుల అస్టెంట్ సెక్రెటరీ వెంకటేశం.బెల్లంపల్లిలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఎండలను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను గిరిజన సంక్షేమ గురుకుల అసిస్టెంట్ సెక్రటరీ జిఎం వెంకటేశం సందర్శించి ఆయా చీఫ్ సూపరింటిండెంట్ లను అభినందించారు. బెల్లంపల్లి బాలుర సిఓఈ పరీక్షా కేంద్రాన్ని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్ సందర్శించారు. 4 కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సిఓఈ పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటిండెంట్ గా ఐనాల సైదులు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ నస్పూరి నవ్యకుమారి, సిట్టింగ్ స్క్వాడ్ ఆడెపు సాగర్ వ్యవహరించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం బెల్లంపల్లి (బాలురు) - 480 మందికి గాను 455 మంది హాజరు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం బెల్లంపల్లి (బాలికలు) - 480 మందికి గాను 456 మంది హాజరయ్యారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం కాసిపేట, బెల్లంపల్లి వద్ద (బాలురు) - 240 మందికి గాను 226 మంది హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వ బాలుర గురుకులం, బెల్లంపల్లి - 288 కి గాను 270 మంది హాజరయ్యారు. రూట్ ఆఫీసర్స్ యల్లా ఆనంద రెడ్డి (ఆదిలాబాద్ జిల్లా), గద్దె రాజకుమార్ (ఆసిఫాబాద్ జిల్లా), కోటిచింతల మహేశ్వరరావు (మంచిర్యాల జిల్లా) ఆయా పరీక్ష కేంద్రాల్లోని విద్యార్థుల ఓఎంఆర్ షీట్స్ బండిల్స్ ను సేకరించి హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి ప్రత్యేక వాహనాలలో తీసుకువెళ్లారు.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం..

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**తాడ్వాయి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
మండలం లోని శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను జిల్లా అధికారులతో కలిసి తల్లులను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క..అనంతరం మాట్లాడుతూ మేడారం జాతర కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అని భక్తులు పెద్ద ఎత్తున తరలి వెచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుంది అని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది ఈ నెల 23 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే విధంగా గవర్నర్ తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందనిభక్తులు తల్లులను దర్శించుకోవడానికి క్యు లైన్ల సంఖ్యను పెంచడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు.తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందని ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనుంది. అయితే ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి సమ్మక్క, సారక్కల జాతర నిర్వహిస్తూ తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యడం జరిగిందని ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర, ఈ ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న జాతర కోసం అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. అధికారులు జంపన్నవాగు పై స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు, రోడ్లు, బస్టాండ్ అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు.

# గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించి, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రైవేటు వైద్యులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఓం సార్ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం గ్రామీణ పేదలు పట్టణ ప్రాంతాలకు వెళ్లి లక్షలాదిగా ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మెరుగైన వైద్యం అందించేందుకు మండల కేంద్రాల్లో ఆసుపత్రులను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వైద్యం విస్తరించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆర్థిక భారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓం సార్ ఆస్పత్రి వైద్యాధికారులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ కల్యన్ మాచర్ల బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రటరీ బొబ్బల రమణారెడ్డి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్ రావు, మాజీ ఎంపీపీలు యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు పోగు శ్రీనివాస్, గంగు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.



## హంతకుడికి కఠిన శిక్ష పడేలా చూస్తా

### ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
నియోజకవర్గ కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ కాలనీ ప్రధాన రోడ్డుపై అలేఖ్య మరణానికి కారణమైన హంతకుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇలాంటి ఘటనలు దురదృష్టకరమని హంతకుడు ఎంతటివాడైనా చట్టం ఉపేక్షించదని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు సైతం వివరిస్తానన్నారు. ఇదివరకే ఈ విషయంలో ఘటన జరిగిన రోజే జిల్లా ఎస్పీతో ఇన్చార్జి మంత్రి సీతక్క తో పాటు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడినట్లు తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా హంతకుడికి అనతి కాలంలోనే శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖ చట్టం పరిధిలో పనిచేస్తుందని అపోహలు నమ్మవద్దని ఎమ్మెల్యే అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొనికేని దయానంద్, షబీర్ పాషా లతోపాటు ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల శాఖ మాజీ అధ్యక్షుడు మీర్జాబేగ్, తదితరులు ఉన్నారు.

## ఈనెల13న మేడిగడ్డకు ముఖ్యమంత్రి శాసనసభ సభ్యుల పర్యటన

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

**మహదేవపూర్ ఫిబ్రవరి 11 జనంసాక్షి**
ఈనెల 13 మంగళవారం న మేడిగడ్డ బ్యారేజీ పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ అన్నారం బ్యారేజ్ కుంగిపోయినందున పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి తోపాటు మంత్రుల ఎమ్మెల్యేల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో పాటు జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల పర్యటన ప్రదేశాలను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలను సంబంధిత అధికారులతో సూచనలు చేశారు.



# పెద్ద చెరువు నీళ్లపై అధికారుల నిర్లక్ష్యం

**బయ్యారం, ఫిబ్రవరి11(జనంసాక్షి):**
బయ్యారం పెద్ద చెరువు నీళ్లపై సంబంధింత అధికారులు ఇష్టారాజ్యం వ్యవహారిస్తున్నారని పరిసర రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్లగా..బయ్యారం పరిసర ప్రాంతాలలో రైతుల పంటలు ఎండిపోయినప్పుడు గానీ, పక్కనే ఉన్న వెంకట్రాంపురం గ్రామ ఆయకట్టు రైతుల పొలాలు ఎండిపోయినప్పుడు గానీ రైతులు నీళ్లు కావాలని అధికారులను మొరపెట్టుకున్నప్పటికీ వారు పట్టించుకోకపోవడమే కాక కనీసం వారి పంట అవసరాలకు నీళ్లు ఇవ్వకుండా కేవలం చాపల పెంపకం కోసం చెరువులో నీళ్లను నిలువ చేస్తున్నారని,పంటలన్నీ ఎండిపోయి రైతులు పశువులను మేపుకున్నాక మిగిలిన నీళ్లను అలాగే ఉంచి చెరువులో చాపలు పట్టడం దగ్గరకు రావడంతో చాపలు పట్టడానికి వీలు కొరకు రాత్రులకు రాత్రులు అధికారుల ఇష్టారాజ్యంగా చెరువులో ఉన్న నీళ్ళని నిరుపయోగంగా బయటికి వదిలేస్తున్నారని ఆరోపించారు. రైతుల పంటలు ఎండిపోతున్నాయని అడుగుతే ఎక్కడ లేని నియమ నిబంధనలు చెప్పుకుంటూ..మేము మీకు ఏమైనా పంటలేసుకోమన్నామా అని వ్యతిరేక సమాధానలిస్తూ మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాపలు పెంచే వాళ్లకి అన్ని విధాలుగా సహకరిస్తూ రానున్న ఎండాకాలంలో పశువులకు,జీవాలకు తాగునీరు లేకుండా నీటి ఎద్దడి దృష్టిలో పెట్టుకోకుండా...చెరువులో ఉన్న నీళ్లను మొత్తం నిరూపయోగంగా వదిలేస్తున్నారని ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు స్పందించి చెరువులో ఉన్న నీటిమట్టాన్ని నిలిపివేసి రైతులకి ఉపయోగ పడేలా చూడాలని రైతులు కోరుకున్నారు.





## ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ఆరు కోట్ల 75 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కోరం కనకయ్య..

**ఇల్లందు, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణం లోని మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 6 కోట్ల 75 లక్షల నిధుల తో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులకు దమ్మలపాటి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం డివైడర్లు సెంట్రల్ లైటింగ్ కి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు చేతుల మీదుగా విజయవంతంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించినటువంటి ముగ్గురు మంత్రుల సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గడపకు చేరే విధంగా ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు భట్టి విక్రమార్క పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనటువంటి వార్డ్ కౌన్సిలర్లకు మున్సిపాలిటీ పాలకవర్గానికి ఇల్లందు పట్టణ మండల నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేకంగా మహిళా నాయకులకు అధికారులకు పాత్రికేయ మిత్రులకు వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇల్లందు పట్టణాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన 6 కోట్ల 75 లక్షల బడ్జెట్ ను జెకె బస్టాప్ నుండి ఆర్%డ% ఆర్ కాలనీ గోవింద్ సెంటర్ నుండి రొంపేడు రోడ్ వైపు, గోవింద్ సెంటర్ నుండి ఇల్లందుల పాడ్ వరకు సంబంధించిన అభివృద్ధి పనులతో పాటు రాబోయే రోజుల్లో ప్రజల కోరిక మేరకు స్విమ్మింగ్ పూల్ ను బుగ్గవాగు ప్రక్షాళనకు సంబంధించిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ పాలకవర్గం, ఇల్లందు పట్టణ, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.




## ఇస్లాం మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం సాధిక్ అహ్మద్

ఖమ్మంటౌన్ ఫిబ్రవరి11 (జనంసాక్షి):
ఇస్లాం సంపూర్ణ జీవిత విధానమని ఈ మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందగలుగుతామని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ అన్నారు జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన నేడు సభ్యుల మరియు కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు మనిషి ఎల్లప్పుడూ దైవ విధేయత కలిగి సమస్త చెడులకు దూరంగా ఉండి పవిత్ర జీవితం గడపాలన్నారు. సమాజానికి యువత పునాది లాంటివారు ప్రవక్త మహమ్మద్ (స అ స) మార్గంలో పైనిస్తూ ఆదర్శ జీవితాన్ని గడపాలి అన్నారు. మరొక అతిథిగా పాల్గొన్న తెలంగాణ లీగల్ అఫైర్స్ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్ మాట్లాడుతూ ఖురాన్ దైవ గ్రంథం అని ఇది సమస్త మానవాళికి మార్గదర్శమని దీని అడుగుజాడల్లో నడుచుకుంటు స్వీయ సంస్కరణ చేసుకుంటూ మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని పరిశుద్ధ జీవితాన్ని గడిపితే ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటాడన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ, మాజీ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుస్ సుబూర్ సభ్యులు షేక్ ఇలియాస్, అబ్దుల్ లతీఫ్, అక్బర్ మూసా, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్, షేక్‌హసన్, మదార్, గఫ్ఫార్, కార్యకర్తలు తదతరులు పాల్గున్నారు.

# నల్గొండ జిల్లా కు కేసీఆర్ చేసింది ఏమీ లేదు

- నల్గొండ జిల్లాను సర్వ నాశనం చేసిందే కేసీఆర్
- కేసీఆర్ ముక్కు నేలకు రాసి నల్గొండ రావాలి



**నల్గొండటౌన్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
నల్గొండ పట్టణంలోని ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి మాజీ సీఎం కేసీఆర్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్ఎల్బిసి ని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పాడు.సభలో నల్గొండ ప్రజలకు క్షమాపణ చెప్పాకే కేసీఆర్ ప్రసంగించాలి,కేసీఆర్ మాట తప్పడం పై నల్గొండ టౌన్ లో సభ రోజు వినూత్న రీతిలో నిరసన చేస్తాం.కేసీఆర్ కోసం కుర్చీ ,పింక్ టవల్ మరియు ఎల్ ఈడి స్క్రిన్ ను పోలీసు పర్మిషన్ తో పెడతాం,దీన్ని పట్టణ ప్రజలందరు వీక్షించాలని కోరారు. కెసిఆర్ నల్గొండ ప్రజలకు చేసిన అన్యాయం గురించి తెలుసుకోవాలన్నారు.రాష్ట్ర బడ్జెట్ ప్రజాయోగ్యమైంది.కేఆర్ఎంబి ఫైళ్ల పై సంతకం పెట్టిందే కేసీఆర్, హరీష్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఎవరికి లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ అప్పులకు కూడా బడ్జెట్ కేటాయించాం. కాళేశ్వరం మేడిగడ్డపై చర్చా వేదికలో అందరూ పాల్గొనాలి అని మంత్రి అన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా సీఎం రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించారు

- అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ కు అధికారం
- కేసీఆర్ ప్రజల హక్కులు కాపాడారు
- ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఖండన



**ఖమ్మంజిల్లా బ్యూరో,ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు.రేవంత్ ఆరోపణలను నామ తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్లో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి తాను అడిగిన ప్రశ్నకు సమాధానం పేర్కొంటూ రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయన చెప్పినవి కేవలం తాత్కాలిక కేటాయింపుల ఒప్పందం మాత్రమే నని, శాశ్వతంగా తెలంగాణ ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయన గుర్తించాలన్నారు.ఆ విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు నా పేరు పేర్కొంటూ... ఈ విధమైన ఆరోపణలు చేయడం సీఎం.రేవంత్" కు తగదన్నారు..తెలంగాణను పోరాడి తెచ్చుకున్నదే సాగు నీళ్ల కోసం... కేసీఆర్ ఎప్పుడూ తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడలేదు.తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ కృష్ణా జలాలను కెఆర్ఎంబికి అప్పజెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.అబద్ధాల పునాదుల మీద తెలంగాణలో ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ హయాంలోనే నీళ్ల హక్కులు .కృష్ణార్పణం అయ్యాయని చెప్పారు. జనవరి 17న జరిగిన కేంద్ర ప్రభుత్వ సమావేశం లో ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రం పరిధిలోకి అంగీకరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీవ్ర తప్పిదం చేసిందన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల నిర్వహణ హక్కులు అప్పజెప్పడం తెలంగాణ జీవన్మరణ సమస్యకు దారి తీస్తుందన్నారు. శాశ్వతంగా నీటి హక్కులను తేల్చిచెప్పాలని, తెలంగాణ నీటి వాటాను తేల్చిచెప్పేవరకు విశ్రమించమని తెలిపారు.ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత మూలంగా ప్రాజెక్టుల నిర్వహణ కేంద్రం పరిధిలోకి వెళ్లిపోయిందన్నారు.ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనే విషయంలో ప్రతిపక్షానికి కనీసం చెప్పలేదని అన్నారు. తెలంగాణ హక్కు తేలే వరకు ఉద్యమాన్ని వదిలిపెట్టమని, కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల లోపే అనాలోచితంగా తెలంగాణ శాశ్వత ప్రయోజనాలకు దెబ్బకొట్టిందన్నారు. నీళ్ల హక్కులు కాపాడమంటే కేసీఆర్ ను విమర్శి%శీ% చడం పనిగా పెట్టుకున్నారని అన్నారు.గతంలో జరిగిన అనేక కేంద్ర ప్రభుత్వ, కేఆర్ఎంబీ సమావేశాల్లో ఎప్పుడూ కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీ పరిధిలోకి తేవడానికి అంగీకరించలేదని స్పష్టం చేశారు. ఇటీవలి సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దీనికి అంగీకరించినట్లు మినిట్స్‌లో స్పష్టంగా పేర్కొన్నారని నామ నాగేశ్వరరావు అన్నారు.

# నూతన స్లీపర్ కోచ్ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

- ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం సుఖమయం
- వృద్ధులు, పేషెంట్లు ఆర్టీసీ లో హాయిగా, సుఖంగా ప్రయాణం
- ప్రవేట్ బస్సులకు దీటుగా ప్రభుత్వ బస్సులలో ప్రయాణం




**మణుగూరు,ఫిబ్రవరి 11(జనంసాక్షి):**
నూతన సాంకేతికతతో సుఖమైన సురక్షిత ప్రయాణం చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతన స్లీపర్ కోచ్ బస్సులను అందుబాటులో తీసుకొచ్చిందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మణుగూరు సురక్ష బస్టాండ్ వద్ద రెండు స్లీపర్ కోచ్ నూతన బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గం ప్రజలు నిత్యం మణుగూరు నుంచి హైదరాబాదుకు ఉద్యోగ, వ్యాపార రీత్యా , ఆరోగ్యం సమస్యలతో వృద్ధులు ఇబ్బంది పడుతూ ప్రయాణం చేస్తుండడంతో, ప్రజల సౌకర్యార్థం నూతన బస్సులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి రెండు నూతన స్లీపర్ క్లాస్ బస్సులను మణుగూరు డిపో కు మంజూరు చేశారని తెలిపారు. నూతన బస్సులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిపో మేనేజర్ స్వామి మాట్లాడుతూ.... టి ఎస్ ఆర్ టి సి ప్రయాణికుల సౌకర్యార్థం నూతన స్లీపర్ క్లాస్ బస్ లను ఆవిష్కరించింది. మణుగూరు నుంచి హైదరాబాద్ కు కూర్చుని వెళ్లాలంటే వృద్ధులకు, పేషెంట్లకు ఇబ్బందికరంగా ఉండేది. ఇకనుంచి అలాంటి ఇబ్బందులు లేకుండా హాయిగా సురక్షితంగా పడుకొని వెళ్లే అవకాశం టీఎస్ ఆర్టీసీ కల్పించింది. ప్రతిరోజు మణుగూరు నుంచి రాత్రి 9 గంటలకు బయలుదేరి ఉదయం 6 గంటలకు బిహెచ్ఇఎల్ చేరుకుంటోంది. అలాగే హైదరాబాదు నుంచి 9 గం.లకు బయలుదేరి ఉదయం 6 గం.లకు మణుగూరు కి చేరుకుంటోంది. మణుగూరు నుంచి బీహెచ్ఈఎల్ కు రూ.800, ఎంజీబీఎస్ కు రూ .730 టికెట్ ధర నిర్ణహించారు. దీంతోపాటు ఈరోజు నుంచి రిజర్వేషన్స్ సౌకర్యం కల్పించామని తెలిపారు. స్లీపర్ క్లాస్ బస్సులో 35 మంది సిట్టింగ్ 15 మంది స్లీపింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం స్వామి, సిఐ కనకదుర్గ, ఎం.ఎఫ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల శంకర్, పిరనాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, చింతల కృష్ణ, సూరా రాజు, అప్పన నరేష్, గద్దెల ఆదిలక్ష్మి, కొలపిన్ని మానస, ఆర్కే రాము, ప్రశాంత్, శ్రీధర్, నగేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ పట్టణంలో విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండటౌన్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
నల్గొండలోని అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వారితో పాటు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మరియు మున్సిపల్ చైర్ పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

## ఈ నెల 13 నా హజరత్ సయ్యద్ సులేమాన్ షాఖాద్రి (రహతుల్లా అలై ) చిన్న దర్గా ఉర్సు

**భక్తుల కొరకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్న దర్గా నిర్వాహకులు**



**దేవరకొండ ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**
మత సామరస్యానికి ప్రతీక అయినా దేవరకొండ పట్టణంలోని హజరత్ సయ్యద్ సులేమాన్ షాఖాద్రి రహతుల్లా అలై చిన్న దర్గా ఉర్సు ఈనెల 13వ తేదీ మంగళవారం నుండి అంగరంగ వైభవంగా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని దర్గా కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ ఉర్సు కు దేవరకొండ పట్టణంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు.దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ మరియు పుర కౌన్సిలర్లు, పుర ప్రముఖులచే చిన్న దర్గా నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు అక్కడినుండి పురవీధుల గుండా ఊరేగింపుగా దేవరకొండ డీఎస్పీ మరియు సిఐ ల సిబ్బంది సహకారంతో భక్తుల సమక్షంలో గంధం దర్గా వరకు చేరుతుందని తెలిపారు. 14వ తేదీ మంగళవారం ఉర్సు దీపారాధన జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరాత్ సయ్యద్ సులేమాన్ షావలి దీవెనలు పొంది ఇట్టి ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా ముతవల్లీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ బాబా అండ్ బ్రదర్స్, సయ్యద్ అబ్జాల్, సయ్యద్ ఉస్మాన్ అండ్ బ్రదర్స్,సయ్యద్ సిద్దిక్,సయ్యద్ అంజద్,సయ్యద్ ఎజాస్, సయ్యద్ ఖాజా పాషా, సయ్యద్ షబ్బీర్ సయ్యద్ సాబెర్, సయ్యద్ ఖాజా పాషా అండ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్ష శాంతం

**కల్లూరు, ఫిబ్రవరి 11(జనంసాక్షి)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి సంబంధించి కల్లూరు లోని గురుకుల పాఠశాలలోఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. బాలికలు 204 మంది, బాలురు 180మంది మొత్తం 384 మంది విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 357 మంది ఎంట్రన్స్ పరీక్ష రాశారు. 27 మంది గైరాజరైనారని ప్రిన్సిపాల్ కే శ్రీలత తెలిపారు. ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష నిర్వహణ తీరును డి వో గా డి సురేష్ కుమార్ పర్యవేక్షణ చేయగా, బి మంజుల సిట్టింగ్ స్క్వాడ్ గా విధులు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కే శ్రీలత తెలిపారు..స్థానిక ఎస్సై షేక్ షాకీర్ ఆధ్వర్యంలో పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వర్తించారు.

# గంజాయి సరఫరా వినియోగంపై గట్టి నిఘా

- 2 కేజీల 400 గ్రాముల గంజాయి స్వాధీనం
- 5గురు నిందితుల అరెస్ట్.. మరొకరు పరారీ
- చిలుకూరు పీఎస్ నందు ఎన్డీపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు
- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో గంజాయి సరఫరా, వ్యాపారం చేసే, వినియోగించే వారి వివరాలు అన్ని సేకరించి రికార్డ్ చేశామని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ రూరల్ సీఐ రామకృష్ణా రెడ్డి, చిలుకూరు ఎస్ఐ శ్రీనివాస్ తో కలిసి గంజాయి స్వాధీనపు కేసు, నిందితుల వివరాలను వెల్లడించారు.పోలీస్ సిబ్బంది పటిష్ఠమైన నిఘా ఉంచి గంజాయి సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.గంజాయి సరఫరా చేస్తూ సమాజ భద్రతకు ప్రజల ఆరోగ్యాలకు హానికలించే వారిపై పీడీ నమోదు చేస్తున్నామన్నారు.అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల అలవాట్లు, ప్రవర్తనపై దృష్టి పెట్టాలని అన్నారు.గంజాయి సమాచారాన్ని పోలీసు వారికి, 100 కు సమాచారం ఇవ్వాలని, గంజాయి నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ నెల 10న మధ్యాహ్నం చిలుకూరు మండలం బేతవోలు గ్రామ శివారులో గల మిషన్ భగీరథ ఓవర్ హెడ్ టాంక్ సమీపములో గల బేతవోలు- పోలేనిగూడెం రోడ్ మార్గంలో సాయిలి నవీన్ యొక్క మామిడి తోటలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గంజాయి తాగటానికి అలవాటు పడిన ఆరుగురు స్నేహితులు గత రెండేళ్ల నుండి అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో, త్రాగటానికి గంజాయి అలవాటై ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి గంజాయిని కేజీ రూ.4500 కొనుగోలు చేసి సూర్యాపేట చుట్టూ ప్రక్కల గంజాయి త్రాగేవారికి ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభం పొందుతున్నారని తెలిపారు. పరారీలో ఉన్న వారి స్నేహితుడైన నునావత్ సాయి, వినోద్ కి ఫోన్ చేసి బేతవోలు గ్రామానికి చెందిన గణపారపు శ్రీకాంత్ కు అమ్ముదామని చెప్పి,ఈ నెల 10న బోడ సురేష్, భూక్య అఖిల్ కుమార్, బానోతు మోహన్ ముగ్గురు కలసి వారి వద్ద ఉన్న సుమారు 2 కిలోల గంజా ప్యాకెట్ ను తీసుకొని సురేశ్ బైక్ పైన వినోద్ వద్దకు వెళ్ళి అతని వద్ద ఉన్న సుమారు పావు కేజీ గంజాయి, వారి దగ్గర మొత్తము గంజాయి కలిపి 2 కిలోల 436 గ్రాములు తీసుకొని నలుగురు కలసి బేతవోలు వెళ్ళి గణపారపు శ్రీకాంత్ కు అమ్ముదామని అనుకున్నారు.వారిలో బోడ సురేష్, భూక్య అఖిల్ లు సురేష్ బైక్ మీద, బానోతు మోహన్, ధరావత్ వినోద్ బస్ మీద బరాఖత్ గూడెం వద్దకు చేరుకున్నారని,అక్కడి నుండి ఆటోలో బేతవోలు గ్రామ శివారులో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ సమీపంలో గల సాయిలి నవీన్ మామిడి తోటలోకి వెళ్లారని తెలిపారు.అదే సమయంలో బేతవోలు గ్రామానికి చెందిన గణపారపు శ్రీకాంత్ రాగా అట్టి



గంజా పాకెట్లను అతను ఇస్తుండగా, నమ్మదగిన సమాచారంతో చిలుకూరు పోలీసు వారు మాటు వేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.ఈ గంజాయి విలువ సుమారుగా రూ.37000 వరకు ఉంటుందని తెలిపారు.పైన తెలిపిన నేరస్తులను కోర్టు నందు హాజరు పర్చడం జరుగుతుందని చెప్పారు. ఈ స్పెషల్ టాస్క్ లో కోదాడ రూరల్ సీఐ డి.రామకృష్ణా రెడ్డి, సి.ఐ. కోదాడ రూరల్, చిలుకూరు ఎస్ఐ సీహెచ్.శ్రీనివాస్, సిబ్బంది వెంకటేశ్వర్లు, నరేష్, నగేష్, అలీముద్దీన్ పాల్గొన్నట్లు తెలిపారు.

# చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి**



**నల్గొండటౌన్, ఫిబ్రవరి 11(జనంసాక్షి):**
గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13 న నల్గొండ లో కేసీఆర్ హాజరయ్యే చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.కె ఆర్ఎంబి లో జరిగిన మీటింగ్స్ లలో కృష్ణా ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ అప్పనంగా కేంద్రానికి అప్పజెప్పారు.కృష్ణా నది మన జిల్లాకు వరప్రదాయిని, 6లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఆయువు పట్టు మనకు కృష్ణానది అని అలాంటి కృష్ణా జలాలను కాంగ్రెస్ పార్టీ కేంద్రానికి అప్పజెప్పారు. కేసీఆర్ ఇప్పుడే పోరాటం ప్రారంభించారు.నల్గొండ సభతోనే పోరాటం మొదలవుతుంది.కె ఆర్ ఎం బి కి కృష్ణా ప్రాజెక్టులు పోతే తాగు నీటికి కూడా కటకట ఏర్పడుతుంది.. మన అధీనంలో ఉంటే ఎప్పుడంటే అప్పుడు నీటిని విడుదల చేసుకున్నాం..ఇక నుంచి ఈ వెసులుబాటు ఉండదు. విద్యుత్ ఉత్పత్తి కి కూడా ఆటంకం ఏర్పడుతుంది. రాష్ట్ర హక్కులను కేంద్రానికి అప్ప జెప్పడం దుర్మార్గపు చర్య అని చేసిన తప్పును కప్పి పుచ్చుకునేందుకే అవాస్తవాలు మాట్లాడు తున్నారు. కాంగ్రెస్ వాళ్లు బిఆర్ఎస్‌పై బురద జల్లుతున్నారు. పదేళ్లు ఎంత ఒత్తిడి చేసిన కేసీఆర్ కేంద్రానికి తలొగ్గలేదు. పార్టీ ఆదేశిస్తే నల్గొండ, భువనగిరి నియోజకవర్గ లాలల్లో ఎక్కడినుంచైన పోటీ చేస్తాను పార్టీ నిర్ణయమే ఫైనల్ అని ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం ప్రజల్లో ఉండటమే నాకు ఇష్టం అని అన్నారు. ఈ కార్య క్రమములో జడ్పీటీసీ కనగల్ చిట్ల వెంకటేశం, అయితగాని స్వామి గౌడ్, శ్రీరామదాసు హరి కృష్ణ,నాగులవంచ వెంకటేశ్వర రావు,కంచరకుంట్ల గోపాల్ రెడ్డి ,పజ్జూర్ సర్పంచ్ మొయిజ్,మాజి జడ్పీటీసీ సంజీవ,చిలకరాజు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎల్ఐసీ, ఎస్బీఐలకు భారీ లబ్ధి..

దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 లిస్టెడ్ కంపెనీల్లో టాప్ 10 సంస్థల్లో నాలుగు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.18 లక్షల కోట్లు పెరిగింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) భారీగా లబ్ధి పొందాయి. వీటితోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఎం-క్యాప్ కూడా పెరిగింది. ఈ నాలుగు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2,18, 598.29 కోట్లు పెరిగింది. మరోవైపు హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్ టెల్, హిందూస్థాన్ యూనీలివర్, ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,06,631.39 కోట్లు పతనమైంది. గతవారం స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ సెన్సెక్స్ 490.14 పాయింట్లు (0.67 శాతం) నష్ట పోయింది.

ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.86,146.47 కోట్లు పెరిగి రూ.6,83,637.38 కోట్లకు చేరుకున్నది. సోమవారం ఎల్ఐసీ షేర్ దాదాపు ఆరు శాతం పెరిగి తొలిసారి షేర్ విలువ రూ.1000 మార్క్‌ను దాటింది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.65,908.26 కోట్లు పెరిగి రూ.6,46,365.02 కోట్లకు చేరుకున్నది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.61,435.47 కోట్లు పెరిగి రూ.15,12,743.31 కోట్ల వద్ద స్థిర పడింది. మంగళవారం టీసీఎస్ షేర్ నాలుగు శాతం పెరగడంతో దాని మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15 లక్షల మార్కును దాటేసింది. రిలయన్స్ ఎం-క్యాప్ రూ.5,108.09 కోట్ల లబ్ధితో రూ.19,77,136.54 కోట్ల వద్ద స్థిర పడింది.

మరోవైపు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.32,963.94 కోట్ల పతనంతో రూ.10,65,808.71 కోట్ల వద్ద ముగిసింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.30,698.62 కోట్ల నష్టంతో రూ.5,18,632.02 కోట్లకు పడిపోయింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.16,132.15 కోట్లు నష్టపోయి రూ.6,31,044.50 కోట్ల వద్ద స్థిర పడింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,044.09 కోట్ల నష్టంతో రూ.6,92,980.35 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.9,779.06 కోట్లు కోల్పోయి రూ.7,09,254.77 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.7,013.53 కోట్లు నష్టంతో రూ.5,69,587.91 కోట్ల వద్ద ముగిసింది. గత వారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), భారతీ ఎయిర్‌టెల్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.

## మెడ్‌ప్లస్‌లో మరిన్ని జనరిక్ ఔషధాలు: సీఈవో మధుకర్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** ప్రముఖ ఔషధ రిటైల్ దిగ్గజం మెడ్‌ప్లస్..జనరిక్ ఔషధాలపై ప్రత్యేక దృష్టి సారించింది. స్టోర్ జనరిక్ కాన్సెప్ట్‌తో కస్టమర్లకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందించాలనే ఉద్దేశంతో సొంత బ్రాండ్‌తో ఔషధాలను విక్రయిస్తున్నది. ఆరు నెలల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభించిన ఈ స్టోర్ జనరిక్ కాన్సెప్ట్‌తో కస్టమర్లకు 50 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తుండటంతో కోట్లాది రూపాయలు ప్రయోజనం చేకూరిందని కంపెనీ ఎండీ, సీఈవో మధుకర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం 600 జనరిక్ ఔషధాలను మెడ్‌ప్లస్ బ్రాండ్‌తో విక్రయిస్తున్నట్లు, భవిష్యత్తులో వీటిని 800కి పెంచుకోవాలనుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. కస్టమర్లకు నాణ్యమైన జనరిక్ ఔషదాలను అందించడానికి పలు సంస్థలతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు, దీంట్లోభాగంగా అకూమ్స్ డ్రగ్ అండ్ ఫార్మా, విండ్‌లాస్ బయోటెక్ వంటి అగ్రగామి సంస్థలతోనూ జతకట్టినట్టు చెప్పారు. స్టోర్ జనరిక్ మెడిసిన్లలో 26 లక్షల మంది కస్టమర్లకు రూ.139 కోట్లు ఆదా అయ్యాయి.

## విమాన ఇంధనాలపై పన్నులు తగ్గించాలట..

### రాష్ట్రాలకు, యూటీలకు సూచించిన సింధియా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** విమాన ఇంధనాలపై విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలితప్రాంతాలకు పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా సూచించారు. కరోనా వైరస్‌తో కుదేలైన దేశీయ విమానయాన రంగం తిరిగి వృద్ధి బాట పట్టిందని, అయినప్పటికీ అధిక పన్నులతో కొంతమేర ఇబ్బందికర పరిస్థితు లను ఎదుర్కొంటున్నదని మంత్రి వ్యాఖ్యానించారు. విమానయాన సంస్థ నిర్వహణలో ఇంధనం కోసం పెట్టే ఖర్చు 40 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం 12 రాష్ట్రాలు, యూటీలు జెట్‌ఫ్యూయల్‌పై 1-4 శాతం వరకు వ్యాట్‌ను విధిస్తుండగా, మిగతా రాష్ట్రాలు 20-30 శాతం వరకు వసూలు చేస్తున్నాయని చెప్పారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 530 | ₹ 64 |
| వరంగల్ | ₹ 532 | ₹ 64 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹62,950 (24 క్యారెట్లు) | ₹57,700 (22 క్యారెట్లు) |
| చెన్నై ₹58,300 (22 క్యారెట్లు) | ₹47,210 (18 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹76,500

# ఎర్రసముద్రంలో సంక్షోభం

### ఖర్చులు పెరుగుతాయి : మారుతి




ఎర్ర సముద్రంలో నెలకొన్న సంక్షోభంపై ప్రముఖ కార్ల తయారీ సంస్థలు మారుతి సుజుకి, ఆడి ఆందోళన వ్యక్తం చేశాయి. తమ కంపెనీల వ్యయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నాయి. 'ఎర్ర సముద్రంలో సంక్షోభంతో లాజిస్టిక్ సమస్యలు తలెత్తాయి. దీన్ని అధిగమించేందుకు రవాణా మార్గాలను మార్చాలి వస్తుంది. ఎగుమతి-దిగుమతుల్లో సాధారణ ప్రక్రియ. ఎర్ర సముద్రంలో సంక్షోభం వల్ల రవాణా నౌకల రాకపోకల్లో ఆలస్యం వల్ల కార్ల డెలివరీలో జాప్యం జరుగుతుండవచ్చు. కానీ విదేశాలకు ఎగుమతిపై పెద్ద ప్రభావం చూపకపోవచ్చు' అని మారుతి సుజుకి కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి చెప్పారు.

ఫ్రికా ఖండ దేశాల్లో తమ అవకాశాలు మెరుగవుతున్నాయని రాహుల్ భారతి తెలిపారు. వివిధ దేశాలతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం వల్ల తమకు సుంకాల నుంచి రిలీఫ్ లభించే అవకాశం ఉందన్నారు. గతేడాది 2.7 లక్షల కార్లను ఎగుమతి చేసిన మారుతి సుజుకి.. వచ్చే పదేండ్లలో 7.5 లక్షల కార్లు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

జర్మనీ కార్ల తయారీ సంస్థ ఆడి కూడా ఎర్ర సముద్రంలో పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. భారత్‌లో కార్ల డెలివరీ ఆలస్యం అవుతున్నదని పేర్కొంది. త్వరలోనే పరిస్థితులు చక్కబడవచ్చునని ఆశాభావం వ్యక్తం చేసింది. మరోవైపు భారత్ లోనే విద్యుత్ కార్ల అసెంబ్లింగ్ అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఆడి ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు.

ఎర్ర సముద్రం మీదుగా రవాణా అవుతున్న వాణిజ్య నౌకలపై యెమెన్ కేంద్రంగా పని చేస్తున్న హౌతి తిరుగుబాటు దారులు దాడులు చేస్తున్నారు. ఇది ప్రపంచ వాణిజ్య రవాణాకు కీలక ప్రాంతం. హౌతి తిరుగుబాటు దారుల దాడులతో ఎర్ర సముద్రం ప్రాంతంలో తీవ్ర కల్లోలం నెలకొనడంతో పలు నౌకలు తమ రూట్లు మార్చుకుంటున్నాయి. దీంతో రవాణ ఖర్చు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నది.

### రూ.16 కోట్ల విలువైన అమెజాన్

# షేర్లు విక్రయించిన జెఫ్ బెజోస్



ఈ-కామర్స్ జెయింట్ అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సంస్థలో తన షేర్లను విక్రయించారు. 12 మిలియన్ల షేర్లను గత బుధ, గురువారాల్లో విక్రయించారు. వాటి విలువ 200 కోట్ల డాలర్ల పై చిలుకు (సుమారు రూ.16 వేల కోట్లు). సంస్థ సీఈఓగా వైదొలిగిన తర్వాత 2021 నుంచి అమెజాన్‌లో జెఫ్ బెజోస్ తన షేర్లను విక్రయించడం ఇదే మొదటిసారి. వచ్చే 12 నెలల్లో అమెజాన్ సంస్థలో 50 మిలియన్ల షేర్లను విక్రయిస్తానని ఈ నెల రెండో తేదీన జెఫ్ బెజోస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక్కో షేర్ 168-171 డాలర్ల విలువకు విక్రయించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్ లో ఆయన చెప్పారు.

2002 నుంచి అమెజాన్ వ్యవస్థాపకుడిగా జెఫ్ బెజోస్ 30 బిలియన్ డాలర్లకు పైగా విక్రయించాడు. 2020, 2021ల్లోనే సుమారు 20 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను విక్రయించాడు. గత నవంబర్ నెలలో స్వచ్ఛంద సంస్థలకు దాదాపు 230 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను గిఫ్టులుగా పంపిణీ చేశారు.గత 12 నెలల్లో అమెజాన్ షేర్ 78 శాతం పెరిగింది. గతేడాది ఫిబ్రవరి నాటికి జెఫ్ బెజోస్ కు సంస్థలో 12.3 శాతం వాటా ఉంది. ఆయన తన ప్రణాళికలో భాగంగా 50 మిలియన్ల షేర్లు విక్రయించినా ఆయన వద్ద 11.8 శాతం వాటా ఉంటుందని భావిస్తున్నారు.

ప్రపంచ బిలియనీర్ల జాబితాలో జెఫ్ బెజోస్ మూడో స్థానంలో ఉన్నారు. ఆయన వ్యక్తిగత సంపద 195.5 బిలియన్ డాలర్లు, లగ్జరీ వస్తువుల తయారీ సంస్థ ఎల్వీఎంహెచ్ సీఈఓ బెర్నార్డ్ అర్నాల్ట్, టెస్లా-ట్విట్టర్-స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలన్ మస్క్ మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.




## భారీగా పెరిగిన పత్యక్ష పన్ను వసూళ్లు..!

### సవరించిన అంచనాలతో రూ.15.60 లక్షల కోట్ల రెవెన్యూ

2024 ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు 20శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15.60 లక్షల కోట్లుగా ఉండగా.. మొత్తం ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం సవరించిన అంచనాల్లో 80శాతం. ప్రత్యక్ష పన్ను వసూళ్లలో బలమైన వృద్ధి కనిపిస్తుందని సీబీడీటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల ఫిబ్రవరి 10 వరకు ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.18.38లక్షల కోట్లు. గతేడాది కంటే 17.30శాతం ఎక్కువ. ప్రత్యక్ష పన్ను వసూళ్ల నుంచి నికర రీఫండ్ పోగా.. రూ.15.60 లక్షల కోట్లు. గత ఏడాది నికర వసూళ్లతో పోలిస్తే 20.25 శాతం ఎక్కువ.

అదే సమయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వసూళ్లు ప్రభుత్వ ప్రత్యక్ష పన్ను వసూళ్ల సవరించిన అంచనాలో 80.23 శాతం. ఏప్రిల్ ఒకటి, 2023 నుంచి 2024 ఫిబ్రవరి 10 వరకు రూ.2.77లక్షల కోట్లు రీఫండ్ అయ్యాయి. కార్పొరేట్ ఆదాయపు, వ్యక్తిగత ఆదాయపు పన్ను సైతం పెరిగినట్లు సీబీడీటీ పేర్కొంది. కార్పొరేట్ ఆదాయపు పన్ను 9.16 శాతం పెరుగుదల నమోదైంది. వ్యక్తిగత ఆదాయపు పన్ను 25.67 శాతం పెరిగినట్లు సీబీడీటీ తెలిపింది. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత.. పెరుగుదల 13.57 శాతం, 26.91 శాతంగా నమోదైనట్లు వివరించింది.

# దేశవ్యాప్తంగా త్వరలో జీపీఎస్ ఆధారిత టోల్ వసూళ్లు

- ప్రస్తుతం టోల్ ప్లాజాల ద్వారా వసూళ్లు
- ఇకపై రోడ్డుపై ప్రయాణించిన దూరానికే చెల్లింపు
- ఏప్రిల్ నాటికి జీపీఎస్ ఆధారిత వసూళ్ల వ్యవస్థ




దేశంలో రోడ్ల విస్తరణ అనంతరం టోల్ ప్లాజా వ్యవస్థలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే త్వరలోనే ఈ స్థానంలో జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ జీపీఎస్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు వ్యవస్థలో ఆటోమేటిగ్గా నెంబర్ ప్లేట్ ను గుర్తించే సాంకేతికత ఉంటుంది. హైవేలపై నిర్దేశిత ప్రాంతాల్లో అమర్చిన కెమెరాలు ఓ వాహనం రోడ్డెక్కినప్పటి నుంచి అది హైవేపై ఎంత దూరం ప్రయాణిస్తుందో గుర్తిస్తాయి.

నూతనంగా తీసుకువస్తున్న ఈ జీపీఎస్ టోల్ సిస్టమ్ ప్రకారం... ఓ వాహనం ప్రయాణించిన దూరం ఆధారంగానే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. సదరు వాహనం ఎన్ని టోల్ ప్లాజాలు దాటి వచ్చిందో ఈ జీపీఎస్ వ్యవస్థ నమోదు చేస్తుంది. దాని ఆధారంగానే టోల్ ఫీజును లెక్కిస్తారు.

ఇప్పటివరకు ఆయా టోల్ ప్లాజాల వద్ద ఫిక్స్ డ్ చార్జీలను చెల్లించాల్సి వచ్చేది. ఈ వ్యవస్థలో వాహన డ్రైవర్ బ్యాంక్ అకౌంట్ ను లింక్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ఆటోమేటిగ్గా టోల్ ఫీజు అతడి అకౌంట్ నుంచి మినహాయించుకుంటారు. ఈ కొత్త విధానం ద్వారా టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. తద్వారా ఎలాంటి అవాంతరాలు లేని ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ జీపీఎస్ ఆధారిత టోల్ వ్యవస్థను తొలుత పైలెట్ ప్రాజెక్టుగా ఫాస్టాగ్ లకు అదనంగా అమలు చేయనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి జీపీఎస్ వ్యవస్థను తీసుకువస్తామని చెప్పారు. కాగా, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ఏఐ) సంస్థకు టోల్ ఫీజుల రూపంలో ఏడాదికి రూ.40 వేల కోట్ల ఆదాయం లభిస్తోందని, రానున్న రెండు మూడేళ్లలో అది రూ.1.40 లక్షల కోట్లకు పెరగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఛలో ఢిల్లీ'కి రైతుల పిలుపు

### సర్కారు అలర్ట్- 7జిల్లాల్లో ఇంటర్నెట్ బంద్

రైతులు ఫిబ్రవరి 13న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో 7 జిల్లాలో మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎమ్ఎస్ సేవలను హరియాణా ప్రభుత్వం నిలిపివేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం అంబాలా, కురుక్షేత్ర, కైథాల్, జింద్, హిసార్, ఫతేహాబాద్, సిర్సా జిల్లాల్లో ఫిబ్రవరి 11న ఉదయం 6 గంటల నుంచి ఫిబ్రవరి 13న రాత్రి 11.59 గంటల వరకు ఇంటర్నెట్‌ను నిలిపివేయనున్నారు. ఈ మేరకు ఆదేశాలను పాటించాల్సిందిగా హరియాణా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు తెలియజేశారు. అయితే వ్యక్తిగత ఎస్ఎమ్ఎస్, మొబైల్ రీఛార్జ్, బ్యాంకింగ్ ఎస్ఎమ్ఎస్, వాయిస్ కాల్స్, బ్రాడ్‌బ్యాండ్, కార్పొరేట్- డొమెస్టిక్ లీజ్ లైన్స్‌కు మినహాయింపు ఇచ్చారు.రైతులు పిలుపునిచ్చిన కార్యక్రమం వల్ల ఏడు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఏజీడీపీ, సీఐడీ హరియాణా తన దృష్టికి తీసుకువచ్చినట్లు హరియాణా జాయింట్ సెక్రటరీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొబైల్ ఫోన్స్, సోషల్ మీడియా ద్వారా పుకార్ల వ్యాప్తిని నిరోధించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎమ్), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎమ్ఎమ్) వంటి 200కు పైగా రైతు సంఘాలు ఫిబ్రవరి 13న 'ఛల్లో ఢిల్లీ'కి పిలుపు నిచ్చాయి. గత కొంత కాలంగా కనీస మద్దతు ధరపై చట్టం తీసుకురా వాలని, రైతులకు పింఛను, పంటబీమా, 2020 ఆందోళనల్లో రైతులపై పెట్టిన కేసులు కొట్టివేయాలని డిమాండ్ చేస్తూ హరియాణా, పంజాబ్ రైతులు నిరసన చేస్తున్నారు.



కాగా, మంగళవారం (ఫిబ్రవరి 8) ఢిల్లీకి ట్రాక్టర్ మార్చ్ నిర్వహించాలని రైతులు నిర్ణయించారు. దీంతో అప్రమత్తమైన హరియాణా, పంజాబ్ పోలీసులు, మునుపటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గత ఆందోళనల్లో క్రియాశీలంగా పని చేసినవారిని అదుపులోకి తీసుకున్నారు. ఆయా రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి రాజధానిలోకి రైతులు ప్రవేశించ కుండా అడ్డుకున్నారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఇసుకబస్తాలతో గోడలు, సిమెంట్ బారికేడ్లు ఏర్పాటుచేశారు. ఆందోళనలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## జాతీయం అంతర్జాతీయం



### ఇంట్లోనే ఫోన్ పోగొట్టుకున్న సౌరవ్ గంగూలీ..

- జనవరి 19 నుంచి కనిపించకుండా పోయిన ఫోన్
- ఫోన్ ఇంట్లోనే పెట్టానన్న గంగూలీ
- అందులో కీలక సమాచారం, ఖాతాల వివరాలు ఉన్నాయని వెల్లడి
- కోల్ కతాలోని ఠాకూర్ పూర్ పీఎస్‌లో ఫిర్యాదు

**బెహాలా, (జనంసాక్షి) :** టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఖరీదైన ఫోన్ పోగొట్టుకున్నారు. గంగూలీ కోల్ కతాలోని బెహాలా ప్రాంతంలో నివసిస్తున్నారు. అయితే, తాను ఇంట్లో ఉన్నప్పుడే రూ.1.6 లక్షల విలువైన ఫోన్ మాయం అయిందని గంగూలీ పోలీసులను ఆశ్రయించారు. ఫోన్ ను ఇంట్లోనే పెట్టానని, కానీ కనిపించడంలేదని ఆయన ఠాకూర్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. "ఫోన్ మా ఇంట్లోనే పోయిందని భావిస్తున్నాను. జనవరి 19న ఉదయం 11.30 గంటలకు ఫోన్ ను చివరిసారిగా చూశాను. ఆ తర్వాత ఫోన్ ను కనుగొనేందుకు ఎంత ప్రయత్నించినా అది ఎక్కడుందో కనిపించలేదు. ఫోన్ పోయినందుకు చాలా బాధగా ఉంది. అందులో చాలామంది కాంటాక్ట్ నెంబర్లు ఉన్నాయి. కీలకమైన వ్యక్తిగత సమాచారంతో పాటు ఖాతాల వివరాలు కూడా ఉన్నాయి" అని గంగూలీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## లైంగిక ఆరోపణల్లో దోషికి క్షమాభిక్ష

### హంగేరీ అధ్యక్షురాలు రాజీనామా



**బుడాపెస్ట్, (జనంసాక్షి) :** హంగేరీ అధ్యక్షురాలు కేటలిన్ నోవక్ శనివారం రాజీనామా చేశారు. పిల్లల లైంగిక వేధింపుల కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తికి ఆమె క్షమాభిక్ష ప్రసాదించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆమె పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. తాను ఈ విషయంలో తప్పు చేశానని అంగీకరించారు. ఈ కేసులో ఆవేదనకు గురైన బాధితులకు క్షమాపణలు చెప్పారు. తానెప్పుడూ బాధితుల పక్షానే ఉంటానని జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో అన్నారు.

ఓ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు పిల్లలపై పాల్పడుతున్న లైంగిక చర్యలను ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కప్పిపుచ్చే ప్రయత్నం చేశాడు. ఈ కేసులో అతణ్ని కోర్టు దోషిగా తేల్చి జైలు శిక్ష విధించింది. గత ఏప్రిల్‌లో పోప్ ఫ్రాన్సిస్ దేశ పర్యటనకు వచ్చిన సమయంలో దోషికి నోవక్ క్షమాభిక్ష ప్రసాదించారు. ఈ విషయం ఇటీవల ఓ వార్తాసంస్థ వెలుగులోకి తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఆ దేశంలోని ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి. అధ్యక్షురాలు రాజీనామా చేయాలని పట్టుబట్టాయి. శుక్రవారం సాయంత్రం నుంచి అధ్యక్ష భవనం ముందు ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. దీంతో ఖతార్ పర్యటనకు వెళ్లిన నోవక్ శనివారం సాయంత్రం హుటాహుటిన బుడాపెస్ట్‌కు తిరిగొచ్చారు. వెంటనే రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. తన క్షమాభిక్ష నిర్ణయం, దానిపై సరైన వివరణ ఇవ్వలేకపోవటం వల్ల అనేక అనుమానాలు తలెత్తాయని పేర్కొన్నారు. బాధితుల పక్షాన నిలిచే విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని స్పష్టం చేశారు.

## అమెరికాలో హెలికాప్టర్ కూలి..

### బ్యాంక్ సీఈవో సహా ఆరుగురి మృతి..!





**మోజువా, (జనంసాక్షి) :** అమెరికాలోని కాలిఫోర్నియా-నెవడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంక్ సీఈవో సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

'యాక్సెస్ బ్యాంక్' సీఈవో హెర్బర్ట్ విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్ బ్రెనార్డినో కౌంటీ వద్ద శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. దాదాపు 3,000 అడుగుల ఎత్తు నుంచి అది కుప్పకూలడంతో.. అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వారు ప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేశారు. ప్రమాదంపై ఎఫ్ఏఏ దర్యాప్తు చేపట్టింది.

మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్‌జీఎక్స్ గ్రూపు మాజీ ఛైర్మన్ అబింబోలా, ఇద్దరు పైలట్లు కూడా ఉన్నారు. 'ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇది పెద్దషాక్' అని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హెర్బర్ట్ విగ్వే గతంలో గ్యారెంటీ ట్రస్ట్ బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. నైజీరియా 'యాక్సెస్ బ్యాంక్' ఆఫ్రికాలోని పలు దేశాల్లో సేవలు అందిస్తోంది. ఇటీవలే అమెరికాలోని శాన్ డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్ కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటు చేసుకుంది.

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టిన లారీ, ఏడుగురు మృతి

**నెల్లూరు :** జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఏడుగురి ప్రాణాలను బలిగొంది. శనివారం తెల్లవారుజామున కావలి వద్ద రెండు లారీలు, ప్రైవేటు బస్సు ఢీకొన్న ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ముసునూరు టోల్ ప్లాజా వద్ద గేదెల లోడుతో ఆగి ఉన్న లారీని, మరో లారీ వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. దీంతో ఆగి ఉన్న లారీ బోల్తా పడింది. వెనుక నుంచి వేగంగా ఢీకొట్టిన లారీ నియంత్రణ కోల్పోయి డివైడర్ అవతలి వైపు వస్తున్న ప్రైవేటు బస్సును ఎదురుగా ఢీకొట్టింది. దీంతో అక్కడ భీకర ప్రమాద వాతావరణం నెలకొంది. ప్రమాద సమయంలో ప్రైవేటు బస్సులోని ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నట్లు వివరించారు.

ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు, 12మందికి గాయాలు

బస్సులో ఉన్న ప్రయాణికులు అసలు ఏం జరిగిందో తెలుసుకునే లోగా ప్రమాదం జరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద దాటికి బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదంలో మృతులతో పాటు మరో 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను కావలి, నెల్లూరు, ఒంగోలు ఆస్పత్రులకు తరలించి



చికిత్స అందిస్తున్నారు.

**చినగంజాం జాతీయ రహదారిపై ప్రమాదం - యువకుడు మృతి**

ప్రమాద సమాచారం తెలిసినా వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. స్థానికులు, పోలీసులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు చెన్నై నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు.



## తెలంగాణలో రెండు లెదర్ పార్కులు నిర్మాణంపై హర్షం

**రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జమ్మికుంట లెదర్ పార్క్ ఆర్టిజన్స్ చర్మకారుల సంఘం**

**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (జనం సాక్షి,):** తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్ లలో రెండు లెదర్ పార్కులు ఏర్పాటు చేస్తామని 2024 బడ్జెట్లో ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్య మంత్రికి, పరిశ్రమల శాఖ మంత్రికి మంత్రివర్గానికి , ప్రభుత్వానికి తెలంగాణ లెదర్ పార్క్ చర్మకారుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కృతజ్ఞతలతో పాటు దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన లీడ్ క్యాప్ భూముల్లో వెంటనే లెదర్ పార్కులను ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టిజన్స్ కి దళిత మాదిగ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాం. యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపకులు డా. ఆరెపల్లి రాజేందర్ , మీడియా ఇం చార్జ్ మొలుగు రాజు , జమ్మికుంట చర్మకారుల సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు రామంచ రాజారాం , రాచపల్లి మనేష్ , మడిపల్లి రమేష్, మారెపల్లి పోశెట్టి, మోతే స్వామి ,శనిగరపు చిట్యాల మొగిలి, కొండయ్య, గదపాక భూమయ్య వీరాస్వామి ఉన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి భారాస నేతలు

**ఎడపల్లి(జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన గులాబీ నాయకులు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన నాయుడు పోతన్న, న్యావనంది సుభాష్, జనగం మోహన్ రెడ్డి, బంజ శంకర్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం, మాజీ వార్డ్ మెంబర్ అబ్బ రెడ్డి, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# బండిపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు సరికాదు

- స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలపై పట్టని కాంగ్రెస్ ఇప్పుడు మాట్లాడటమేంటి?
- అవినీతిపై కొట్లాడింది కేవలం బిజెపియే అక్రమాలపై విచారణ చేయించండి..చట్ట పరంగా చర్యలు తీసుకోండి.
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ గుగ్గిలపు రమేష్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**

అసెంబ్లీ వేదికగా కరీంనగర్ స్మార్ట్ సిటీ విషయం లో పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలు, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగిల్లపు రమేష్ అన్నారు. కరీంనగర్లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్నేళ్లుగా కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి , మ్యాచింగ్ గ్రాంట్ కోసం, నాసిరకం పనులపై కొట్లాడింది , మాట్లాడింది బిజెపి యే అన్నారు. స్మార్ట్ సిటీ పనుల జాప్యంపై , కాంట్రాక్టర్ల , అధికారుల అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు చేసి, పోరాటం చేసింది కేవలం బిజెపి పార్టీ అన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ పలుమార్లు స్మార్ట్ సిటీపై పనులపై రివ్యూ చేశారని, పనుల జాప్యం , నాసిరకం పనులపై అధికారులను నిలదీసి పై అధికారులకు ఎంపీ ఫిర్యాదు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ వేదికగా స్మార్ట్ సిటీ అంశంలో ఎంపీ బండి సంజయ్ కుమార్ విషయంలో తప్పుడు ఆరోపణలు వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఏనాడైనా స్మార్ట్ సిటీ అక్రమాలు అవినీతిపై మాట్లాడారా..? కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎవరికైనా ఫిర్యాదులు చేశారా..? సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లో దృష్టిలో ఉంచుకొని బండి సంజయ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ అనవసర వ్యాఖ్యలు చేస్తు, బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తుతం అధికారంలో ఉన్నారు కాబట్టి స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఓ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు స్మార్ట్ సిటీ పై చిత్తశుద్ధి ఉంటే ఇక్కడ జరిగిన పనుల విషయంలో సమగ్ర విచారణ జరిపించి ప్రజలందరికీ వాస్తవ విషయాలు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధులు బోంతాల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ పటేల్ , పాదం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**వ్యతిరేకిస్తూ గ్రామీణ బంధు..సమ్మెలో పాల్గొనాలి**

**16న జరిగే బంద్ విజయవంతానికి బైక్ ర్యాలీ**




**గోదావరిఖని, ఫిబ్రవరి 11, (జనంసాక్షి):** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు.. కార్మిక.. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా 16న జరిగే గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) సంఘాల ఆధ్వర్యంలో బైక్ర్యాలీ నిర్వహించారు. ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లా డుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ట్రేడ్ యూనియన్లు రైతు సంఘాల సంయుక్త ఈనెల 16న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె కు పిలుపునివ్వడం జరిగింది.సింగరేణిలోని నాలుగు గోకులాకులను వేలం వేయటానికి విస్సు ప్రయత్నం చేసిందన్నారు.44 లేబరు చట్టాలను నాలుగు కోడలుగా మార్చిందన్నారు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందన్నారు ఈ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ బంధు సమ్మెలో కార్మికులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ బైక్ ర్యాలీలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్,ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, ఎం.కొమరయ్య, కే లింగమూర్తి, పి.మొండయ్య, ఎండి యూసఫ్, ఎడ్ల రవికుమార్, ఏ.చంద్రయ్య, రాజయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాజ కొమురయ్య, వంతు ఆనంద్, రామస్వామి, రమేష్, ఏ.తిరుపతి, బాలకృష్ణ, దూలం సతీష్, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, శంకర్పాల్గొన్నారు.

**రామగుండం:** ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ ఎర్రజెండా ఊపి ర్యాలీని ప్రారంబించగా,ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య ర్యాలీ నుద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వ కార్మిక-రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా'ఐఎఫ్టియు-ఎంఐకె ఎంఎస్' పిలుపు మేరకు 16న 'పారిశ్రామిక సమ్మె భారత్ గ్రామీణ బంద్'ను విజయవంతం చేయాలని ర్యాలీ అంతర్గాం మండల కేంద్ర నుండి రామగుం డం టౌన్, ఎన్టిపిసి సెంటర్, మేడిపల్లి రోడ్, గోదావరిఖని వరకు కొనసాగుతుందని తెలి పారు.కొల్లూరి మల్లేష్,ఇ.నరేష్, బి.అశోక్, చిలుక శంకర్, డి బుచ్చయ్య, బి.ఆనంద్, టి.రాజకొమురయ్య, లింగమూర్తి,బాలక్రిష్ణ, దుర్గాన్న,ఎం తిరుపతి,డి సతీష్, ఎన్ రమేష్, బి.రామస్వామి తదితరులు 50 బైక్లతో 100 మంది పాల్గొన్నారు.



## బడ్జెట్లో ఆర్టీసికి నిధులపై హర్షం

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** బడ్జెట్ లో ఆర్టీసి కి నాలుగు వేల కోట్లు కేటాయించి తక్షణమే రెండు వేల పదమూడు సంవత్సరం నుండి రావలసిన బకాయిలు రెండు వందల ఎనభై ఒక కోట్ల రూపాయలు విడుదల చేయడం రాష్ట్రంలోని అన్ని డిపోలలో పని చేస్తున్న నలభై మూడు వేల కార్మికులకు ఎంతో ఊరట లభించిందని కరీంనగర్ 2 డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్డబ్ల్యు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జక్కుల మల్లేశం మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా కార్మికులు ఎన్నో కష్టాలు అనుభవించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్మికులుల మొఖాలలో ఆనందం వెల్లివిరుస్తుందని భవిష్యత్తులో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని పని భారం తగ్గించి డిఏ బకాయిలు చెల్లంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జనరల్ సెక్రెటరీ టిఆర్ రెడ్డి, కాసర్ల ప్రభాకర్, కెజీ సాగర్ రెడ్డి, ఎంఆర్ రెడ్డి, పరమేశ్వర్, హెచ్. రవీందర్, రాములు, రహీం, డిఎస్ రావు, విఎల్ నారాయణ, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్, దన్న సింగ్, ముక్క భాస్కర్, బషీర్, ఇమ్రాన్, కీర్తి కుమార్, మాసుంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

**గోవింద నామంతో మారుమోగిన దేవాలయం**

**పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి**



**వీణవంక, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):** వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రోత్సవ సహిత పుష్కర బ్రహ్మోత్సవములో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని కళ్యాణం అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది.మయూరగిరి పీఠాధిపతులు శ్రీ నమిలకొండ రమణాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలు మంగళ వాయిద్యాల భక్తుల గోవింద నామ స్మరణ మధ్య ఘనంగా అంగరంగ వైభవంగా ఆనందంగా కళ్యాణం జరిగింది.ఈ కళ్యాణంలో పలు జిల్లాల నుండి వచ్చిన భక్తులు గ్రామ పెద్దలు పండితులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామికి ఓడి బియ్యం మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజాలు బండ సుజాత కిషన్ రెడ్డి,మూల రజిత పుల్లారెడ్డి. చింతల శ్యాంసుందర్ రెడ్డి.సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి. మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తోపాటు భక్తులు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి**



మామిడాలపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయం లో అంగరంగ వైభవంగా వెంకటేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాలలో ఆదివారం నిర్వహించారు స్వామి వారి వెంకటేశ్వర కల్యాణ బ్రహ్మోత్సవాల్లో సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం వెంకటేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవంలో భాగంగా వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు.అర్చన అభిషేకాలు నిర్వహించరు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాలు నడుమ సంకల్ప సిద్ధి చెబుతూ శాలువాతో సత్కరించి, వెంకటేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేసి,వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు.

# కనువిందుగా పారమిత ఎక్స్ప్లోరికా





వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించిన విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)** స్థానిక నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో క్రియేటివిటీ డా స్ప్రెస్ ఆఫ్ ది లైఫ్ అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ. ప్రసాద్ రావు జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకత ను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా చిన్నారులు చేసిన వివిధ గిరిజన సాంప్రదాయ నృత్యప్రదర్శనలు అతిధులను తల్లిదం డ్రులను ఆశ్చర్య పరుస్తు ఆలోచింపచేశాయి. అందు లో భాగంగా సంబల్ పూరి (ఒడిశా), గోన్ ఫిషర్ మెన్ (గోవా), ఆదివాసి (అదిలాబాద్), మే వాసి (గుజరాత్), జర్వా (అండమాన్ నికోబార్), ఆఫ్రికన్ ట్రైబల్ నృత్యాలు, విద్యార్థుల బృందం చే గానం చేయబడిన అయిగిరి నందిని స్తోత్రం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయ తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ డా.ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ... ఈ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల విద్యార్థులు సాధిస్తున్న నిరంతర అభివృద్ధి కి తార్కాణం అని ఎక్స్ ప్లోరికా పాఠశాల విద్యార్థులను నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా అన్నిరంగాలలో అభివృద్ధి చేయడంలో ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వి.యు.యం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శర్మిష్ట బసు , సమన్వయకర్త బల్వీర్ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తలసేమియా చిన్నారులను కాపాడుదాం

**కామారెడ్డి (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 15 గురువారం నాడు తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ 68 వ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, డాక్టర్ వేదప్రకాష్ లు ఆదివారం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం గత సంవత్సరం కూడా షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా రక్తాన్ని సేకరించడం జరిగిం దని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మెగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీచే ప్రశంసా పత్రాన్ని,అభినందన జ్ఞాపికను అందజేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,రమణ,శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది.

## మత్స్య గిరీంద్ర స్వామి దేవాలయ అభివృద్ధియే లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**శంకరపట్నం(జనంసాక్షి):** మత్స్య గిరీంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలంలోని, కొత్తగట్టుగుట్టపై గల శ్రీ మత్స్య గిరింద్ర స్వామి స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవాన్ని అంగరంగ వైభవంగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ఆలయధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం రాష్ట్ర ప్రభుత్వము దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు నియమించడం జరిగిందని ధర్మకర్తల మండలి చైర్మన్ గా గ్రామ మాజీ ఎంపీటీసీ ఉప్పుగల మల్లారెడ్డి తో పాటు మరికొంతమందిని ధర్మకర్తలుగా నియామకము చేయగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో కె సుధాకర్ ధర్మకర్తల మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో అధికారుల తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బల్మూరికి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (జనం సాక్షి):** ఎమ్మెల్సీ గా పదవీ చేపట్టిన అనంతరం మొదటి సారిగా హుజూరాబాద్ కి వచ్చిన వెంకట్ కి హుజూరాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి ప్రణవ్ అధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు భారీగా స్వాగతం పలికారు. హుజురాబాద్ నుండి జమ్మికుంట వరకి బైక్ ర్యాలీతో వచ్చిన ఎమ్మెల్సీ వెంకట్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ జమ్మికుంట, హుజరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇల్లందకుంట మండలలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్ట మొదటిసారిగా జమ్మికుంట కి వచ్చానని ఇంత గొప్పగా నన్ను ఆదరించి స్వాగతం పలికిన ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకి,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజురాబాద్ బరిలో నిలిచేది రాబోయే ఎన్నికల్లో గెలిచేది ప్రణవ్ అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు.ప్రతిపక్ష నాయకులు నోరు అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.స్థానికంగా ప్రణవ్ ఓడిన మా దృష్టిలో ఇక్కడ ఎమ్మెల్యే ప్రణవ్ అని, ప్రణవ్ కి సోదరుడి గా నేను ఉన్నానని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.హుజురాబాద్ నియోజకవర్గాన్ని ప్రణవ్ నేను ఇద్దరం కలిసి అభివృద్ధి దిశగా పనిచేస్తామని ప్రతి గడపగడపకి తిరుగుతామని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటిలను,హామిలను నెరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్కు భద్రతామండలిలో స్థానానికి మద్ధతిస్తాం

అయినా, గతంలో తాత్కాలిక సభ్యత్వంతో భద్రతా మండలికి రెండు సార్లు విజయవంతంగా నాయకత్వం వహించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వేళ ఎన్నో చర్చల్లో ఏకాభిప్రాయం సాధించింది. జీ20 సభ్య దేశాలను 'దిల్లీ డిక్లరేషన్' వేళ ఏకతాటిపై నడిపించడమే దాని సమర్థతకు నిదర్శనం. అందుకే కొంతకాలంగా భారత్ శాశ్వత సభ్యత్వ డిమాండ్కు మద్దతు లభిస్తోంది" అని పేర్కొన్నారు."ఐరాసలో సభ్యదేశాలు గ్రూపులుగా విడిపోవడంతో భద్రతా మండలి విస్తరణపై జరుగుతున్న చర్చలు సంక్లిష్టంగా మారాయి. ఇప్పటికే దీనిలో పశ్చిమ దేశాలకు అత్యధిక ప్రాధాన్యం లభించింది. ఈ నేపథ్యంలో విస్తరణ సమయంలో కొత్తగా మరికొన్ని పశ్చిమ దేశాల దరఖాస్తులను ముం దుకు తీసుకెళ్లడం సందేహాలకు తావిస్తోంది. మరోవైపు భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాలకు దీనిలో ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. భద్రతా మండలిని ప్రస్తుత పరిస్థితులకు తగినట్లు మార్పులు చేయాలన్న వాదనతో ఇప్పటికే అందరూ అంగీకరించారు. విస్తరణ విషయంలో ఏకాభిప్రాయానికి మేము విలువనిస్తున్నాం" అని అలిపోవ్ అభిప్రాయపడ్డారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆంగ్లబోధనా తరగతులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనంసాక్షి):కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ ఆంగ్ల భాష బోధన తరగతులను ఆదివారం నిర్వహించారు.రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ వారి సహకారంతో విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఒక రోజు ఫిజికల్ క్లాస్ ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక కళాభారతి ఆడిటోరియం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 500 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తరగతుల యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమన్నారు. ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా తరగతులకు హాజరు కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విల్ టు కెన్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణలో 22జిల్లాల ఉపాధ్యాయులకు ఈ తరగతులను పూర్తి చేశామని, అలాగే ఎస్సీఈఆర్టీ సహకారంతో మొత్తం తెలంగాణలో మిగతా జిల్లాలకు కూడా క్లాసెస్ త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ అవకాశం ఇచ్చిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ కు ఇంత మంచి సహకారాన్ని అందించిన కామారెడ్డి డీఈఓకు, ఏ ఎం ఓ వేణుగోపాల్ రావు కు రామేశ్వర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కళాభారతి ఆడిటోరియమ్ ఇచ్చిన నిట్టు వేణుగోపాల్ రావు కు, టీ బిస్కట్స్ వాటర్ ఏర్పాటుకు సహకరించిన శ్రీ ఆర్య భట్ట కళాశాల మరియు కౌటిల్య జూనియర్ కాలేజి యాజమాన్యము గురువేందర్ రెడ్డికి. ఈ కార్యక్రమము నకు సహకరించిన పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోవర్ధన్ కు సంఘబాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## అన్ని వర్గాలకు ఆశాజనకం కాంగ్రెస్ బడ్జెట్..

**- జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి లక్ష్మణ్బాబు..**



గోదావరిఖని, ఫిబ్రవరి 11, (జనంసాక్షి): శాసన సభలో మల్లు భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ, పరిశ్రమలు శాఖ సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్బాబు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్బాబు అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలు,రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.ఈ బడ్జెట్తో అన్ని వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని తెలిపారు.10 సంత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ఇచ్చిన ఎన్నికల హామీలు అనేకం విస్మరించారని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం శాంతియుత నిరసన కార్యక్రమాలు చేస్తే అణిచివేయడం, అక్రమ అరెస్టులు, రాష్ట్ర రాజధానిలోని ధర్నాచౌక్ తీసివేసి ప్రజా గొంతుకలను అణిచివేసేందుకు అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని గుర్తు చేశారు.మాజీ టీఆర్ఎస్ మంత్రులు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని లక్ష్మణ్బాబు విమర్శించారు. ఇప్పటికైనా దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని, రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని,భారాసా అధిష్టానానికి, మాజీ మంత్రులను కోరుతున్నామని పేర్కొన్నారు.

## మేమంటే భాజపాకు భయం

**అందుకే మాపార్టీని దెబ్బతీయాలని చూస్తోంది: సీఎం కేజ్రీవాల్**

ఎన్నికలు జరిగినా ఓట్లు సాధిస్తున్నాం. ఇదే కొనసాగితే కేంద్రంలోనూ ఆప్ ప్రభుత్వం వస్తుందన్న భయం భాజపాకు పట్టుకుంది. నిజాయతీతో కూడిన స్పష్టమైన ఉద్దేశాలే మా బలం. పాఠశాలలు, ఆసుపత్రులను నిర్మించడం ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నాం. విద్యుత్తు, రోడ్ల సౌకర్యాలు కల్పిస్తున్నాం. భాజపా ఇవేమీ చేయడంలేదు. గత 30 ఏళ్లుగా గుజరాత్లో, 15 ఏళ్లుగా మధ్యప్రదేశ్లో అధికారంలో కొనసాగుతున్నా ఏమీ చేయలేకపోయారు" అని కేజ్రీవాల్ విమర్శించారు. ఆప్ను అణచివేసి, అంతం చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తమ నేతల్ని అరెస్టు చేసి పార్టీ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు.

## స్టోక్స్ బృందానికి కోలుకోలేని దెబ్బ

### సిరీస్ నుంచి స్టార్ స్పిన్నర్ ఔట్

ఇంగ్లండ్ జట్టుకు ఊహించని షాక్. స్టార్ స్పిన్నర్ జాక్ లీచ్ భారత్‌తో టెస్టు సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. మోకాలి గాయంతో బాధపడుతున్న లీచ్ ఇంకా కోలుకోలేదు. దాంతో, మెరుగైన చికిత్స కోసం ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ స్వదేశానికి వెళ్లనున్నాడు. ఈ విషయాన్ని ఆదివారం ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. 'అబుదాబీ నుంచి లీచ్ మరో 24 గంటల్లో ఇంగ్లండ్‌కు బయల్దేరతాడు. స్వదేశంలో ఇంగ్లండ్ బోర్డు, సోమర్‌సెట్ మెడికల్ బృందం అతడిని పర్యవేక్షించనుంది. అక్కడే లీచ్ కొన్ని రోజులు రిహాబిలిటేషన్‌లో ఉంటాడు' అని ఈసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే.. లీచ్ స్థానంలో స్క్వాడ్‌లోకి ఎవరిని తీసుకుంటారనేది మాత్రం వెల్లడించలేదు. భారత్‌తో ఉప్పల్ స్టేడియంలో జరిగిన తొలి టెస్టులో లీచ్ గాయపడ్డాడు. బౌండరీ వద్ద బంతిని ఆపే క్రమంలో అతడి మోకాలికి దెబ్బ తగిలింది. దాంతో, ఈ లెఫ్ట్ స్పిన్నర్ రెండో ఇన్నింగ్స్‌లో ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయలేకపోయాడు. మ్యాచ్ అనంతరం విశ్రాంతి తీసుకున్న లీచ్ వైజాగ్ టెస్టుకు దూరమయ్యాడు. కీలకమైన మూడో టెస్టుకు 12 రోజుల విరామం ఉండడంతో అతడు అందుబాటులో ఉంటాడని ఇంగ్లండ్ భావించింది. కానీ, అతడు కోలుకోకపోవడంతో ఇంగ్లండ్‌కు పంపించేందుకు బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. జాక్ లీచ్ గైర్హాజరీలో స్పిన్ భారమంతా కుర్రాళ్లు టామ్ హర్లే, రెహాన్ అహ్మద్, షోయబ్ బషీర్‌లపై పడనుంది. ఉప్పల్ టెస్టులో 7 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టిన హర్లే రెండో టెస్టులోనూ రాణించాడు. దాంతో, స్టోక్స్ సేన ఈ యంగ్ త్రయంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. ఇరుజట్ల మధ్య రాజ్‌కోట్‌లో ఫిబ్రవరి 15న మూడో టెస్టు జరుగనుంది.

## మ్యాక్సీ ఊచకోత..

### హిట్‌మ్యాన్ రికార్డు సమం..

ఆస్ట్రేలియా విధ్వంసక వీరుడు, మిడిలార్డర్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ మరోసారి బీస్ట్ మోడ్‌లోకి వచ్చాడు. వెస్టిండీస్‌తో అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్న రెండో టీ20లో ఈ సిక్సర్ల వీరుడు కరేబియన్లపై తనదైన ఆటతో విరుచుకుపడ్డాడు. 25 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసిన మ్యాక్సీ.. 50 బంతుల్లో శతకం బాదాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 55 బంతులాడిన మ్యాక్స్‌వెల్.. 12 బౌండరీలు, 8 భారీ సిక్సర్ల సాయంతో 120 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. టీ20లలో మ్యాక్సీకి ఇది ఐదో శతకం కావడం గమనార్హం. తద్వారా అత డు అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్లలో రోహిత్ శర్మతో సమానంగా నిలిచాడు. పొట్టి ఫార్మాట్‌లో రోహిత్ ఖాతాలోనూ ఐదు శతకాలున్నాయి. ఈ జాబితాలో సూర్యకుమార్ యాదవ్ (4) , కొలిన్ మన్రో (న్యూజిలాండ్ - 3), పాకిస్తాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ మూడు సెంచరీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అదీగాక మ్యాక్స్‌వెల్ సెంచరీ చేసిన ప్రతి మ్యాచ్‌లోనూ నాటౌట్‌గా నిలిచాడు. ఇది కూడా ఓ రికార్డే. ఇక మ్యాచ్ విషయానికొస్తే అడిలైడ్‌లో మ్యాక్స్ వెల్ వీరబాదుడుతో పాటు ఆఖర్లో టిమ్ డేవిడ్ (14 బంతుల్లో 31 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) వీరవిహారంతో ఆసీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 241 పరుగుల భారీ స్కోరుచేసింది.

## భారత అథ్లెట్ నిర్మలా షోరాన్




- రెండోసారి డోప్ పరీక్షలో ఫెయిల్..
- ఇప్పుడు ఏకంగా 8 ఏండ్ల నిషేధం

భారత అథ్లెట్ నిర్మలా షోరాన్‌కు పెద్ద షాక్ తగిలింది. నిరుడు డోప్ పరీక్షలో పట్టుబడినందుకు జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ ఆమెపై 8 ఏండ్ల నిషేధం విధించింది. గత ఏడాది డోప్ పరీక్షలకు హాజరైన నిర్మల నిషేధిత డ్రగ్ తీసుకున్నట్టు అధికారులు గుర్తించారు. ఆమె రక్త నమూనాను పరీక్షించగా అనబాలిక్ ఆండ్రోజెనిక్ స్టిరాయిడ్స్‌తో పాటు టెస్టోస్టిరాన్ పాజిటివ్ వచ్చింది. దాంతో నాడాకు చెందిన క్రమశిక్షణ కమిటీ అథ్లెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే నిర్మలపై ఏకంగా 8 ఏండ్ల నిషేధం విధించింది. 2023 ఆగస్టు 7వ తేదీ నుంచి 2013 వరకు నిర్మలపై సస్పెన్షన్ కొనసాగుతుందని నాడా తెలిపింది.

**నిర్మలా షోరాన్**

400 మీటర్ల పరుగులో పోటీపడే నిర్మల సస్పెన్షన్‌కు గురికావడం మొదటిసారి కాదు. 2018లో కూడా ఆమె డోప్ పరీక్షలో దొరికిపోయింది. నిషేధం ముగిశాక ఆ ఏడాది భువనేశ్వర్‌లో నిర్వహించిన జాతీయ, అంతరాష్ట్ర చాంపియన్‌షిప్‌లో పాల్గొంది. 2016లో హైదరాబాద్‌లో జరిగిన 56వ నేషనల్ ఇంటర్ స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంది. 51.48 సెకన్ల టైమింగ్‌తో రేసు పూర్తి చేసి, 2016 రియో ఒలింపిక్స్ బెర్తు దక్కించుకుంది.

# కావ్య నవ్విందోచ్!

- మర్క్‌రమ్, స్టబ్స్ వీరవిహారం..
- దక్షిణాఫ్రికా లీగ్ చాంపియన్‌గా సన్‌రైజర్స్

## ఐపీఎల్‌లో డీలా.. దక్షిణాఫ్రికాలో ఆనంద హేళ..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)ను ఫాలో అయ్యే అభిమానులకు సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్, ఆటగాళ్లు గుర్తుంటారో లేదో గానీ ఆ ఫ్రాంచైజీ ఓనర్ కావ్య మారన్ మాత్రం తప్పక గుర్తుంటుంది. ఐపీఎల్ సీజన్‌లో ఆమె హైదరాబాద్ ఆడే పలు మ్యాచ్‌లకు హాజరవుతూ జట్టును ఎంకరేజ్ చేస్తుంటుంది. అయితే గడిచిన మూడు సీజన్లుగా ఎస్‌ఆర్‌హెచ్ దారుణంగా విఫలమవుతోంది. దీంతో మ్యాచ్ చూసేందుకు వచ్చిన కావ్య పూర్తి నిరాశ, నిస్పృహలతో ఉన్న ఫోటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవడం తెలిసిందే. ఇది చూసిన అభిమానులు 'పాపం కావ్య పాపకు ఎన్ని కష్టాలొచ్చాయ్' అంటూ కామెంట్స్ పెడతారు. స్వయంగా సూపర్ స్టార్ రజినీ కాంత్ సైతం జైలర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కావ్య పాప అలా ఉండటం తనకు బాధగా ఉంటదని వ్యాఖ్యానించిన విషయం విదితమే.

ఐపీఎల్‌లో ఇలా ఉంటే దక్షిణాఫ్రికాలో జరిగే సౌతాఫ్రికా 20లో మాత్రం కావ్య పాప ఫుల్ హ్యాపీగా ఉంది. అక్కడ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో బరిలోకి దిగుతున్న ఆమె జట్టు.. వరుసగా బ్యాక్ టు బ్యాక్ టైటిల్స్‌ను సొంతం చేసుకుంది. గతేడాది ఎస్ఎ 20లో సన్ రైజర్స్ టైటిల్ నెగ్గగా తాజాగా కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానం వేదికగా ముగిసిన ఎస్ఎ 20 ఫైనల్స్‌లో ఎయిడెన్ మార్క్‌రమ్ సేన.. దర్బన్ సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసి రెండో ట్రోఫీని తన ఖాతాలో వేసుకుంది. సన్ రైజర్స్ నిర్దేశించిన 205 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దర్బన్.. 115 పరుగులకే ఆలౌట్ అయింది.

దక్షిణాఫ్రికా టీ20 లీగ్ రెండో సీజన్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ రెండోసారి చాంపియన్‌గా అవతరించింది. శనివారం జరిగిన ఫైనల్లో దర్బన్ సూపర్ జెయింట్స్‌ను చిత్తుగా ఓడించింది. ఏకపక్షంగా సాగిన టైటిల్ పోరులో సన్‌రైజర్స్ జట్టు 89 పరగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన మర్క్‌రమ్ సేన 204 పరుగులు చేసింది.

కుర్రాడు టిట్సన్ స్టబ్స్(56 నాటౌట్ : 30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లు), అబెల్(55 : 26 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధ శతకాలతో విరుచుకుపడగా.. మర్క్‌రమ్(42 నాటౌట్) చితక్కొట్టాడు. భారీ ఛేదనలో డర్బన్ జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. మార్కో జాన్‌సెన్ 5 వికెట్లు తీయడంతో దర్బన్ జట్టు ఓటమిని తప్పించుకోలేకపోయింది. బహుమతి ప్రదానం అనంతరం ఎస్ఏ 20 ట్రోఫీని మర్కర్‌మ్ సన్‌రైజర్స్ యాజమాని కావ్య మారన్‌కు అందించాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అబెల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికవ్వగా.. హెన్రిచ్ క్లాసెన్ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు అందుకున్నాడు.



## ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు..

### కేరళ స్పిన్నర్ ధాటికి కుప్పకూలిన బెంగాల్

రంజీల్లో కేరళ స్పిన్నర్ జలజ్ సక్సేనా సంచలన బౌలింగ్ ప్రదర్శన చేశాడు. తిరువనంతపురంలో బెంగాల్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 వికెట్లు పడగొట్టాడు. మొదటి తొమ్మిది వికెట్లు ఖాతాలో వేసుకొని కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 21.1 ఓవర్లు బౌలింగ్ చేసిన జలజ్ 68 పరుగులిచ్చి 9 వికెట్లు నేలకూల్చాడు.

దాంతో, బెంగాల్‌పై ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా జలజ్ రికార్డు సృష్టించాడు. ఈ లెగ్ స్పిన్నర్ ధాటికి బెంగాల్ జట్టు 180 పరుగులకే ఆలౌటయ్యింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను 265 పరుగులకే డిక్లేర్ చేసిన కేరళ.. బెంగాల్ ముందు 448 రన్స్ టార్గెట్ పెట్టింది.

**జలజ్ సక్సేనాను అభినందిస్తున్న కెప్టెన్ సంజూ శాంసన్**

తొలుత బ్యాటింగ్ చేసి కేరళ జట్టులో ఇద్దరూ సెంచరీలతో చెలరేగారు. సచిన్ బేబి(124), అక్షయ్ చంద్రన్(106)లు శతకాల మోత మోగించడంతో భారీ స్కోర్ దిశగా పయనించింది. అయితే.. బెంగాల్ బౌలర్లు షహబాజ్ అహ్మద్ నాలుగు, అంకిత్ మిశ్రా మూడు వికెట్లు తీయడంతో 363 పరుగులకే పరిమితమైంది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించన బెంగాల్ జట్టులో ఓపెనర్ అభిమన్యు మిథున్(72) హాఫ్ సెంచరీ సాధించాడు. ఫిఫ్టీతో జోరుమీదున్న అతడిని ఔట్ చేసిన జలజ్ సక్సేనా.. ఆ తర్వాత వరుస పెట్టి వికెట్లు తీశాడు. అతడి ధాటికి వచ్చినవాళ్లు వచ్చినట్టు డగౌట్‌కు క్యూ కట్టారు.



## ఊరు పేరు భైరవకోన నుంచి 'హరోంహర' సాంగ్

టాలీవుడ్ యువ హీరో సందీప్ కిషన్‌నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ఊరు పేరు భైరవకోన. ఫాంటసీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ఫిబ్రవరి 16న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో మూవీ నుంచి వరుస అప్‌డేట్‌లు ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ 'హరోంహర' అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ పాటను చైతు సత్సంగి పాడడంతో పాటు లిరిక్స్ అందించగా.. శేఖర్ చంద్ర సంగీతం అందించాడు.

ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా తెరకెక్కిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్జయిటింగ్‌గా చూస్తున్నారు.



## మురళీ మోహన్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం

టాలీవుడ్ సీనియర్ నటుడు, నిర్మాత మురళీ మోహన్ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరిగాయి. డా. మురళీ మోహన్ 50 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఎక్సలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగగా.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ దండతో మురళీమోహన్‌ను సత్కరించారు. ఇక మురళీ మోహన్ అభిమానులు పెద్దయెత్తున హాజరై ఆయన సినీ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ మురళీ మోహన్ యాభై ఏళ్ల సినీ ప్రస్థానం ఒక రికార్డు అని, అది కొందరికే సాధ్యమవుతుందని చెప్పారు.



## యాక్షన్ మోడ్‌లో ప్రియమణి..

టాలీవుడ్ హీరోయిన్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించి మంచి విజయం అందుకున్న చిత్రం 'భామా కలాపం'. 2022లో నేరుగా ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఇక ఈ బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్‌గా 'భామా కలాపం 2' రానున్న విషయం తెలిసిందే.

ఇందులో కూడా ప్రియమణి ప్రధాన పాత్ర పోషించగా అభిమన్యు దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. అనుపమ (ప్రియమణి) తన సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా వచ్చిన మనీ తో హెూటల్ పెట్టుకుందామనుకుంటుంది. ఈ క్రమంలోనే కుకింగ్ ఐడల్ 2023 సీజన్ స్టార్ అవుతుంది. అయితే కుకింగ్ ఐడల్ 2023లో పాల్గొనడానికి వెళ్లిన అనుపమ అక్కడ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంది. అసలు అనుపమకు డ్రగ్స్‌కు సంబంధం ఏంటి అనే విషయాలను తెలుసుకో వాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఇక ఈ సినిమా ఫిబ్రవరి 16 నుంచి ఆహాలో డైరెక్ట్‌గా స్ట్రీమింగ్ కానుంది.

## నీకోసం ప్రపంచం ఎదురుచూస్తోంది!



తెలుగు సినిమాకోసం ప్రపంచం ఎదురుచూసేలా చేసిన దర్శకుడు రాజమౌళి. ఆయన సూపర్‌స్టార్ మహేశ్‌బాబుతో చేయనున్న సినిమాకోసం ప్రపంచమే ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. రచయిత విజయేంద్రప్రసాద్ పలు వేదికలపై ఈ సినిమా గురించి కొత్త కొత్త అప్‌డేట్లు ఇస్తూ ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపులు చేస్తున్నారు. అమెజాన్ ఫారెస్ట్ నేపథ్యంలో ట్రజర్ హంట్ కథాంశంతో దర్శకుడు రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. ఈ అడ్వంచరస్ డ్రామా గురించి ఇప్పుడిప్పుడే కొత్త కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఈ సినిమాకోసం మహేశ్ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకునే పనిలోవున్నారు. రాత్రింబవళ్లూ జిమ్ములోనే గడుపుతూ ఊహించని విధంగా మేకోవర్ అవుతున్నారు. తాజాగా తెలుస్తున్న వార్తేంటంటే.. ఇందులో మహేశ్ పూర్తి గడ్డంతో కనిపిస్తారట. అందుకోసం స్టయిల్‌గా గడ్డంపెంచే పనిలో ఉన్నారు సూపర్‌స్టార్. హాలీవుడ్ ట్రజర్ హంట్ చిత్రాలను తలదన్నేలా ఈ సినిమాను దర్శకధీరుడు తెరకెక్కించనున్నట్టు యూనిట్‌వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. కథతోపాటు మాటలు కూడా విజేంద్రప్రసాదే అందిస్తున్నట్టు తెలిసింది. తెలుగు చలనచిత్ర చరిత్రలో సూపర్‌స్టార్ కృష్ణ నటించినన్ని ట్రజంర్ హంట్ కథలు ఏహీరో నటించలేదన్నది నిజం. ఇప్పుడు తండ్రి బాటలోనే మహేశ్ కూడా ట్రజర్ హంట్ కథతోరానున్నారు. ఇంకా ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

సినిమా

## 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా నీలో'..

టాలీవుడ్ కమెడియన్ అభినవ్ గోమఠం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా..! 'కామెడీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకు తిరుపతి రావు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకోగా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. గోదావరి ప్రాంతంలో ఉన్న ఒక చిన్న పలెటూళ్లో మనోహర్ (అభినవ్ గోమఠం) అనే వ్యక్తి గొప్ప పెయింటర్ అవ్వాలని.. అలాగే తన ఊరిలోనే దానిపై మంచి బిజినెస్ పెట్టి లైఫ్ లో సెటిల్ అవుదామని కలలు గంటూ ఉంటాడు. ఈ క్రమంలో పరిచయమైన ఉమాదేవి తన కి ఎలా సహాయ పడింది. మధ్యలో వీళ్ళ లవ్ ట్రాక్ ఏంటి? అసలు మనోహర్‌కు తాను కలలు గన్న జీవితం దొరుకుతుందా లేదా అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఇక ఈ సినిమాను ఫిబ్రవరి 23న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



## నిఖిల్ కోసం హార్స్ రైడింగ్

ప్రస్తుతం ఉన్న టాలీవుడ్ హీరోయిన్స్‌లో మంచి సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక అంటే వెంటనే గుర్తొచ్చేది నటి సంయుక్త మీనన్. తెలుగులో ఇప్పటివరకు సంయుక్త చేసిన అని సినిమాలు విజయాలే. బీమ్లానాయక్, బింబిసార, సర్, విరూపాక్ష రీసెంట్‌గా వచ్చిన 'డెవిల్' ఇలా ప్రతి సినిమాతో మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలలో నటిస్తుంది. అందులో ఒకటి నిఖిల్ హీరోగా వస్తున్నా స్వయంభు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమా కోసం నిఖిల్ గుర్రపు స్వారీ నేర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా సంయుక్త మీనన్ కూడా హార్స్ రైడింగ్ మొదలుపెట్టింది. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. 2024 నా గురించి.. నా జీవితం గురించి చాలా విషయాలు నేర్పించింది. జీవితంలో సాహసాలు చేయడమంటే నాకు చాలా ఇష్టం. నాకంటూ సౌకర్యవంతమైన వాతావరణాన్ని ఏర్పరచుకుని అందులోనే ఉండాలనుకోను.. కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను. నటిగా నేను కొత్త విషయాలను నేర్చుకోవాలనుకుంటున్నాను అలాగే వాటిని అమలు చేయాలనుకుంటున్నాను. రోజువారీ జీవితంలో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. నేను ప్రస్తుతం నా తదుపరి చిత్రం స్వయంభు కోసం గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను.. నన్ను నమ్మండి ఈ ప్రయాణం ఖచ్చితంగా అద్భుతంగా ఉంటుంది. గుర్రంపై ప్రయాణం చేయడం నాకు చాలా ఇష్టం. మనశ్శాంతిగా ఉంటుంది.



# నేడు 'దక్షిణ భారత సాంస్కృతిక కేంద్రం' ప్రారంభం!

- కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంగీత నాటక అకాడెమీ ప్రాంతీయ కేంద్రం
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో హైదరాబాద్‌కు కేటాయింపు
- కళలకు ప్రోత్సాహం, సాంస్కృతిక పునర్వైభవానికి పెద్దపీట
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : ఘంటసాలను స్మరించుకునేలా 'భారత కళా మండపా'నికి శంకుస్థాపన కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో నేడు దక్షిణ భారత సాంస్కృతిక కేంద్రం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలనుంచి పద్మ అవార్డులు పొందిన మహనీయులందరిని సన్మానించనున్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వివిధ సంస్కృతులను, కళలను కాపాడేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. అందులో భాగంగా.. వివిధ ప్రాంతాల్లో అక్కడి సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు, ప్రత్యేక పథకాలను చేపట్టింది. అందులో భాగంగానే.. సంగీతం, నాటకాలు వంటి కళలకు మరింత ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని సంగీత, నాటక అకాడమీ ప్రాంతీయ కేంద్రం (దక్షిణ భారత కేంద్రంగా)ను హైదరాబాద్‌లో ఏర్పాటుచేయాలని సంకల్పించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో భాగ్యనగరంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 'దక్షిణ భారతీయ సాంస్కృతిక కేంద్రం'గా పేరు పెట్టిన ఈ వేదిక ద్వారా.. సంగీతం, నృత్యం, నాటకం వంటి కళలను మరింత ప్రోత్సహిస్తూ.. వాటిని తర్వాతి తరాలకు చేర్చేలా కార్యక్రమాలకు రూపకల్పన జరగనుంది. తద్వారా ఇక్కడి సంగీతంతోపాటు జానపదం, గిరిజన కళారూపాలకు, నాటకాలకు మంచి ప్రోత్సాహం లభిస్తుంది. కేంద్ర సాంస్కృతిక మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న 'దక్షిణ భారతీయ సాంస్కృతిక కేంద్రం' శంకుస్థాపన కార్యక్రమానికి గౌరవ భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా.. గానగాంధర్వుడు, పద్మ అవార్డు గ్రహీత ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతిని 2022-23లో ఏడాదిపాటుగా నిర్వహించుకున్న సంగతి తెలిసిందే. ప్రతిష్ఠాత్మకమైన ఈ సంగీత, నాటక అకాడమీ ప్రాంతీయ కేంద్రంలో.. ఘంటసాలకు సరైన గౌరవాన్ని కల్పిస్తూ.. వారి శతజయంత్యుత్సవాలను పురస్కరించుకుని 'భారతీయ కళా మండపం' ఆడిటోరియాన్ని నిర్మించాలని కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్ణయించింది. ఫిబ్రవరి 12 (సోమవారం) సాయంత్రం 5 గంటలకు హైటెక్ సిటీ సమీపంలోని శిల్పకళా వేదికలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా సంగీత ప్రపంచంలో ఘంటసాల గారి భాగస్వామ్యన్ని గుర్తుచేసుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. దీంతోపాటుగా, ఈ కార్యక్రమంలోనే.. తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ విభూషణ్ పొందిన గౌరవ భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవితోపాటుగా పద్మ అవార్డులు పొందిన వారిని కూడా కేంద్ర ప్రభుత్వం తరపున సన్మానించనున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేకతను చాటుకుంది: యూపీఎఫ్




హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం తన బీసీ వ్యతిరేకతను బడ్జెట్ ద్వారా చాటుకుందని యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు ధ్వజమెత్తారు. మధ్యంతర బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ చరిత్రలోనే బీసీ వ్యతిరేక విధానం ఉందని మరో సారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఆదివారం నాడు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గట్టు రామచందర్ రావుతోపాటు యూపీఎఫ్ నాయకులు మాట్లాడారు. గట్టు రామచందర్ రావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు వేసిన బడ్జెట్ కన్నా ఇంట్లో భార్య భర్తలు వేసుకునే బడ్జెట్ మేలని విమర్శించారు. ఐదేళ్లలో బీసీలకు రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లకేషన్ లో హామీ ఇచ్చిందని, కానీ ఈ సారి కేవలం రూ. 8 వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఎండగట్టారు. ఈ లెక్కన ఐదేళ్లలో కేవలం రూ 40 వేల కేటాయింపులే చేసే అవకాశం ఉందని, మిగితా రూ. 60 వేల కోట్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌ను ఒక టిష్యూ పేపర్ గా పక్కనపెట్టారని అన్నారు. బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల్లో కులగణన పూర్తి చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. కో-కన్వీనర్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టడమే ఒక కుట్ర అని ఆరోపించారు. బీసీలకు, ఎంబీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. బీసీలకు విపరీతమైన హామీలు ఇచ్చి ఇప్పుడు బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవహేళన చేసిందని మండిపడ్డారు. 14 బీసీ ఫెడరేషన్ లకు గాను ఒక్కొక్క ఫెడరేషన్ కు ఎంత కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్కో ఫెడరేషన్ కు ప్రత్యేక నిధులు కేటాయించిందని, ఇప్పుడు అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కో- కన్వీనర్ రాజారాం యాదవ్ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ కు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఎప్పుడు ఏర్పాటు చేస్తారో ప్రకటించాలని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో రూ.50 కోట్ల తో కన్వెన్షన్ సెంటర్ లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జట్ లో ఆ అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని అడిగారు. కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిదా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీసీలకు తొలి బడ్జెట్ లోనే అన్యాయం చేయడం దారుణమని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ప్రేమ లేదని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో యూపీఎఫ్ నాయకులు కోల శ్రీనివాస్, నాగేందర్ గౌడ్ , ఆర్.వి మహేందర్ కుమార్, ఆలకుంట హరి, గీతా గౌడ్, ఏల్చల దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

- ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్యశ్రీ బలోపేతం
- ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్




హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్యశ్రీ బలోపేతం చేస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ తెలిపారు. కూకట్‌పల్లిలోని ప్రగతినగర్‌లో 'ప్రసాద్ హాస్పిటల్స్'ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే సుమ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ 1974లో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో శ్రీదేవి నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా పేదలకు సేవలందించారని పేర్కొన్నారు. ఆయన కోడలు డాక్టర్ కే సుమ ప్రసాద్ ఆ వారసత్వాన్ని కొనసాగించడం విశేషమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివే రోజుల నుంచి శ్రీదేవి నర్సింగ్‌హోమ్ తెలుసన్నారు. ఈ ఆసుపత్రితో నలభై ఏళ్ల అనుబంధం ఉందన్నారు. ప్రసాద్ అనేది ఆరోగ్య సంరక్షణలో ప్రసిద్ధ బ్రాండ్ అన్నారు.

ఇప్పుడు 150 పడకల ఆసుపత్రితో అత్యాధునిక వైద్య సాంకేతికత, మౌలిక సదుపాయాలతో ముందుకు వచ్చారన్నారు. ప్రపంచ స్థాయి ఆసుపత్రి వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు ప్రయోజనం పొందుతారన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న సంఖ్యను పెంచామన్నారు. సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రేట్లను సవరించామన్నారు. డిజిటల్ హెల్త్ కార్డుల అమలుకు ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. మా ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణ సేవలను అప్‌గ్రేడ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ కే సుమ ప్రసాద్ మాట్లాడుతూ పదిహేనేళ్ళుగా కుకట్‌పల్లిలో వంధ్యత్వానికి ప్రాక్టీస్ చేస్తున్నానని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ కోసం సంపూర్ణ వాతావరణాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. మూడు దశాబ్దాలలో లక్ష మందికి పైగా రోగులకు చికిత్స చేశామన్నారు. పది వేల మంది ఆరోగ్యవంతమైన శిశువులకు పురుడు పోశామని తెలిపారు. శ్రీదేవి నర్సింగ్ హోమ్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ అందించాలన్న డాక్టర్ ప్రసాద్ దృక్పథాన్ని ముందుకు తీసుకు వెళ్లడం ఎనలేని ఆనందాన్ని ఇస్తుందన్నారు. నాచారంలో 120 పడకలతో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించామన్నారు. ఇప్పుడు ప్రగతినగర్‌లో 150 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆధునిక సౌకర్యాలు ఈ ఆసుపత్రిలో కలవన్నారు. మా తదుపరి ఆసుపత్రి మణికొండలో అన్నారు. ఇది ఆరు నెలల్లో పూర్తవుతుందన్నారు. మా ప్రధాన లక్ష్యం.. సరసమైన ధరలలో అత్యున్నత ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంచడమన్నారు. ప్రసాద్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ, సీజీహెచ్‌ఎస్, ఈహెచ్‌ఎస్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా గుర్తింపు పొందిందన్నారు. ఈ సందర్భంగా పార్టనర్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ ప్రసాద్ హాస్పిటల్స్ అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ హాస్పిటల్ స్టాండర్డ్ కేర్ అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్యులు ఉన్నారన్నారు. వీరిలో చాలా మందికి విదేశాల్లో పనిచేసిన అనుభవం కలదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు కే నవీన్ కుమార్, శంబీర్‌పూర్ రాజు, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణా రావు, కేపీ వివేకానంద, బీ లక్ష్మా రెడ్డి, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద బిడ్డల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వండి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్
- ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించాలి
- సూర్యాపేట ఎస్సీ గురుకులం ఎదుట ధర్నా



సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల కంటే, పేద బిడ్డల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఘాటుగా విమర్శించారు. సూర్యాపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి మృతదేహాన్ని ఆదివారం ఏరియా ఆస్పత్రిలో పరిశీలించి ఇమామ్ పేట గురుకుల పాఠశాల ఎదుట రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 60 రోజులు పూర్తయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించకపోవడం శోచనీయమన్నారు. సంక్షేమ శాఖలకు మంత్రులు లేకపోతే విద్యార్థులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ప్రజా పాలన అంటే ఇదేనా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ గురుకులాలు,వసతి గృహాల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థినిల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అన్ని సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సైకాలజిస్ట్ లను నియమించి, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.అనంతరం సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ధర్నా వద్దకు చేరుకొని ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపల్, సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ధర్నాలో పార్టీ రాష్ట్ర నాయకులు వట్టే జానయ్య, జిల్లా అధ్యక్షులు భీమయ్య,నాయకులు మల్లేష్,రవి,స్టాలిన్ పాల్గొన్నారు.

# బాలల 'బండి'కి.. బకాయిలు మెండు

- ఆర్‌బిఎస్‌కె వాహనాలకు నెలల తరబడి చెల్లింపుల్లేవ్..!
- కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైనా రాష్ట్రం ఉంచి అందలే..
- ప్రతి జిల్లాలోనూ పెండింగ్‌తో పథకం అమలుకు ఇబ్బందులు
- అప్పులు చేసిన నెట్టుకొస్తున్న వెహికిల్ ఓనర్లు







హైదరాబాద్ బ్యూరో/బిచ్కుంద, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు వైద్య సేవలందిస్తున్న రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) వాహనాలకు గత కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలవారీగా ఇదే పరిస్థితి ఉండటంతో వాహనాల ఓనర్లు ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతుంటే సర్కారు నుంచి తమకు బిల్లులు రాకపోవడం నిర్వహణకే ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. గత బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో నుంచే నెలల తరబడి పెండింగ్‌లు ఉండటం గమనార్హం. వ్యాన్లను నడిపేందుకు అప్పులు తెచ్చి వడ్డీలు కడుతున్నామని యజమానులు ఆవేదనకు గురవుతున్నారు.

పేద, మధ్య తరగతి విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా 2016లో ప్రవేశపెట్టిన ఆర్‌బిఎస్‌కే స్కీమ్ ఇప్పటికీ కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ టీంలు సర్కారు స్కూళ్లు, అంగన్‌వాడీలు, గుర్తింపు పొందిన ప్రైవేటు స్కూళ్లకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ బృందంలో ఒక మెయిల్ డాక్టర్, ఒక ఫీమేల్ డాక్టర్, ఓ ఫార్మసిస్ట్, ఒక ఏఎన్‌ఎం ఉంటారు. ప్రాథమిక నుంచి ఉన్నత పాఠశాలల స్థాయి విద్యార్థుల వరకూ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అవసరమైన వారికి అక్కడికక్కడే ఆరోగ్య సమస్యలు పరిష్కరించి, అత్యవసరమైన వారిని పీహెచ్‌సీలు, జిల్లా ఆసుపత్రులకు సిఫార్సు చేస్తున్నారు. ఈ బృందం పర్యటన కోసం సెవన్ సీటర్ వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం అద్దెకు నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ సేవలు కొనసాగుతుండగా.. మొత్తం 297 వాహనాలు నడుపుతున్నారు. గతంలో రెండు మూడు నెలలకోసారి వీరికి ఠంచనుగా బిల్లులు చెల్లించేవారు. ఒక్కో వాహనానికి నెలకు 42 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఇచ్చేది. కానీ గత ఏడాది నుంచి వాహన ఓనర్లకు బిల్లులు సక్రమంగా రాక వాటి నిర్వహణకు సతమతమయ్యే పరిస్థితి నెలకొంది. మొబైల్ టీంలో డాక్టర్లు, సిబ్బంది అందరికీ నెలనెలా వేతనాలు పడుతున్నా.. వారందరి ప్రయాణానికి ఉపయోగపడే వాహనాలను మాత్రం బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.

### డీజిల్, పన్నులు అన్నీ భారమే..!!

ఒకవైపు బిల్లులే అందక ఇబ్బందులు పడుతున్న వాహన యజమానుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 42వేలల్లోనే టోల్ ట్యాక్స్, డీజిల్, పార్కింగ్‌తో పాటు ఇతర ఏ రిపేర్ వచ్చినా ఓనర్లదే బాధ్యత. డ్రైవర్ బత్తా, ఫుడ్డు కూడా యజమానులదే భారం. నిర్దేశించిన మొత్తానికి మించి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం అదనంగా చెల్లించదు. 2000 నుంచి 2500 కిలోమీటర్ల వరకు ఆ మొత్తాన్ని కేటాయించిన సర్కారు.. నెలల తరబడి బకాయిలు పెట్టడం డ్రైవర్ల నిర్వహణకూ కష్టంగా మారింది. వాహనాల ఈఎంఐలు కూడా కట్టుకోలేక, పిల్లల స్కూలు ఫీజులు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 29 వాహనాలు ఉంటే 10 నెలలుగా బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇతర జిల్లాల్లోనూ 4, 5 నెలలు, ఆపైనే ఆగిపోయాయి. ఈ విషయమై నాటి ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు, సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఎన్నికలకు ముందు నుంచి ఆగిన బిల్లులకు ఇప్పటికీ అతీగతీ లేకపోయింది.

### బడ్జెట్ వచ్చినా బకాయిలే..!?

ఆర్‌బిఎస్‌కే పథకం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రొసీడింగ్స్ ముందస్తుగానే విడుదల చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర్నుంచి పెండింగ్ పడుతున్నట్టు తెలుస్తోంది. డీఎంహెచ్‌ఓల నుంచి ఈ ప్రక్రియ కొనసాగాల్సి ఉండగా.. వారు వివిధ విభాగాలకు, రాష్ట్ర సర్కారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవల కోసం ఆ సొమ్మును ఖర్చు చేయడమే కారణంగా తెలిసింది. ఫలితంగా నెలల తరబడి ఆర్‌బిఎస్‌కే వాహనాల యజమానులకు బిల్లులు ఆగినట్టు సమాచారం. వచ్చే 42 వేల నుంచి 2శాతం (రూ.840) కట్ చేసి చెల్లిస్తున్నట్టు ఓనర్లు వాపోతున్నారు. దానికి సంబంధించిన ఏ ధ్రువపత్రమూ ఇవ్వకుండా మినహాయించుకుంటున్నారని చెబుతున్నారు. అయితే ఆరోగ్య శాఖ కమిషనర్‌కు, ప్రిన్సిపల్ సెక్రటరీలను కలిశామని, బడ్జెట్ విడుదలైన తర్వాత బిల్లులు పూర్తిచేస్తామని చెప్పినట్టు ఆర్‌బిఎస్‌కే డ్రైవర్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు జగన్ తెలిపారు. తమ బిల్లులు తక్షణమే చెల్లిస్తే ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి



తొర్రూరు, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : తొర్రూరు మండలంలోని అమ్మపురం గ్రామంలోని పెద్ద చెరువులో ఈతకు వెళ్లి గంధం యాకూబ్(14).కిన్నెర జంపన్న (12) అనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే పిల్లల తల్లిదండ్రులు బ్రతుకుతెరువు కోసం దేశానికి వెళ్లి ఏదో ఒక పని చేసుకుని బ్రతకడం కోసం పిల్లలను చదివిస్తున్నారు. తొర్రురులో తాత ఇంటి దగ్గర ఉంచుతూ రోజు పాఠశాలకు వెళ్లేవారు. ఆదివారం కావడంతో అలా విద్యార్థులు అందరూ కలిసి బయట కి వెళ్లారు అలాగే ఈతకు వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు నీటిలో ఇద్దరు పిల్లలు పడిపోయారు వీళ్లిద్దరిని చూసి మిగతావారు భయంతో పరుగులెత్తారు సమాచారం చేరవేశారు గజ ఈతగాళ్లు వచ్చి వెలికి తీశారు. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయారు. దీంతో వాళ్ళ కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగింది.

# ఈ నిధులన్నీ కేంద్రానివే..

- రెండో రోజు ప్రజాహిత యాత్రలో ప్రజలకు వివరించిన బండి సంజయ్
- కథలాపూర్, రుద్రంగి, చందుర్తి మండలాల మీదుగా సాగిన యాత్ర
- గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న సంజయ్
- గ్రామాల్లో కేంద్ర నిధులతో జరిగిన అభివృధి పనులను ప్రజలకు వివరించిన బండి
- సంజయ్ తో సెల్ఫీలు దిగేందుకు పోటిపడినన యువత




జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రకు రెండో రోజు దిగ్విజయంగా పూర్తయింది. గ్రామ గ్రామాన ప్రజలు సంజయ్ కు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.కథలాపూర్, రుద్రంగి, చందుర్తి మండలాల మీదుగా యాత్ర సాగింది. యాత్రలో భాగంగా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతో జరిగిన అభివృద్ది పనులను సంజయ్ వివరించారు. కేంద్రంలో మరోసారి మోదీ ప్రధాని కావాల్సిన అవశ్యకతను తెలియజేశారు. ఇక రెండోరోజు యాత్రలో సంజయ్ కు గ్రామ గ్రామాన మహిళలు హారతులతో స్వాగతం పలికారు. డప్పు చప్పుల్లు, టపాసులు పేల్చి కార్యకర్తలు హంగామా చేశారు. కళాకారులు ఆటపాటలతో పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపారు.యాత్రలో చిన్నారులు కాషాయ జెండా చేతపట్టి సంజయన్న జిందాబాద్.. జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటేయాలని ప్రచారం చేయడం కన్పించింది. మరోవైపు సంజయ్ కు మద్దతుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అడుగులో అడుగు వేస్తూ కాషాయం సైన్యం తో కలిసి యాత్రలో పాల్గొన్నారు. ప్రజాహిత యాత్రలో సంజయ్ నేరుగా చిరు వ్యాపారులు, వివిధ వృత్తుల పనిచేసి వారిని కలిసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యల తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి సంజయ్ కు వినతి పత్రాలు అందజేశారు .

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105